SRI GAYATRI AYURVEDIC MULTI SPECIALITY CENTRE
GIAYS
శ్రీ గాయత్రి ఆయుర్వేదిక్ మల్టీస్పెషాలిటీ సెంటర్
D.No. 58-15-124, Santhinagar, NAD 'x' Road, Visakhapatnam-530016. Ph : 9247011553
Email: srigayatriayurvedavskp@gmail.com

APTEL RNI NO: 62061/2015

# వార్తావళి

తెలుగు దినపత్రిక

వివాహ మరియు గృహ సంబంధమైన శుభ ముహూర్తములు మరియు పుట్టిన తేది, సమయం, పుట్టిన ప్రాంతం నక్షత్రములు బట్టి జాతకములు వ్రాయబడును
బులుసు వెంకట సుబ్రహ్మణ్యం
M.A. Astrology
#135/B,Sector-3, Ukkunagaram, Vizag-32
e*mail : bulusu333@gmail.com
Ph : 70320 34001, 85001 59006

విశాఖపట్నం : బుధవారం 7 అక్టోబర్ 2020 | ఎడిటర్ : బులుసు వెంకట సుబ్రహ్మణ్యం | VAARTAVALI TELUGU DAILY | పేజీలు : 8 | రూ. 1.00 | సంపుటి 5 | సంచిక 223

## ప్రధాని మోదీతో ముగిసిన సీఎం జగన్ భేటీ



**న్యూఢిల్లీ :** ప్రధాన మంత్రి నరేంద్ర మోదీతో ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి సమావేశం ముగిసింది. దాదాపు 40 నిమిషాల పాటు నిమిషాల పాటు ఈ భేటీ కొనసాగింది. రాష్ట్ర అభివృద్ధి అజెండాగా ఈ సమావేశం జరిగింది. రాష్ట్రానికి కేంద్రం అందించాల్సిన సహాయం, చెల్లించాల్సిన బకాయిలు, రాష్ట్ర విభజన హామీలు, తదితర 17 అంశాలపై ప్రధాన మంత్రికి ముఖ్యమంత్రి నివేదించినట్లు అధికార వర్గాలు తెలిపాయి. ప్రధాని మోదీతో భేటీ అనంతరం కేంద్ర జల శక్తి శాఖ మంత్రి గజేంద్రసింగ్ షెకావత్ అధ్యక్షతన మంగళవారం మధ్యాహ్నం 12 గంటలకు వీడియో కాన్ఫరెన్స్ ద్వారా జరిగే అపెక్స్ కౌన్సిల్ సమావేశంలో ఏపీ ముఖ్యమంత్రి పాల్గొననున్నారు. ఆంధ్రప్రదేశ్ పునర్ వ్యవస్థీకరణ చట్టాన్ని అనుసరించి జల వివాదాల పరిష్కారానికి వీలుగా కేంద్ర జల శక్తి శాఖ ఈ సమావేశాన్ని ఏర్పాటు చేసింది. సీఎం జగన్ వెంట వైఎస్సార్ కాంగ్రెస్ పార్లమెంటరీ పార్టీ నేత వి.విజయసాయిరెడ్డి, లోక్‌సభా పక్ష నేత పీవీ మిథున్‌రెడ్డి, లోక్‌సభలో పార్టీ విప్ మార్గాని భరత్, ఎంపీలు వల్లభనేని బాలశౌరి, వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి, మోపిదేవి వెంకటరమణారావు ఉన్నారు.

**సీఎం జగన్‌ను కలిసిన పీఎన్‌బీ సీఈవో**

ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డిని పంజాబ్ నేషనల్ బ్యాంక్ సీఈవో మల్లికార్జున్ రావు, సీజీఎం చందర్ ఖురానా మర్యాదపూర్వకంగా కలిశారు.



## 8న 'కృష్ణా'లో జగనన్న విద్యాకానుక ప్రారంభం

**విజయవాడ, వార్తావళి, అక్టోబర్ 6:** జగనన్న విద్యాకానుక పథకాన్ని ఈ నెల 8న సీఎం వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి కృష్ణా జిల్లా పునాదిపాడు జిల్లా పరిషత్ పాఠశాలలో ప్రారంభిస్తారని విద్యాశాఖ మంత్రి ఆదిమూలపు సురేశ్ తెలిపారు. ఈ మేరకు ఆయన మాట్లాడుతూ.. 'జగనన్న విద్యా కానుక ద్వారా 40 లక్షల మందికి పైగా విద్యార్థులకి లబ్ది చేకూరుతుంది. జగనన్న విద్యాకానుక పథకానికి సుమారు 650 కోట్ల రూపాయలను వెచ్చిస్తున్నాం. విద్యార్థులకు ఇచ్చే ఈ కిట్‌లో యూనిఫారం, పుస్తకాలు, నోట్ బుక్స్, స్కూలు బ్యాగ్ ఇలా వివిధ రకాల వస్తువులని అందిస్తున్నాము. రాష్ట్రంలో విద్యాశాఖకి సీఎం వైఎస్ జగన్ అత్యంత ప్రాధాన్యతనిచ్చి జగనన్న గోరుముద్ద, అమ్మఒడి, నాడు-నేడు ఇలా ఎన్నో సంక్షేమ కార్యక్రమాలు అమలు చేస్తున్నారు. విద్యాశాఖలో సంక్షేమ పథకాల ద్వారా డ్రాప్ అవుట్స్‌ని తగ్గించడం, ప్రాథమిక స్థాయి నుంచే అత్యుత్తమ విద్యని అందించడమే లక్ష్యంగా పనిచేస్తున్నాం. విద్యా శాఖలో అమలు చేస్తున్న సంక్షేమ పథకాలతో 2.5 లక్షల మందికి పైగా విద్యార్థులు ప్రైవేట్ నుంచి ప్రభుత్వ స్కూళ్లల్లో చేరారు. 90 శాతం ఎన్‌రోల్‌మెంట్ ఉండేలా చర్యలు తీసుకుంటున్నామ'ని మంత్రి ఆదిమూలపు సురేష్ పేర్కొన్నారు.



**విద్యార్థులకు వరం: డిప్యూటీ సీఎం**

ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీ విద్యార్థులకు వరం.. జగనన్న విద్యా కానుక అని డిప్యూటీ సీఎం పుష్ప శ్రీవాణి అన్నారు. గిరిజన ప్రాంతాల్లో విద్యార్థులకు ఎన్నడూ ఇలాంటి కిట్లు ఇవ్వలేదని, 4 లక్షలకు పైగా గిరిజన విద్యార్థులకు విద్యా కానుక అందిస్తున్నామని చెప్పారు. 'గిరిజన పిల్లలు కలలో కూడా ఊహించని పథకం ఇది. కార్పొరేట్ స్కూళ్ల కంటే ప్రభుత్వ పాఠశాలలకు డిమాండ్ పెరిగేలా సీఎం జగన్ చేశారు. ప్రతి పేద విద్యార్థికి రూ.1600 విద్యాకానుక ఇస్తున్నాం. గిరిజనులకు ఎన్నడూ లేని సదుపాయాలు, మధ్యాహ్న భోజనం, అమ్మ ఒడి ఇచ్చిన చరిత్ర సీఎం వైఎస్ జగన్‌కే సొంతమ'ని అన్నారు.

## రైతు సంక్షేమానికే మా తొలి ప్రాధాన్యత

### వ్యవసాయ శాఖ మంత్రి కురసాల కన్నబాబు



**అమరావతి, వార్తావళి, అక్టోబర్ 6:** దేశంలో ఎవరూ చేయని విధంగా ప్రభుత్వం రైతులకు మేలు చేస్తుంటే ఒక్క మంచి ముక్క రాయడానికి మనసొప్పని ఈనాడు, తదితర మీడియా సంస్థలు పనిగట్టుకుని.. మైక్రోస్కోపులు పెట్టి మరీ లోపాలను వెతికే పనిలో పడ్డాయని వ్యవసాయ శాఖ మంత్రి కురసాల కన్నబాబు ధ్వజమెత్తారు. రైతు సంక్షేమానికే తమ తొలి ప్రాధాన్యత అని పేర్కొన్నారు. కోవిడ్-19 వంటి క్లిష్ట పరిస్థితుల్లోనూ నిధులకు వెరవకుండా ప్రభుత్వం అనేక సంక్షేమ కార్యక్రమాలను అమలు చేస్తోందని ఒక ప్రకటనలో వివరించారు. 16 నెలల్లోనే రూ.10,200 కోట్లు రైతులకు ఇచ్చిన ప్రభుత్వం తమదన్నారు. తాజాగా రూ.4 వేల కోట్లతో జలకళ పథకాన్ని చేపట్టామని తెలిపారు. ప్రకటనలోని ముఖ్యాంశాలు.. ప్రభుత్వ చిత్తశుద్ధి ఏమిటో ప్రతి అన్నదాతకూ తెలుసు. సూక్ష్మసేద్యం పథకమూ మా ప్రాధాన్యతలో ఉంది. ఈ విషయం తెలియని మీడియా సంస్థలు ఏవేవో రాతలు రాస్తున్నాయి. రైతులంతా సంతోషంగా ఉంటే ఓర్వలేక బురద జల్లుతున్నాయి. చంద్రబాబు పాలనలో రైతులకు అన్యాయం జరిగినప్పుడు, కరువును జయించామని పిట్టలదొర కథలు చెప్పినప్పుడు, అన్నదాతలు ఆత్మహత్యలు చేసుకున్నప్పుడు ఏనాడూ పట్టించుకోని ఈనాడు పత్రిక ఇప్పుడు అసత్యాలను, అర్ధ సత్యాలను ప్రచారం చేస్తోంది. సీఎం వైఎస్ జగన్ హయాంలో రైతు భరోసా, ప్రతి పంటకు గిట్టుబాటు ధర, గ్రామాల్లోనే విత్తనాలు, ఎరువులు అందిస్తున్నాం. రైతుల కోసం ఇంత మేలు చేసే ప్రభుత్వం దేశంలో ఎక్కడైనా ఉందేమో చూపించాలి.


## ఏపీ ఈసెట్ ఫలితాలు విడుదల

### ఏపీ ఈసెట్‌లో 96.12 శాతం ఉత్తీర్ణత



**విజయవాడ, వార్తావళి, అక్టోబర్ 6:** ఇంజనీరింగ్ డిప్లొమో పూర్తిచేసిన విద్యార్థులు తదుపరి ఉన్నత సాంకేతిక విద్యన కొనసాగించేందుక వీలుగా నిర్వహిస్తున్న ఏపీ ఈసెట్- 2020 ఫలితాలు మంగళవారం విడుదల అయ్యాయి. విద్యా శాఖ మంత్రి ఆదిమూలపు సురేష్ ఫలితాలను విడుదల చేశారు. విద్యా శాఖ స్పెషల్ సిఎస్ సతీష్ చంద్ర, ఎపి ఉన్నత విద్యా మండలి ఛైర్మన్ హేమ చంద్రారెడ్డి, సెక్రటరీ సుధీర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు. సెప్టెంబర్ 14న రాష్ట్రంలోని 79 కేంద్రాల్లో ఆన్‌లైన్ ద్వారా ఈ పరీక్షలు నిర్వహించారు. 31,891 మంది పరీక్షలకు హాజరుకాగా, 30,654 మంది క్వాలిఫై అయ్యారు. 96.12 శాతం ఉత్తీర్ణత సాధించారు. క్వాలిఫై అయిన వారిలో 25160 మంది పురుషులు, 6731 మంది మహిళలు ఉన్నారు.

## స్వేచ్ఛ, శాంతియుత వాతావరణంలో ఎన్నికలు



**అమరావతి, వార్తావళి, అక్టోబర్ 6:** ఎన్నికల పరిశీలకులంటే ఎన్నికల కమిషన్‌కు కళ్లు, చెవులు వంటి వారని, స్వేచ్ఛ, శాంతియుత, పారదర్శక విధానంలో ఎన్నికలు జరిగేలా ఎన్నికల పరిశీలకులు కీలక పాత్ర పోషించాల్సిన అవసరం ఉందని భారత ప్రధాన ఎన్నికల కమిషనర్ (సీఈసీ) సునీల్ అరోర పేర్కొన్నారు. బిహార్ అసెంబ్లీతో పాటు దేశవ్యాప్తంగా వివిధ రాష్ట్రాల్లో ఉప ఎన్నికలు జరగనున్న నేపథ్యంలో రాష్ట్రాల ముఖ్య ఎన్నికల అధికారులతో పాటు ఎన్నికల పరిశీలకులుగా వెళ్తున్న అధికారులతో సోమవారం ఢిల్లీ నుంచి ఆయన వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. అరోరా ఏం మాట్లాడారంటే.. కోవిడ్ నేపథ్యంలో రానున్న ఎన్నికల నిర్వహణపై ప్రత్యేక దృష్టి సారించాలి. ఓటర్ల రక్షణపై ప్రత్యేక చర్యలు తీసుకోవాలి. ఎన్నికల్లో పెద్ద ఎత్తున ధనం, మద్యం పంపిణీ చేయడం ద్వారా ఓటర్లను ప్రలోభ పెట్టేందుకు ప్రయత్నించే వారిపై స్థానిక ఎన్నికల అథారిటీల సమన్వయంతో నిరంతర నిఘా ఉంచాలి. ఎన్నికల ప్రవర్తనా నియమావళి కచ్చితంగా అమలు జరిగేలా చూడాలి. సీ-విజిల్, 1950 కాల్ సెంటర్‌పై ఓటర్లలో విస్తృత అవగాహన కల్పించాలి. ఎన్నికల కమిషనర్ రాజీవ్ కుమార్ మాట్లాడుతూ.. ఈసారి పోస్టల్ బ్యాలెట్ ద్వారా ఓటు హక్కు వినియోగించుకునేందుకు 80 ఏళ్లు నిండిన వారికి, దివ్యాంగులకు అవకాశం కల్పించామన్నారు. మరో ఎన్నికల కమిషనర్ సుశీల్ చంద్ర మాట్లాడుతూ కోవిడ్ నేపథ్యంలో సేఫ్ ఎలక్షన్‌పై ప్రత్యేక దృష్టి పెట్టాలని సూచించారు. వీడియో కాన్ఫరెన్స్‌లో రాష్ట్ర ముఖ్య ఎన్నికల అధికారి కె.విజయానంద్, బిహార్ ఎన్నికల పరిశీలకులుగా వెళ్తున్న ముఖ్య కార్యదర్శులు ఆర్పీ సిసోడియా, రాంగోపాల్‌తో పాటు కమిషనర్ ఆఫ్ స్టేట్ ట్యాక్సెస్ పీయూష్‌కుమార్ సహా మరో 20 మంది ఐఏఎస్ అధికారులు పాల్గొన్నారు.

**పాఠకులకు విజ్ఞప్తి**
www.vaartavali.com వెబ్‌సైట్‌లో వార్తావళి దినపత్రిక ఇంటర్నెట్ పేపర్ వస్తుందని చెప్పడానికి వార్తావళి దినపత్రిక యాజమాన్యం తెలియపరుస్తున్నది. ఈ అవకాశాన్ని పాఠకులు, ప్రజలు సద్వినియోగం చేసుకోవల్సిందిగా కోరుతున్నాము.


## రూ.4800 కోట్లతో 32 లక్షల ఇళ్లకు మంచినీరు

### వైసీపీ ఎంపీ విజయసాయి రెడ్డి



**అమరావతి, వార్తావళి, అక్టోబర్ 6:** గత ప్రభుత్వ హయాంలో ఏం చేశారో అందరికీ తెలుసు అని వైఎస్ఆర్ సీపీ ముఖ్యనేత విజయసాయిరెడ్డి అన్నారు. ప్రజలకు తెలుసు అని.. అందుకే వైసీపీకి పట్టం కట్టారని పేర్కొన్నారు. కానీ వైసీపీ ప్రభుత్వం చేతల సర్కార్ అని స్పష్టంచేశారు. ప్రజల సాధక బాధకాలు తెలుసు అని.. అందుకే సంక్షేమ కార్యక్రమాలు చేపడుతున్నామని గుర్తుచేశారు. ఇంటింటికీ మంచినీరు అందించే బృహత్తర కార్యక్రమానికి ప్రభుత్వం శ్రీకారం చుట్టిందని విజయసాయి రెడ్డి తెలిపారు. తొలి దశలో రూ.4800 కోట్ల వ్యయం చేస్తున్నామని పేర్కొన్నారు. దీంతో అందరికీ పరిశుభ్రమైన, స్వచ్ఛమైన తాగునీరు అందబోతుందని తెలిపారు. కోతలు ఎవరు కోస్తారో జనాలకు తెలుసు అని స్పష్టంచేశారు. అందుకే వారిని అధికారానికి దూరం చేశారని వెల్లడించారు. తొలిదశలో 32 లక్షల ఇళ్లకు మంచినీరు అందబోతుందని విజయసాయిరెడ్డి తెలిపారు. శ్రీకాకుళం లాంటి ప్రాంతాలకు ఇది మరింత మేలు చేస్తోందని తెలిపారు. ఇకపై కిడ్నీ సమస్య ఉండబోదు అనే ధీమాను వ్యక్తం చేశారు. అందరికీ సురక్షితమైన మంచినీటిని ఇవ్వబోతున్నామని పేర్కొన్నారు. కానీ గత ప్రభుత్వాలు మాత్రం మాటలు కోటలు దాటేవని విమర్శించారు. కానీ చేసిన పనులు ఏవీ లేవన్నారు. చెప్పకున్నా.. ప్రజల కనీస అవసరాలను తీర్చడం ప్రభుత్వ బాధ్యత అని విజయసాయి తెలిపారు. అందుకే మంచినీటి కోసం తొలిదశలో ప్రభుత్వం నిధులు విడుదల చేసిందని తెలిపారు. మరో రెండు నుంచి మూడు దశల్లో రాష్ట్రవ్యాప్తంగా మంచినీరు అందిస్తామనే సంకేతాలను ఇచ్చారు. వైసీపీ అంటేనే చేతల ప్రభుత్వం అని.. మాటలు ఉండబోవు అని పేర్కొన్నారు.

## గ్యాంగ్ వార్



**రంపచోడవరం, వార్తావళి, అక్టోబర్ 6:** గ్యాంగ్ వార్ అంటే మనుషులకు మాత్రమే పరిమితం అనుకోవద్దు! కోతులు కూడా రెండు గ్రూపులుగా విడిపోయి పరస్పరం దాడులకు పాల్పడిన ఘటన తూర్పు గోదావరి జిల్లా రంపచోడవరంలో జరిగింది. సాధారణంగా కోతులు ఎప్పుడూ ఓ సమూహంగా తిరుగుతుంటాయి. మరి ఏమొచ్చింది ఏమో కానీ రంపచోడవరంలో దాదాపు వందకు పైగా కోతులు రెండు వర్గాలుగా విడిపోయాయి. రండి.. చూసుకుందాం అంటూ ఎంతో ఆవేశంతో వైరి పక్షంపై కలబడ్డాయి. ఈ ఘటన స్థానికులకు కావాల్సినంత వినోదాన్ని అందించింది.

## అంగన్వాడీల్లో 5,905 పోస్టుల భర్తీ



**అమరావతి, వార్తావళి, అక్టోబర్ 6:** ఏపీలో మహిళా నిరుద్యోగులకు జగన్ సర్కార్ గుడ్ న్యూస్ అందించింది. రాష్ట్రవ్యాప్తంగా ఖాళీగా ఉన్న 5,905 పోస్టులను భర్తీకి దశలవారీగా దరఖాస్తులను ఆహ్వానించి ఇంటర్వ్యూలను నిర్వహిస్తోంది. 4,007 అంగన్‌వాడీ హెల్పర్లు, 430 మినీ అంగన్‌వాడీ వర్కర్లు, 1,468 మెయిన్ అంగన్‌వాడీల్లో వర్కర్ల పోస్టులను జిల్లాల వారీగా భర్తీ చేయనున్నారు. ఈ పోస్టుల భర్తీ ప్రక్రియను జిల్లా కలెక్టర్ల అధ్యక్షతన ఏర్పాటైన ప్రత్యేక కమిటీలు చేపడుతున్నాయి. ఇప్పటికే పలు జిల్లాల్లో ఈ పోస్టులను భర్తీ చేయగా.. మరికొన్ని చోట్ల నోటిఫికేషన్లను ప్రభుత్వం విడుదల చేస్తోంది. రాష్ట్ర ప్రభుత్వం అంగన్‌వాడీలకు అత్యధిక ప్రాధ్యానత ఇస్తుండటంతో.. ఈ పోస్టుల భర్తీని పారదర్శకంగా చేపట్టి అర్హులైన వారిని ఎంపిక చేస్తామని ఐసీడీఎస్ ప్రాజెక్ట్ డైరెక్టర్ కృతికా శుక్లా తెలిపారు.

**త్వరలో 'వార్తావళి' తెలుగు దినపత్రిక యూ ట్యూబ్ చానల్ ప్రారంభమవుతుంది. ఎపిలో వివిధ జిల్లాల్లో, నియోజకవర్గాల వారీగా విలేకరులు కావలెను.**
యూ ట్యూబ్ చానల్‌లో పనిచేయుటకు ఆసక్తి గల అభ్యర్థులు కావలెను.
bulusu333@gmail.com
మెయిల్‌కి తమ బయోడాటా పంపించగలరు. 8500159006 నెంబరుకు సంప్రదించగలరు
YouTube

**విలేకరులు కావలెను**
'వార్తావళి' తెలుగు దినపత్రికలో పనిచేయుటకు
చిత్తూరు, తిరుపతి, నగరి, మదనపల్లి, శ్రీకాళహస్తి
నియోజకవర్గాల ఇన్‌చార్జులుగా పనిచేయుటకు కమీషన్ పద్ధతిలో పనిచేయుటకు అనుభవం ఉన్న విలేకరులు కావలెను. ఆసక్తి గల వారు ఈ క్రింది ఫోన్ నెంబర్లను సంప్రదించగలరు.
7032034001, 8500159006

## అప్పుడే పుట్టిన పసికందు.. ముళ్ల పొదల్లో విసిరేశారు..



తమిళనాడు తిరువళ్లూరు జిల్లాకు సమీపంలోని పల్లిపట్టులో ఘోరం జరిగింది. అప్పుడే పుట్టి గంటలే గడిచిన మగశిశువును ముళ్ల పొదట్లో పడేశారు. స్థానికులు ఆ శిశువును గుర్తించి ఆస్పత్రికి తరించారు. వివరాల్లోకి వెళితే.. పల్లిపట్టుకు సమీపంలోని ఓ ముళ్ల పొదలో శిశువు ఏడుపు శబ్ధం విని స్థానికులు.. ఆ శిశువును వెతకడం ప్రారంభించారు. చివరికి ఆ శిశువును గుర్తించారు. ఆ శిశువు పుట్టి కొన్ని గంటలే అయి వుంటుందని.. వెంటనే స్థానికులు ఆస్పత్రికి తరలించారు. అక్కడ ఆ శిశువును పరిశోధించిన వైద్యులు ఆరోగ్యం నిలకడగా వున్నట్లు తెలిపారు. ఆపై శిశు సంరక్షణ కేంద్రంలో చేర్చినట్లు పోలీసులు తెలిపారు. అప్పుడే పుట్టిన శిశువును అలా ముళ్ల పొదల్లో పారేసిన వారెవరోనని విచారణ జరుపుతున్నట్లు పోలీసులు చెప్పారు.


# జాతీయం- అంతర్జాతీయం

## రేపే ఉపాధ్యక్ష అభ్యర్థుల సంవాదం!



**వాషింగ్టన్:** అమెరికా అధ్యక్ష ఎన్నికల ప్రచారంలో మరో కీలక ఘట్టం బుధవారం ఆవిష్కృతం కానుంది. డెమోక్రాటిక్ పార్టీ నుంచి ఉపాధ్యక్ష బరిలో ఉన్న కమలా హారిస్.. ప్రస్తుత ఉపాధ్యక్షుడు, రిపబ్లిన్ పార్టీ నుంచి ఉపాధ్యక్ష రేసులో ఉన్న మైక్ పెన్స్ ముఖాముఖీ తలపడనున్నారు. యూటా రాష్ట్రంలోని సాల్ లేక్ సిటీలో ఈ కార్యక్రమం జరగనుంది. యూఎస్ఏ టుడే పత్రికకు చెందిన సుసన్ పేజ్ ఈ కార్యక్రమానికి సంధానకర్తగా వ్యవహరించనున్నారు. అమెరికా చరిత్రలో ఓ ప్రత్యక్ష చర్చా కార్యక్రమంలో ఓ భారత సంతతి వ్యక్తి పాల్గొనడం ఇదే తొలిసారి కావడం విశేషం. వీరువురి చర్చ అధ్యక్ష అభ్యర్థులు ఆధిక్యం సాధించేందుకు దోహదం చేయనుంది. మరోవైపు ట్రంప్ కరోనా బారినపడడంతో పెన్సే ప్రస్తుతానికి రిపబ్లికన్ పార్టీ తరఫున ప్రముఖ ప్రచారకర్త. ఈ నేపథ్యంలో తన సొంత విధానాలతో పాటు ట్రంప్ లక్ష్యాలను కూడా ఆయన వివరించే అవకాశం ఉందని రాజకీయ విశ్లేషకులు భావిస్తున్నారు. ట్రంప్ తిరిగి ఎప్పుడు ప్రచార కార్యక్రమంలో పాల్గొంటారన్న దానిపై సందిగ్ధం కొనసాగుతోంది. మరోవైపు బైడెన్ బృందంలో హారిసే కీలక పాత్ర పోషించనుందన్న ఊహాగానాలు బలంగా విని పిస్తున్నాయి. ఈ నేపథ్యంలో వీరివురి చర్చకు ప్రాధాన్యం ఏర్పడింది. చర్చలో పెన్స్‌పై హారిస్ ఆధిపత్యం ఖాయమని విశ్లేషకులు అభిప్రాయ పడుతున్నారు. అధ్యక్ష అభ్యర్థులు ప్రత్యక్ష చర్చలో పాల్గొన్న కొన్ని రోజులకే ట్రంప్ కరోనా బారిన పడ్డ విషయం తెలిసిందే. ఈ నేపథ్యంలో తాజా కార్యక్రమంలో అనేక జాగ్రత్తలు తీసుకుంటున్నారు. అభ్యర్థుల మధ్య గ్లాస్ ఏర్పాటు చేసే అవకాశం ఉన్నట్లు సమాచారం.

## ఇప్పటికీ నమ్మకపోతే ఏం చేయలేం: శివసేన



**ముంబయి:** బాలీవుడ్ నటుడు సుశాంత్ సింగ్ రాజ్‌పూత్‌ది ఆత్మహత్య అంటూ ఎయిమ్స్ ప్యానెల్ వెల్లడించిన నేపథ్యంలో..శివసేన పార్టీ స్పందించింది. ఈ కేసులో కేంద్ర దర్యాప్తు సంస్థ(సీబీఐ) దర్యాప్తు కూడా నమ్మదగినది కాకపోతే ఇంక మా దగ్గర మాట్లాడటానికేం లేదంటూ వ్యాఖ్యానించింది. ఎయిమ్స్ ప్యానెల్ ఇచ్చిన నివేదికపై అనుమానం వ్యక్తం చేస్తూ సుశాంత్ కుటుంబం కొత్తగా ఫోరెన్సిక్ టీంను ఏర్పాటు చేయాలని కోరిన నేపథ్యంలో ఆ పార్టీ నేత సంజయ్ రౌత్ మీడియాతో మాట్లాడారు. 'సుశాంత్ కేసులో ఎయిమ్స్ ఫోరెన్సిక్ మెడికల్ బోర్డుకు నాయకత్వం వహించిన సుధీర్ గుప్తా ఈ నివేదికను అందజేశారు. ఆయనకు శివసేన పార్టీతో ఎలాంటి సంబంధాలు లేవు. ఈ కేసులో మొదటి నుంచి మహారాష్ట్ర ప్రభుత్వాన్ని, ముంబయి పోలీసుల్ని అపఖ్యాతిపాలు చేసే కుట్ర జరుగుతోంది. ఇప్పుడు ఇక సీబీఐ దర్యాప్తుపై కూడా నమ్మకం లేకపోతే ..ఇంక మేము మాట్లాడటానికేం లేదు' అంటూ విమర్శించారు. కాగా, జూన్ 14న అనుమానాస్పద రీతిలో మరణించిన సుశాంత్ సింగ్ ఫొటోలు గమనిస్తే అతడిది ఆత్మహత్య కాదని తెలుస్తున్నట్లు ఎయిమ్స్ ప్యానెల్‌లోని వైద్యులు ఒకరు అప్పట్లో తనకు వెల్లడించినట్లు హీరో తండ్రి తరఫు న్యాయవాది వికాస్ సింగ్ గతంలో వెల్లడించారు.

## హాథ్రస్ ఘటనలో పోలీసులకు ఎదురుదెబ్బ



**లఖ్‌నవూ:** హాథ్రస్ హత్యాచార ఘటనలో పోలీసులకు ఎదురు దెబ్బ తగిలింది. బాధితురాలిపై అత్యాచారం జరగలేదన్న పోలీసుల వాదనలకు భిన్నంగా మెడికో లీగల్ నివేదిక వచ్చింది. అలీఘడ్ ముస్లిం విశ్వవిద్యాలయానికి చెందిన జవహర్‌లాల్ నెహ్రూ వైద్య కళాశాల ఇచ్చిన నివేదిక బాధితురాలు అత్యాచారానికి గురైనట్లు స్పష్టంగా పేర్కొంది. యువతిపై అత్యాచారం జరగలేదని, తీవ్ర గాయాలతోనే ప్రాణాలు కోల్పోయినట్లు ఫోరెన్సిక్ నివేదిక వెల్లడించిందని యూపీ ఏడీజీ (శాంతిభద్రతలు) ప్రశాంత్ కుమార్ గతంలో పేర్కొన్నారు. ఘటన జరిగిన 11 రోజుల తర్వాత నిర్వహించిన ఫోరెన్సిక్ పరీక్షల నివేదిక ఆధారంగా పోలీసులు ప్రకటన చేయటంపై తీవ్ర విమర్శలు వచ్చిన విషయం తెలిసిందే.

## వరుసగా ఆరో రోజు తగ్గిన కేసులు




దిల్లీ : దేశంలో కరోనా కొత్త కేసుల సంఖ్య వరుసగా ఆరో రోజు తగ్గుముఖం పట్టింది. గడిచిన 24 గంటల్లో 10,89,403 కరోనా పరీక్షలు నిర్వహించగా.. 61, 267 పాజిటివ్ కేసులు నిర్ధారణ అయ్యాయి. దీంతో మొత్తం కేసుల సంఖ్య 66,85,083కి చేరింది. ఈ నెల 1న 86 వేల మేర నమోదైన కేసులు తర్వాతి రోజుల్లో వరుసగా 81 వేలు, 79వేలు, 75వేలు, 74 వేలు నమోదు కాగా..నేడు ఆ కేసుల సంఖ్య 61 వేలకు పడిపోయింది. మరోవైపు కొవిడ్‌తో మరో 884 మంది ప్రాణాలు కోల్పోగా.. ఇప్పటి వరకూ మరణించిన వారి సంఖ్య 1,03,569కి చేరింది. ఇక వైరస్ నుంచి కోలుకున్న వారి సంఖ్య తాజాగా 75,787గా నమోదైంది. దీంతో ఇప్పటి వరకూ డిశ్చార్జి అయిన వారి సంఖ్య 56,62,490కి చేరింది. ప్రస్తుతం 9,19,023 క్రియాశీల కేసులు ఉన్నాయి. ఇక దేశవ్యాప్తంగా రికవరీ రేటు 84.70 శాతంగా ఉండగా.. మరణాల రేటు 1.55 శాతంగా ఉంది.

## శ్వేతసౌధానికి చేరుకున్న ట్రంప్



**వాషింగ్టన్:** కరోనా సోకడంతో వాల్టర్ రీడ్ సైనిక ఆస్పత్రిలో చేరిన అమెరికా అధ్యక్షుడు ట్రంప్ డిశ్చార్జి అయ్యారు. అక్కడ ఆయన నాలుగు రోజులపాటు చికిత్స పొందారు. ఆస్పత్రి నుంచి నేరుగా శ్వేతసౌధానికి చేరుకున్నారు. మరో వారంపాటు వైద్యులు అక్కడే చికిత్స అందించనున్నారు. మహమ్మారి నుంచి కోలుకొని డిశ్చార్జి అవుతున్నందుకు సంతోషంగా ఉందని ట్రంప్ అన్నారు. కొవిడ్ గురించి ఎవరూ భయపడొద్దని సూచించారు. మన జీవితాలపై వైరస్ ఆధిపత్యం ప్రదర్శించకుండా చూసుకోవాలని హితవు పలికారు. కరోనా నియంత్రణకు అవసరమైన ఔషధాలు అందుబాటులో ఉన్నాయన్నారు. ఆస్పత్రి నుంచి శ్వేతసౌధం చేరుకున్న ట్రంప్ ఆరోగ్యంగా కనిపించారు. ఎప్పటిలా ఎలివేటర్‌లో కాకుండా సౌత్ పోర్టికో మెట్ల ద్వారా పైకి చేరుకున్నారు. విలేకరులకు అభివాదం చేశారు. అప్పటి వరకు మాస్క్ ధరించిన ఆయన దాన్ని తొలగించి పోర్టికోలో నిలబడి ఆయన వచ్చిన హెలికాప్టర్ 'మెరైన్ వన్'కు సైనిక వందనం చేశారు. అనంతరం ట్విటర్ వేదికగా తన మద్దతుదారులకు సందేశం ఇచ్చారు. కొవిడ్‌కు ఎవరూ భయపడొద్దని సూచించారు. తన పాలనలో అద్భుతమైన ఔషధాలు అభివృద్ధి అయ్యాయన్నారు. అందరం కలిసి ఈ మహమ్మారిని ఓడించాలని పిలుపునిచ్చారు. తన మద్దతుగా నిలిచిన ప్రతిఒక్కరికీ ధన్యవాదాలు తెలిపారు. తనకోసం ఆస్పత్రి వద్దకు వచ్చిన ప్రతిఒక్కరికీ ధన్యవాదాలు తెలపాలనిపించిందంటూ ఆదివారం కాసేపు బయటకు వచ్చిన సందర్భాన్ని గుర్తుచేసుకున్నారు. త్వరలోనే ఎన్నికల ప్రచారంలో పాల్గొంటానని ధీమా వ్యక్తం చేశారు. గత 72 గంటల్లో ట్రంప్‌కు జ్వరం రాలేదని శ్వేతసౌధం వైద్యుడు డాక్టర్ సియాన్ కాన్లే తెలిపారు. ఆస్పత్రి నుంచి డిశ్చార్జి కావడానికి అన్ని అర్హతలు ఉన్నాయని వెల్లడించారు. సోమవారం మరోసారి రెమిడెసివిర్ అందించామన్నారు. ఆయన ఆరోగ్య స్థితిని తెలిపే అన్ని సంకేతాలు నిలకడగా ఉన్నాయని పేర్కొన్నారు. అయినప్పటికీ.. ప్రమాదం నుంచి పూర్తిగా బయటపడ్డారని చెప్పలేమన్నారు. అత్యుత్తమ వైద్య నిపుణుల పర్యవేక్షణలో శ్వేతసౌధంలో 24ఐ7 చికిత్స కొనసాగుతుందన్నారు.

## ప్రపంచంలో ప్రతి 10మందిలో ఒకరికి కొవిడ్!



**జెనీవా:** ప్రపంచ జనాభాలో ప్రతి పది మందిలో ఒకరు కొవిడ్ బారిన పడి ఉండవచ్చని ప్రపంచ ఆరోగ్య సంస్థ (డబ్ల్యూహెచ్‌వో) అంచనా వేసింది. డబ్ల్యూహెచ్‌వో ఉన్నత స్థాయి అత్యవసర నిపుణుడు మైక్ ర్యాన్ సోమవారం ఓ సమావేశంలో ఈ విషయాన్ని వెల్లడించారు. 'ప్రపంచవ్యాప్తంగా 10శాతం మంది కొవిడ్ బారిన పడ్డట్లు డబ్ల్యూహెచ్‌వో అంచనా వేస్తోంది. దేశం, గ్రామీణ, నగర ప్రాంతాలను బట్టి దీని ప్రభావం మారుతోంది. వ్యాధి వ్యాప్తి కొనసాగుతూనే ఉంది. మనం ఇప్పుడు సంక్లిష్టమైన కాలంలోకి వెళ్తున్నాం' అని పేర్కొన్నారు. కరోనా వైరస్ పుట్టుకపై విచారణలో భాగంగా చైనా వెళ్లే నిపుణులకు సంబంధించిన జాబితాను చైనా అధికారుల పరిశీలన కోసం సమర్పించినట్లు తెలిపారు. ఆగ్నేయాసియాలోని కొన్ని ప్రాంతాల్లో కొవిడ్ వ్యాప్తి కొనసాగుతోందని.. యూరప్ సహా తూర్పు మధ్య ప్రాచ్యంలోని ప్రాంతాల్లో కేసులు, మరణాలు పెరుగుతున్నాయని మైక్ ర్యాన్ వివరించారు.

## గాలి కాలుష్యంపై యుద్ధం చేస్తాం



**దిల్లీ:** దేశ రాజధాని దిల్లీలో వాయు కాలుష్యం లేకుండా చేయాలనే ఉద్దేశంతో ముఖ్యమంత్రి అరవింద్ కేజ్రీవాల్ సోమవారం ఓ మెగా ప్రచార కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన డిజిటల్ కాన్ఫరెన్స్‌లో మాట్లాడారు. 'యుద్ధ్ ప్రదూషణ్ కే విరుద్ధ్ ' పేరుతో ప్రారంభించిన ఈ కార్యక్రమంలో భాగంగా నగరంలోని 13 కాలుష్య హాట్‌స్పాట్‌లకు ఒక్కోదానికి ప్రత్యేక ప్రణాళికలు రచించామన్నారు. "కరోనా మహమ్మారి వేళ కలుషితమైన గాలి ఎంతో ప్రాణాంతకమైనది. దీని ద్వారా ఊపిరితిత్తుల పని తీరు దెబ్బతింటుంది. ప్రభుత్వం కాలుష్య నియంత్రణ కోసం తీసుకుంటున్న చర్యలను పర్యవేక్షించడానికి ప్రత్యేకంగా 'వార్ రూమ్' ఏర్పాటు చేస్తున్నాం. 'గ్రీన్ దిల్లీ' పేరిట మొబైల్ యాప్‌ను అందుబాటులోకి తేనున్నాం. దీనిని ఉపయోగించడం ద్వారా చెత్తను దహనం చేయటం, పారిశ్రామిక కాలుష్యం వంటి వాటిని ప్రజలు మా దృష్టికి తీసుకురావచ్చు. ఫిర్యాదులను గడువులోగా పరిష్కరించే విధంగా చర్యలు తీసుకుంటాం. ధూళి కాలుష్య నియంత్రణకు కోసం పనిచేసే సంబంధిత శాఖలకూ ఆదేశాలు జారీ చేశాం. నిర్మాణాలు జరిగే స్థలాలపై తనిఖీ బృందాల పర్యవేక్షణ పెట్టాం. దిల్లీలో కాలుష్యం పెరగడానికి మిగిలిపోయిన పంట వ్యర్థాలను సమీప ప్రాంతాల్లో దహనం చెయ్యడమూ ఓ కారణమే. ఇక్కడి భారతీయ వ్యవసాయ పరిశోధన సంస్థ శాస్త్రవేత్తలు ఈ సమస్య పరిష్కారానికి ఓ మార్గం కనుగొన్నారు. వాటిని ఎరువుగా ఉపయోగించుకునే మార్గాన్ని సూచించారు. దీన్ని మంగళవారం నుంచి పెద్ద ఎత్తున అమలు చేస్తాం. ఈ సారికి ఈ ప్రక్రియను దిల్లీలోనే ఉపయోగిస్తాం. రానున్న రోజుల్లో ఇతర రాష్ట్రాలకూ సూచిస్తాం" అని కేజ్రీవాల్ చెప్పారు.

## 2,500 ఏళ్ల తరువాత 'మమ్మీ'ని బయటకు తీశారు



**కైరో:** ఈజిప్టు చరిత్రను చూస్తే మమ్మీలు గుర్తుకు రాక మానవు. ఏళ్ల నాటి మమ్మీలను వెలికి తీసి వాటి చరిత్రను తవ్వి తీయడంలో అక్కడి సైంటిస్టులు కూడా ఎంతో ఆసక్తి చూపుతుంటారు. అయితే పురావస్తు శాస్త్రవేత్తలు ఈ సంవత్సరం ఆరంభంలో సక్కారా ప్రాంతంలో 59 మమ్మీలను వెలికి తీశారు. సక్కారా అనేది ఈజిప్టులో విస్తారమైన, పురాతన శ్మశానవాటిక. ఇక్కడ వెలికి తీసిన మమ్మీలు దాదాపు 2,500 ఏళ్ల క్రితానికి చెందినవిగా గుర్తించారు. శనివారం రోజున అందుకు సంబంధించిన ఓ శవపేటికను ఈజిప్టు పురావస్తు శాస్త్రవేత్తలు తెరిచారు. బయటకు తీసిన శవపేటికలు, అందులోని మమ్మీలు కూడా చెక్కుచెదరకుండా ఉండటాన్ని గుర్తించారు. ఇవి ఈజిప్టు సమాజంలోని పూజారులు, ఇతర గొప్ప వ్యక్తులువిగా గుర్తించారు.

## అందుకే అర్ధరాత్రి అంత్యక్రియలు..

### సుప్రీంకు వివరించిన యూపీ ప్రభుత్వం




**దిల్లీ:** హాథ్రస్ ఘటనలో బాధితురాలికి అర్ధరాత్రి దహన సంస్కారాలు నిర్వహించడానికి గల కారణాలను ఉత్తర్ ప్రదేశ్ ప్రభుత్వం సుప్రీం కోర్టుకు వివరించింది. మరుసటి రోజు భారీ స్థాయిలో శాంతిభద్రతలకు ముప్పు తలెత్తే అవకాశం ఉందన్న ఇంటెలిజెన్స్ నివేదిక కారణంగానే తాము ఆ విధంగా చేయాల్సి వచ్చిందని తెలిపింది. ఈ ఘటనలో దాడికి గురైన 19 ఏళ్ల దళిత యువతి.. సెప్టెంబర్ 29 ఉదయం దిల్లీ సఫ్దర్‌జంగ్ ఆస్పత్రిలో మరణించింది. కాగా ఆమె మృతదేహాన్ని స్వగ్రామానికి తరలించిన పోలీసులు.. అదే రోజు రాత్రి 2:30 గంటలకు కుటుంబ సభ్యులెవరూ లేకుండానే అంత్యక్రియలు నిర్వహించిన సంగతి తెలిసిందే. కాగా ఈ విషయమై యూపీ ప్రభుత్వం సర్వోన్నత న్యాయస్థానానికి ఓ అఫిడవిట్ సమర్పించింది. "సఫ్దర్‌జంగ్ ఆస్పత్రి వద్ద చోటుచేసుకున్న ధర్నా మాదిరిగానే మరిన్ని అవాంఛనీయ సంఘటనలు జరిగే అవకాశం ఉన్నట్లు హాథ్రస్ జిల్లా యంత్రాంగానికి సెప్టెంబర్ 29 ఉదయం నిఘా వర్గాల నివేదికలు అందాయి. అంతేకాకుండా ఈ మొత్తం అంశానికి కులం, మతం రంగు పులిమి దానిని స్వప్రయోజనాలకు ఉపయోగించే ప్రయత్నం జరుగుతోందని కూడా నివేదికలో వెల్లడించారు" అని దానిలో పేర్కొంది. దీనిని నివారించేందుకే తాము అత్యవసరంగా బాధితురాలి అంతిమ సంస్కారాలు నిర్వహించామని యూపీ ప్రభుత్వం సుప్రీంకు తెలియజేసింది.

## భారత్‌లో ఘటనలపై ఐరాస జోక్యం అనవసరం!




**దిల్లీ:** ఉత్తర్‌ప్రదేశ్‌లోని హాథ్రస్ ఘటనపై ఐక్యరాజ్య సమితి సమన్వయకర్త స్పందించడం పట్ల భారత ప్రభుత్వం తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేసింది. తాజా హింసాత్మక ఘటనలపై ఐరాస సమన్వయకర్త స్పందించడం అనవసరమని అభిప్రాయ పడింది. ఈ మేరకు విదేశాంగ శాఖ సోమవారం సాయంత్రం ప్రకటన విడుదల చేసింది. ఈ అంశాన్ని తీవ్రంగా పరిగణిస్తు న్నట్లు తెలిపింది. విచారణ కొనసాగుతున్న నేపథ్యంలో దీనిపై ఓ బయటి సంస్థ వ్యాఖ్యానించడం సరికాదని హితవు పలి కింది. రాజ్యాంగం ప్రకారం అందరికీ సమాన హక్కులు లభి స్తాయని గుర్తుచేసింది. ప్రజాస్వామ్య వ్యవస్థలో అన్ని వర్గాల ప్రజలకు సమాన న్యాయం చేకూరుతుందని తెలిపింది. ఉత్తర్‌ప్రదేశ్‌లోని హాథ్రస్, బలరామ్‌పుర్ ఘటనలు సమాజం లో అట్టడుగున ఉన్న బలహీన వర్గాల మహిళలు, బాలికలకు రక్షణ కొరవడిన అంశాన్ని తెలియజేస్తోందని భారత్‌లోని ఐరాస సమన్వయకర్త పేర్కొన్నారు. దోషులపై వెంటనే కఠిన చర్యలు తీసుకోవటంతో పాటు బాధితులకు సత్వర న్యాయం అందించాలని, సామాజిక భరోసా, పునరావాసం కల్పించా ల్సిన బాధ్యత అధికార యంత్రాంగంపై ఉందని ఓ ప్రకటనలో తెలిపారు. మహిళల రక్షణకు భారత ప్రభుత్వం పలు చర్యలు తీసుకుంటున్నప్పటికీ బలహీనవర్గాల వారి విషయంలో భద్రత సూచీలు మెరుగుపడాల్సిన అవసరం ఉందన్నారు. ఈ వ్యాఖ్యలపై తాజాగా విదేశాంగ శాఖ స్పందించింది.

## చంద్రుడిపై జపాన్ ఇంధన కర్మాగారం



**జపాన్ :** చంద్రుడిపై నీరు ఉందో లేదో తేల్చేందుకు ఇంకా పరిశోధనలు కొనసాగుతున్నాయి. మరోవైపు చంద్రుడిపై నీటి ఆనవాళ్లు ఉన్నట్లు భారత్‌కు చెందిన చంద్రయాన్-1 గతంలోనే గుర్తించింది. చంద్రుడి దక్షిణ ధ్రువంవైపు నీరు.. మంచు రూపంలో ఉన్నట్లు అమెరికా అంతరిక్ష పరిశోధన సంస్థ(నాసా) భావిస్తోంది. అయితే ఈ మంచునే ఇంధనంగా మార్చాలని జపాన్‌కు చెందిన స్పేస్ ఏజెన్సీ జాక్సా నిర్ణయించింది. ఈ మేరకు ఇటీవల ఓ ప్రకటన విడుదల చేసింది. నాసాతో కలిసి ఇప్పటికే చంద్రుడి కక్ష్యలో అంతరిక్ష కేంద్రం ఏర్పాటు చేయాలని జాక్సా ప్రణాళికలు వేసింది. పనిలోపనిగా చంద్రుడి దక్షిణ ధ్రువం వద్ద ఓ ఇంధన కర్మాగారాన్ని నిర్మించనున్నట్లు వెల్లడించింది. చంద్రుడిపై అన్వేషణ నిమిత్తం చేసే అంతరిక్ష యాత్రకు ఇంధనాన్ని భూమి నుంచి తీసుకెళ్లాల్సి వస్తోందని, దీని వల్ల ఖర్చు పెరుగుతోందని జాక్సా చెబుతోంది. ఈ ఖర్చు తగ్గించుకోవడం కోసమే 2035 నాటికి చంద్రుడి దక్షిణ ధ్రువం వద్ద ఇంధనం తయారు చేసే ప్లాంట్ నిర్మాణానికి సిద్ధమవుతోంది. అక్కడ మంచు రూపంలో ఉన్న ఆక్సిజన్, హైడ్రోజన్ వాయువులను సోలార్ సెల్‌ను ఉపయోగించి వేరు చేసి మళ్లీ కలపడం ద్వారా ఇంధనాన్ని తయారుచేయనుంది. దీంతో చంద్రుడి కక్ష్యలో ఏర్పాటు చేసే అంతరిక్ష కేంద్రం నుంచి చంద్రుడిపైకి వ్యోమగాముల ప్రయాణానికి అయ్యే ఇంధనం అక్కడే లభిస్తుందని జాక్సా వెల్లడించింది. మరి ఇది ఎంత వరకు విజయవంతమవుతుందో చూడాలి.

## హాథ్రస్ బాధిత కుటుంబానికి 24 గంటల భద్రత



**లఖ్‌నవూ:** దేశవ్యాప్తంగా సంచలనం రేపిన హాథ్రస్ అత్యాచార ఘటనలో బాధితురాలి కుటుంబానికి యూపీ ప్రభుత్వం కట్టుదిట్టమైన భద్రతా ఏర్పాట్లు చేసింది. బాధిత కుటుంబం ఇంటి చుట్టూ పహారా కాయడమే కాక, కుటుంబ సభ్యులకు కూడా పోలీసులు రక్షణగా ఉన్నారని యూపీ హోంశాఖ అధికారులు వెల్లడించారు.మొత్తం 12 నుంచి 15 మంది కానిస్టేబుళ్లు 24 గంటల పాటు కుటుంబానికి భద్రత కల్పిస్తున్నారన్నారు. బాధితురాలి సోదరుడి వెంట ఇద్దరు కానిస్టేబుళ్లు తోడుంటారని హాథ్రస్ పోలీసులు తెలిపారు. కానిస్టేబుళ్లతో పాటు ముగ్గురు స్టేషన్ హౌస్ ఆఫీసర్లు, డీఎస్పీ ర్యాంక్ అధికారి ఒకరు బందోబస్తు నిర్వహిస్తున్నారని చెప్పారు. ఈ బృందంలో మహిళా పోలీసులు సైతం సైతం 24 గంటలు అందుబాటులో ఉంటారని తెలిపారు. హాథ్రస్‌లో పరిస్థితిని ఎప్పటికప్పుడు సమీక్షించేందుకు మేజిస్ట్రేట్‌లుకు కూడా అందుబాటులో ఉంచినట్లు పోలీసులు తెలిపారు.

# విజయనగరం- శ్రీకాకుళం- కాకినాడ



## ట్రిపుల్ ఐ.టి.లో ఫుల్ టైం గెస్ట్ ఫ్యాకల్టీలకు న్యాయం చేయండి

### సిఎంకి బహిరంగ లేఖ రాసిన ఆమ్ ఆద్మీపార్టీ



**విజయనగరం, వార్తావళి, అక్టోబర్ 6:** రాష్ట్రంలో నున్న నాలుగు ప్రభుత్వ ట్రిపుల్ ఐటిలలో (ఇడుపులపాయ, ఒంగోలు, నూజివీడు, శ్రీకాకుళం) ఫుల్ టైం గెస్ట్ ఫ్యాకల్టీ లుగా పనిచేస్తున్న అధ్యాపకులను ఆదుకోవాలని, అలాగే ప్రైవేట్ విద్యాసంస్థలలో పనిచేస్తూ ఆరు నెలలుగా జీతాలు అందక ఇబ్బంది పడుతున్న ఉపాధ్యాయులకు వెంటనే న్యాయం చేయాలని కోరుతూ ఆమ్ ఆద్మీ పార్టీ ముఖ్యమంత్రి వై. ఎస్. జగన్మోహన్ రెడ్డికి బహిరంగ లేఖ రాసింది. ఈమేరకు మంగళవారం నాడు ఆ పార్టీ జిల్లా కన్వీనర్ కె. దయానంద్ పార్టీ కార్యాలయంలో బహిరంగ లేఖను విలేకరుల సమావేశంలో విడుదల చేసారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో నున్న 4 ప్రభుత్వ ట్రిపుల్ ఐ.టి. లలో సుమారు 200 మంది ఫుల్ టైం గెస్ట్ ఫ్యాకల్టీలుగా పనిచేస్తున్నారని వీరందరికీ నాలుగు నెలలుగా జీతాలు చెల్లించకుండా అర్ధాంతరంగా తొలగించడం సరికాదని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా సహాయ కార్యదర్శి బూరాడ శ్రీనివాస్, కిలాని శ్రీను తదితరులు పాల్గొన్నారు.



దెంకాడ మండలం చింతలవలసలో జిల్లా కలెక్టర్ డా ఎం.హరిజవహర్ లాల్, ఐ.ఏ.ఎస్. పర్యటన, నూతనంగా నిర్మిస్తున్న సచివాలయ భవనాన్ని పరిశీలిస్తున్న జిల్లా కలెక్టర్.
**– వార్తావళి, జియ్యమ్మవలస**

## చరిత్ర కలిగిన ఎం.ఆర్ కళాశాల ప్రైవేటీకరణ నిర్ణయాన్ని వెనక్కితీసుకోవాలి

### జనసేన పార్టీ నాయకులు దిత్యాడ రామకృష్ణారావు(బాలు)



**విజయనగరం, వార్తావళి, అక్టోబర్ 6:** ఎంతోమంది మహనీయులు, మేధావులు, మహానుభావులు, రాజకీయ నాయకులు, పేదవిద్యార్థులు విద్యను అభ్యసించిన చరిత్ర కలిగిన మహారాజ కళాశాలను మాన్సస్ చైర్మన్ ప్రైవేట్ కబంధ హస్తాల్లో పెట్టే ప్రతిపాదనను వెనక్కుతీసుకోవాలని జనసేన పార్టీ సీనియర్ నాయకులు, జిల్లా చిరంజీవి యువత అధ్యక్షుడు త్యాడ రామకృష్ణారావు(బాలు) కోరారు. మాన్సస్ సంస్థ ఎం.ఆర్. కాలేజీను ప్రైవేటీకరణ చేయడానికి నిరసనగా మంగళవారం ఉదయం జనసేన పార్టీ ఆధ్వర్యంలో మహారాజ కళాశాల ఎదుట శాంతియుతంగా మోకాళ్ళపై ఉండి నిరసనను తెలియజేసారు. ఈసందర్భంగా బాలు మాట్లాడుతూ మాన్సస్ సంస్థ ఎం.ఆర్. కాలేజీ ప్రైవేటీ కరణ చారిత్రక తప్పిదమని, ఎంతోమంది ప్రజల మనోభావాలు దెబ్బతింటాయని, పేదప్రజలకు అండగావుండే విద్యాదేవాలయం ఆసరలేకుండా పోతుందని, ఈ ప్రైవేటీకరణ ప్రతిపాదనలు పరిశీలన నిమిత్తం ఆర్.జె.డి.కి, ప్రభుత్వ విద్యాశాఖ కమీషనర్‌కు పంపించడాన్ని వ్యతిరేకిస్తున్నామని ఇలాజరిగితే ప్రజాగ్రహానికి గురికాక తప్పదని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో జనసేన నాయకులు ఏంటి రాజేష్, హుస్సేన్ ఖాన్, లోపింటి కళ్యాణ్,దాసరి యోగేష్,కులదీప్, రవీంద్ర, భవాని, అబ్బాస్ ఖాన్ పాల్గొన్నారు.

## హత్రాస్‌పై ప్రధాని..నోరు మెదపరేమీ?

### యోగి సర్కార్ టార్గెట్‌లో మృతురాలి కుటుంబం: రాహుల్



**చండీగఢ్:** యావత్ దేశాన్ని వణికించిన హత్రాస్ గ్యాంగ్‌రేప్ ఉదంతంపై కాంగ్రెస్ సీనియర్ నేత రాహుల్ గాంధీ మరోసారి కేంద్రం, ఉత్తర ప్రదేశ్ ప్రభుత్వాలపై నిప్పులు చెరిగారు. ఈ ఘటనపై దేశం మొత్తం స్పందించినప్పటికీ.. ప్రధానమంత్రి నరేంద్ర మోడీ ఇప్పటిదాకా ఎందుకు నోరు మెదపట్లేదని ప్రశ్నించారు. సామూహిక అత్యాచార మృతురాలి కుటుంబాన్ని ఉత్తర ప్రదేశ్ ప్రభుత్వం టార్గెట్ చేసిందని మండిపడ్డారు. ఓ పథకం ప్రకారం.. మృతురాలి కుటుంబంపై కక్షసాధింపు చర్యలకు దిగుతోందని విమర్శించారు. సుశాంత్ సింగ్ డెత్‌కేస్: కొత్త కోణం: 80 వేలకు పైగా ఫేక్ సోషల్ మీడియా అకౌంట్స్: లింకేంటీ? కేంద్ర ప్రభుత్వం కొత్తగా ఆమోదించిన వ్యవసాయ బిల్లులకు వ్యతిరేకంగా పంజాబ్‌లో కొనసాగుతోన్న ఖేతీ బచావో యాత్రలో ఆయన పాల్గొన్నారు. పటియాలాలోని సర్క్యూట్ హౌస్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. హత్రాస్ మృతురాలి కుటుంబాన్ని పరామర్శించడానికి వెళ్లిన తనను పోలీసులు ఏ విధంగా దౌర్జన్యానికి పాల్పడ్డారో దేశం మొత్తం చూసిందని అన్నారు. ఉత్తర ప్రదేశ్ ప్రభుత్వం ఎంత అమానవీయంగా పరిపాలన సాగిస్తోందో చెప్పడానికి అనేక ఉదాహరణలు ఉన్నాయని చెప్పారు. హత్రాస్ బాధితురాలు మరణించిన కొన్ని గంటల వ్యవధిలోనే బులంద్‌షెహర్, ఆజంగఢ్ వంటి ప్రాంతాల్లో గ్యాంగ్‌రేప్ ఉదంతాలు వెలుగులోకి వచ్చాయని, ప్రభుత్వం గుణపాఠం నేర్చుకోలేదనడానికి ఆ దారుణ ఘటనలు ప్రత్యక్ష సాక్ష్యాలని రాహుల్ గాంధీ ఆరోపించారు. హత్రాస్ మృతురాలి కుటుంబాన్ని యోగి ప్రభుత్వం టార్గెట్ చేసిందని ఆరోపించారు. మృతదేహాన్ని కుటుంబ సభ్యులకు అప్పగించకుండా రాత్రికి రాత్రి దహనం చేయడం వెనుక ఉన్న మర్మమేంటో వెల్లడించాలని డిమాండ్ చేశారు. కేంద్ర ప్రవేశపెట్టిన మూడు వ్యవసాయ చట్టాల రైతాంగానికి మరణశాసనంలా మారాయని రాహుల్ గాంధీ ఆగ్రహాన్ని వ్యక్తం చేశారు. దేశ ఆహార భద్రత వ్యవస్థకు పెనుముప్పుగా పరిణమించిందని పేర్కొన్నారు. అందరికీ ఆహార భద్రతను కల్పించిన తమ ప్రభుత్వం.. వ్యవసాయ రంగాన్ని, దాని అనుబంధ పరిశ్రమలను అభివృద్ధి చేసిందని గుర్తు చేశారు. ఎన్డీఏ ప్రభుత్వంలో ఈ వ్యవస్థ మొత్తం ధ్వంసమౌతోందని చెప్పారు. దాన్ని తాము అడ్డుకుని తీరుతామని చెప్పారు. వ్యవసాయ బిల్లుల వల్ల రైతులు, వినియోగదారులు తీవ్రంగా దెబ్బతింటారని ఆయన ఆందోళన వ్యక్తం చేశారు. ఈ చట్టాల వల్ల రైతులు బాగుపడతారంటూ చెబుతోన్న కేంద్ర ప్రభుత్వం పార్లమెంట్‌లో చర్చించడానికి ఎందుకు భయపడిందని ప్రశ్నించారు. రైతులపై కేంద్ర ప్రభుత్వం చేస్తోన్న ప్రత్యక్ష దాడికి ఈ చట్టాలే నిదర్శనమని విమర్శించారు. ఖేతీ బచావో యాత్రను దేశవ్యాప్తంగా నిర్వహించడానికి సన్నాహాలు చేస్తున్నామని రాహుల్ గాంధీ చెప్పుకొచ్చారు.

## ఎట్టి పరిస్థితుల్లోనూ ఫ్లోటింగ్ క్యాసినోలకు చాన్స్ లేదు

ఇప్పటికే ఏపీ ప్రభుత్వం ఆన్ లైన్ గేమింగ్ చట్టాలను కఠినంగా అమలుచేసింది. ఎక్కడా పేకాట.. ఆన్ లైన్ రమ్మీ సహా డ్రీమ్ 11 వాటి డబ్బులు పెట్టే గేమింగ్ లపై కూడా నిషేధం విధించింది. ఇటీవల కర్నూలు జిల్లాలోనూ పేకాట క్లబ్ పై దాడి చేసి పలువురిని అరెస్ట్ చేసింది. ఈ క్రమంలోనే శ్రీలంక దేశంలో లాగానే ఏపీలో కూడా ఫ్లోటింగ్ క్యాసినోల ఏర్పాట్లు.. అంటూ వార్తలు వెలువడ్డాయి. ఇది విస్తృతంగా ప్రచారం జరిగింది. ఈ క్రమంలోనే ఏపీ ప్రభుత్వం దీనిపై స్పందించింది. ఈ వార్తా కథనాలపై రాష్ట్ర పర్యాటక శాఖ మంత్రి అవంతి శ్రీనివాసరావు స్పందించారు. ఈ వార్తలు పూర్తిగా నిరాధారమైనవని అన్నారు. ఈ తరహా కార్యకలాపాలను ఏపీ ప్రభుత్వం ఎప్పుడూ ప్రోత్సహించదని తేల్చిచెప్పారు. ఏపీలో ఎట్టి పరిస్థితుల్లోనూ ఫ్లోటింగ్ క్యాసినోలకు చాన్స్ లేదని మంత్రి అవంతి శ్రీనివాసరావు స్పష్టం చేశారు. తప్పుడు వార్తలు నమ్మవద్దని ప్రజలకు సూచించారు. సమాజ శ్రేయస్సు కోసం జగన్ ప్రభుత్వం కట్టుబడి ఉందని మంత్రి అవంతి శ్రీనివాసరావు తెలిపారు. ఏపీలో పర్యాటకం ఒక ముఖ్యమైన రంగమని పేర్కొన్నారు. పర్యాటక రంగం అభివృద్ధి కోసం తాము తీవ్రంగా కృషి చేస్తున్నామని అవంతి స్పష్టం చేశారు. క్యాసినోలకు ఏపీలో చాన్స్ లేదని క్లారిటీ ఇచ్చారు.

## ఎంఆర్ కాలేజీ ప్రభుత్వం స్వాధీనం చేసుకోవాలి

### పరి రక్షణ వేదికడిమాండ్ నిరసన దీక్షలు ప్రారంభం



**విజయనగరం, వార్తావళి, అక్టోబర్ 6:** ఎంతో పురాతన మైనబీ ఎంతో చరిత్ర కలిగినబీ ఎంతో మంది మహా మహుల్ని తయారు చేసిన ఎం. ఆర్ కళాశాలను ప్రైవేట్ కాలేజ్‌గా మార్చాలని మాన్సాస్ యాజమాన్యం ప్రతి పాదన చేసింది. దీని పరిశీలన నిమిత్తం ఆర్‌జేడికి ప్రభుత్వ విద్యా శాఖ కమీసానార్ పంపించారు. దీన్ని తక్షణమే వెనుకకి తీసుకుని.. ప్రైవేటీకరణ విరమిం చాలని పట్టణ పౌర సంక్షేమ సంఘం జిల్లా కార్యదర్శి మహారాజా కళాశాల పరిరక్షణ వేదిక చైర్మన్ రెడ్డి శంకరరావు. ఎస్. ఎఫ్. ఐ జిల్లా అధ్యక్షుడు పరిరక్షణ వేదిక కన్వనర్ వెంకటేష్. డిమాండ్ చేశారు. మహారాజా కళాశాల ను ప్రభుత్వం స్వాధీనం చేసుకోవాలని నిరసన దీక్షలు ప్రారంభం చేశారు. లేదంటే ప్రజా ఉద్యమం ద్వారాకచ్చితంగా అడ్డు కుంటామని అన్నారు. గౌరవ రాష్ట్ర మంత్రి శ్రీ బొత్స సత్యనారాయణ గారుకి సూటి ప్రశ్న.... అయ్య .. మన్సాస్ ట్రస్ట్ చైర్మన్ ను మార్చ గలిగిన మీ ప్రభుత్వానికి.... కాలేజీనీ ప్రభుత్వం స్వాధీనం చేసుకోవడం పెద్ద కష్టంకాదు.. కావున 4000 మంది విద్యార్థులు..250 మంది అధ్యాపక.. అధ్యపకేతర సిబ్బంది భవిష్యత్‌ను దృష్టిలోపెట్టుకిని మహారాజా కళాశాలను ప్రభుత్వం స్వాధీనం చేసుకోవాలని కోరారు. గతంలో విశాఖ జిల్లా మహిళా కళాశాలను ప్రభుత్వం స్వాధీనం చేసుకున్న చరిత్ర వున్నదని గుర్తు చేశారు. అలాగే మహారాజా కళాశాల భవనాలుకి కోట్ల రూపాయలు యూ. జి. సి గ్రాంట్స్‌తో కట్టిన వే నన్నది గుర్తించు కోవాలన్నారు. ఈ కార్య క్రమమంలో ఎస్. ఎఫ్ ఐ జిల్లా నాయకులు శింగ్, హర్ష, హరీష్, చినబాబు, అరవింద్, పావని.లు పట్టణ పౌర సంక్షేమ సంఘం నాయకులు అస్లాము. సన్ని బాబులు పాల్గొన్నారు.



దెంకాడ మండలం చింతల వలస గ్రామ సచివాలయాన్ని సందర్శించి సిబ్బంది హాజరు, ఇ- సర్వీస్ రిక్వెస్ట్ పరిష్కారం జరుగుతున్న తీరుపై ఆరా తీసిన జిల్లా కలెక్టర్ డా ఎం.హరిజవహర్ లాల్, ఐ.ఏ.ఎస్., ప్రజల నుండి అందే ఇ- రిక్వెస్ట్‌లను నిర్ణీత గడువులోగా పరిష్కరించాలని ఆదేశం
**– వార్తావళి, జియ్యమ్మవలస**




దెంకాడ మండలం చింతలవలసలో వై.ఎస్. ఆర్. ఆరోగ్యశ్రీ పథకంలో హెల్త్ కార్డ్ మంజూరు కోసం దరఖాస్తు చేసుకున్న గిరిబాబు అనే వ్యక్తికి ఫోన్ చేసి గ్రామ సచివాలయానికి పిలిచి అతనికి మంజూరైన హెల్త్ కార్డ్ అందజేసిన జిల్లా కలెక్టర్ డా ఎం. హరిజవహర్ లాల్, ఐ.ఏ.ఎస్.
**– వార్తావళి, జియ్యమ్మవలస**

## జిల్లా పరిషత్‌లో ప్రైవేట్ ఆసుపత్రి యాజమాన్యాలతో సమావేశం



**శ్రీకాకుళం, వార్తావళి, అక్టోబర్ 6:** ప్రైవేట్ ఆసుపత్రి యాజమాన్యం కరోనా వ్యాధిగ్రస్థులు వద్ద అధిక ఫీజులు వసూలు చేస్తున్నట్లు ఆరోపణలు వస్తున్నాయని, ప్రభుత్వ విధి విధానాలు అనుసరించి మాత్రమే ఫీజులు వసూలు చేయాలని జాయింట్ కలెక్టర్ డాక్టర్ కె.శ్రీనివాసులు అన్నారు. ఏ హాస్పిటల్ ఎంత వసూలు చేస్తున్నారో వాటి వివరాలు కొంత మేర ఉన్నాయని పేర్కొంటూ ఇకముందు ప్రభుత్వ విధి విధానాలను అనుసరించి వైద్యం చెయ్యాలని ఏమైనా ఇబ్బందులుంటే సరి చేస్తానని చెప్పారు. ఈ సమావేశంలో యూనిక్ హాస్పిటల్ ప్రతినిధి డాక్టర్ చింతాడ భాస్కరరావు మాట్లాడుతూ కొన్నిసార్లు కోవిడ్ వ్యాధిగ్రస్తులు జాయిన్ అయినపుడు ఎంత ఖర్చు అయినా పర్వలేదు ,ఏ టెస్టులు చేసినా పర్వలేదు అని జాయిన్ అయ్యి బిల్లు చెల్లింపు సమయంలో రకరకాలుగా ఇబ్బందులకు గురి చేస్తున్నారని, వివిధ వర్గాల జోక్యం కూడా జరుగుతుందని, మేము వీటన్నిటి వలన ఇబ్బందులు పడుతున్నామని ప్రైవేట్ ఆసుపత్రుల యాజమాన్యం తరపున అన్నారు. ఈ సమావేశంలో డి ఎం హెచ్ ఓ చంద్రానాయక్, ఆడిషనల్ డి ఎం హెచ్ ఓ బగాది జగన్నాథ రావు, డాక్టర్ కొయ్యాన అప్పారావు, ప్రైవేట్ ఆసుపత్రి సిబ్బంది పాల్గొన్నారు.

## రూ .150 స్కానింగ్, రూ. 50కే ఎంఆర్ఐ...



ఢిల్లీలోని గురుద్వారా బంగ్లా సాహిబ్ పేద రోగులకు ఊరట కల్పించనుంది. దేశంలోనే అతి చౌక డయాగ్నొస్టిక్ సెంటర్‌ను అందుబాటులోకి తీసుకురానుంది. తక్కువ ఖర్చుతో స్కానింగ్, ఎంఆర్ఐ లాంటి సదుపాయాలను కల్పించనుంది. అలాగే కిడ్నీ రోగులకోసం త్వరలోనే ఒక డయాలసిస్ కేంద్రాన్ని ఏర్పాటు చేయడానికి సన్నాహాలు చేస్తోంది. ఈ ఏడాది డిసెంబరు మాసంనుంచి తక్కువ ఖర్చుకే ఎంఆర్ఐ, స్కానింగ్ లాంటి సదుపాయాలను కల్పించనున్నామని మేదాంతా చైర్మన్, గురుహరికిషన్, రిలయన్స్ ఫౌండేషన్ ఆసుపత్రికి చెందిన డాక్టర్ అరవిందర్ సింగ్ సోనీ వెల్లడించారు. అల్ట్రాసౌండ్ లేదా ఎక్స్‌రే కోసం 150 రూపాయలు, ఎంఆర్ఐ కేవలం 50 రూపాయలు మాత్రమే వసూలు చేయనున్నామని తెలిపారు. తద్వారా అల్పాదాయ ఆదాయ వర్గాల ప్రజలకు సహాయపడాలని నిర్ణయించామన్నారు.

## ధింసా ఆడిన ఎమ్మెల్యే



**పాడేరు, వార్తావళి, అక్టోబర్ 6:** ఏపీ వ్యాప్తంగా 2 లక్షల బోర్లు ఉచితంగా వేయించాలని నిర్ణయించిన జగన్ ప్రభుత్వం వైఎస్సార్ జలకళను ప్రారంభించింది. ఇందులో భాగంగా బోరు తవ్వే వాహనాలు ఇప్పటికే ఆయా ప్రాంతాలకు చేరుకున్నాయి. ఇక విశాఖ జిల్లా పాడేరు ఏజెన్సీలోని డి.గొందూరు గ్రామంలో వైఎస్సార్ జలకళ వాహనాన్ని స్థానిక ఎమ్మెల్యే కొట్టగుల్లి భాగ్యలక్ష్మి సోమవారం ప్రారంభించారు. బోరు వేయాడానికి నిర్దేశించిన స్థలంలో పూజ చేసి, కొబ్బరి కాయ కొట్టిన అనంతరం ఆమె వాహనాన్ని ప్రారంభించారు. వైఎస్సార్ జలకళ వాహనాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే భాగ్యలక్ష్మి స్థానిక గిరిజన మహిళలతో కలిసి సరదాగా ధింసా ఆడుతూ గడిపారు. ఇక సన్నకారు రైతులకు కేవలం బోరు వేయడమే మోటార్ కూడా మంజూరు చేస్తామని ఎమ్మెల్యే గ్రామస్తులకు వివరించారు. బోరు వేయడం వల్ల ముఖ్యంగా మెట్ట ప్రాంతాల్లో నీటి కొరత నుంచి రైతులు బయట పడే అవకాశాలు ఉంటాయని ఆమె ఆశాభావం వ్యక్తం చేసారు. జగన్ ముఖ్యమంత్రి పదవి చేపట్టాక గత ఇరవై ఏళ్లలో ఎప్పుడూ లేని విధంగా రిజర్వాయర్లు నీటితో నిండాయని అన్నారు.

## పరస్పర సహకారానికి ఒప్పందం

**పరవాడ, వార్తావళి, అక్టోబర్ 6:** విపత్తుల సమయంలో ఒక సంస్థకు మరో సంస్థ సహాయం చేసుకునే విధంగా సింహాద్రి ఎన్టీపీసీ, విశాఖ స్టీలుప్లాంట్ (ఆర్ఐఎన్ఎల్), హిందుజా పవర్‌ప్లాంట్ సంస్థల మధ్య పరస్పర సహకార ఒప్పందం జరిగిందని ఎన్టీపీసీ పీఆర్వో మల్లయ్య తెలిపారు. జాయింట్ చీఫ్ ఇన్‌స్పెక్టర్ (ఫ్యాక్టరీస్) శివశంకర్‌రెడ్డి ఆధ్వర్యంలో సోమవారం మూడు సంస్థలు ఒప్పందం చేసుకున్నాయన్నారు. ఏ సంస్థకు విపత్తు వచ్చినా... మిగతా సంస్థల ప్రతినిధులు ఎక్యూప్‌మెంట్ పరికరాలతో అక్కడికి చేరుకుని సహాయ కార్యక్రమాల్లో పాల్గొంటాయన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్ఐఎన్ఎల్ జీఎం కృష్ణయ్య, ఎన్టీపీసీ వోఅండ్ఎం జీఎం చౌక్సే, హిందుజా ఏజీఎం విష్ణుమూర్తి, ఎన్టీపీసీ ఏజీఎం సత్యనారాయణ పాల్గొన్నారు.



విజయనగరం జిల్లా ఎస్పీ శ్రీమతి బి. రాజకుమారి, ఐపీఎస్ ఆదేశాలతో అక్టోబరు 6న పార్వతీపురం పట్టణంలోని మసీదులో సీసీ కెమెరాలను ఏర్పాటు చేసిన పార్వతీపురం పట్టణ పోలీసులు.
**– వార్తావళి, విజయనగరం**

## విరబూసిన బ్రహ్మ కమలాలు



**కాకినాడ, వార్తావళి, అక్టోబర్ 6:** తూర్పుగోదావరి జిల్లా కాకినాడలో బ్రహ్మ కమలం పుష్పాలు విరబూసాయి. డైయిరీ ఫారమ్ సెంటర్‌కు చెందిన పెంకే రవికుమార్ నివాసంలో ఉన్న బ్రహ్మ కమలం మొక్కకు ఒకే సమయంలో 38 పుష్పాలు విచ్చుకున్నాయి. శ్వేత వర్ణ పుష్పాలను చూసేందుకు స్థానికులు తరలివచ్చారు. ఒకేసారి 38 పుష్పాలు పూయడంపై ఇంటి యజమాని కూడా ఆశ్చర్యం వ్యక్తం చేస్తున్నారు. ఇంత పెద్ద సంఖ్యలో బ్రహ్మ కమలాలు పూస్తాయని అనుకోలేదన్నారు. కొంతమంది స్థానికులు అక్కడ ప్రత్యేక పూజలు చేశారు.

## ధనికులపై అధికంగా పన్నులు విధించి పేదల కోసం ఖర్చు చేయాలి



ధనికులపై అధికంగా పన్నులు విధించి, అవసరమైన నిధుల సేకరించి భారత ప్రభుత్వం పేదల కోసం ఖర్చు చేయాలని అమెరికా ఆర్థికవేత్త, నోబెల్ విజేత జోసెఫ్ స్టింగ్లిజ్ సూచించారు. కరోనా వైరస్‌ను కట్టిడిచేసి, ఈ మహమ్మారి బారినపడ్డ బలహీనవర్గాలను ఆదుకునేందుకు ఖర్చు విషయంలో వెనుకాడరాదని అన్నారు. కోల్‌కతాలో ది ఫెడరేషన్ ఆఫ్ ఇండియన్ ఛాంబర్స్ ఆఫ్ కామర్స్ అండ్ ఇండస్ట్రీ(ఫిక్కీ) ఏర్పాటు చేసిన ఒక కార్యక్రమంలో స్టింగ్లిజ్ పాల్గొని ప్రసంగించారు. దేశంలో అధిక వ్యయమయ్యే రంగాలకు తగిన రీతిలో ఖర్చు చేయాలని అన్నారు.

### బొగ్గు గనుల కుంభకోణంలో కేంద్ర మాజీ మంత్రి సహా మరో ముగ్గురు దోషులుగా నిర్ధారణ



బొగ్గు గనుల కేటాయింపుల కుంభకోణంలో కేంద్ర మాజీ మంత్రి సహా మరో ముగ్గుర్ని ఢిల్లీ కోర్టు దోషులుగా నిర్ధారించింది. వాజ్‌పేయి నేతృత్వంలోని ఎన్డీయే ప్రభుత్వంలో కేంద్ర బొగ్గు శాఖ మాజీ మంత్రి దిలీప్ రే అక్రమాలకు పాల్పడినట్టు న్యాయస్థానం గుర్తించింది. ఝార?ండ్ బొగ్గు గనుల కేటాయింపుల్లో అవకతవకలకు జరిగినట్టు ప్రత్యేక న్యాయస్థానం తేల్చింది. నాటి కేంద్ర మంత్రి దిలీప్ రే, సీనియర్ అధికారులు ప్రదీప్ కుమార్ బెనర్జీ, నిత్యానంద గౌతమ్, క్యాస్ట్రన్ టెక్నాలజీ, ఆ సంస్థ డైరెక్టర్ మహేంద్ర కుమార్ అగర్వాల్‌ను న్యాయమూర్తి భారత్ పరాశర్ దోషులుగా పేర్కొన్నారు.ఈ కేసులో దోషలకు అక్టోబరు 14న శిక్షలు ఖరారుచేయనున్నట్టు న్యాయస్థానం వెల్లడించింది. అక్టోబరు 14న శిక్ష ఖరారుపై ఇరు వర్గాల వాదనలు వింటామని స్పష్టం చేసింది.

## సివిల్ సప్లై హమాలీల సమస్యలను పరిష్కరించాలి

### సిపిఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు, జిల్లా ప్రధాన కార్యదర్శి పి కామేశ్వరరావు



**పార్వతీపురం, వార్తావళి, అక్టోబర్ 6:** సివిల్ సప్లై హమాలీల సమస్యలను పరిష్కరించాలని సిపిఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు, ఆంధ్రప్రదేశ్ సివిల్ సప్లై హమాలీల యూని యన్ జిల్లా ప్రధాన కార్యదర్శి పి కామేశ్వరరావు అన్నారు మంగళవారం స్థానిక అమర్ భవన్లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఎన్నో ఏళ్లుగా సివిల్ సప్లై హమాలీగా పనిచేస్తున్న వీరికి ప్రభుత్వం ఏ విధమైన సహాయ సహకారాలు అందించే లేదన్నారు కొరోనా సమయంలో వారి జీవితాలను సైతం ఫణంగా పెట్టి విశేష సేవలందించిన వీరికి ప్రభుత్వం నుండి గుర్తింపు లేకపోవడం అన్యాయమన్నారు జనవరి నెల నుండి పెంచవలసిన కూలీ రేట్లను ఎరియర్స్ తో సహా వెంటనే చెల్లించాలన్నారు ఎన్నో ఏళ్లుగా పనిచేస్తున్న వీరికి ఉద్యోగ భద్రత కల్పించాలన్నారు ఇప్పటికే పలు నిరసన కార్యక్రమాలు చేపట్టినప్పటికీ ప్రభుత్వం స్పందించక పోవడం ఘోరం అన్నారు వీటికి నిరసనగా ఈ నెల 8 నుండి 12 వరకు రాష్ట్ర వ్యాప్త పిలుపుమేరకు అన్ని జిల్లాల లో ఉన్న అన్ని పాయింట్ల వద్ద జరిగే సమ్మె కార్యక్రమంలో కార్మికులంతా పాల్గొనాల న్నారు ఈ కార్యక్రమంలో అధ్యక్షులు ఎం నరసింహులు, ప్రసాద్, గోవింద్, వెంకట్రావు, బాబ్జి, టీ గోవింద్, కే వెంకట స్వామి, ఫకీర్ తదితర కార్మికులు పాల్గొన్నారు.

# సంపాదకీయం

## డిజిటల్ రంగం

వాస్తవాధీన రేఖ(ఎల్ఏసీ) వద్ద ఇంకా కవ్వింపు చర్యలు ఆపని చైనాపై మరోసారి మన దేశం నిషేధాస్త్రం ప్రయోగించింది. రెండు నెలలక్రితం 59 యాప్‌లు, జూలై నెలాఖరున 47 యాప్‌లు నిషేధించిన కేంద్ర ప్రభుత్వం తాజాగా బుధవారం ఆ దేశానికే చెందిన మరో 118 యాప్‌లను నిషేధిస్తున్నట్టు ప్రకటించింది. గతంలోలాగే ఈసారి కూడా కేంద్రం అవి చైనాకు చెందినవన్న కారణంతో చర్య తీసుకున్నట్టు చెప్పలేదు. మన పౌరుల వ్యక్తిగత గోప్యతకూ, డేటా భద్రతకూ, దేశ సార్వభౌమత్వానికి ఇవి ముప్పు కలిగిస్తున్నాయని తెలిపింది. ఈమధ్య 'మన్ కీ బాత్' కార్యక్రమంలో మాట్లాడిన ప్రధాని నరేంద్ర మోదీ దేశీయ ఆట బొమ్మల తయారీతోపాటు వీడియో గేమ్‌ల ప్రస్తావన కూడా చేశారు. వర్తమానంలో డిజిటల్ మార్కెట్ వ్యవస్థ కీలకమైనది. యాప్‌ల రూపకల్పనలో ప్రపంచంలోనే అందరికన్నా ముందున్న చైనాకు అది మరింత ముఖ్యం. చైనాలో పౌరులు ఏది చూడొచ్చు...ఏది చూడకూడదన్న నియంత్రణలుంటాయి. మనకు ఆ సమస్య లేదు. జనాభా కూడా అధికం కనుక వినియోగదారుకు ప్రయోజనం కలిగించే...లేదా కావలసినంత కాలక్షేపాన్నిచ్చే యాప్ వచ్చిందంటే డౌన్‌లోడ్‌లు కట్టలు తెంచుకుంటాయి. ఆ సంఖ్య వందలు వేలుగా...వేలు లక్షలుగా...లక్షలు కోట్లుగా మారడానికి ఎంతో కాలం పట్టదు. ఆ రకంగా యాప్ యాజమాన్యాలకు ఏటా వేల కోట్ల ఆదాయం వచ్చిపడుతుంటుంది. చైనా యాప్‌లలో చాలా భాగం ఇలాంటి ఆర్జనలో ఆరితేరాయి. మనతో యధావిధిగా వాణిజ్యం సాగిస్తూనే, మరోపక్క ఎల్ఏసీ వద్ద మనల్ని చికాకు పెట్టొచ్చని భావిస్తున్న చైనాకు ఈ యాప్‌ల నిషేధంతో కాస్తయినా షాక్ ఇవ్వొచ్చన్న ఉద్దేశం మన ప్రభుత్వానికి వుంది. అలాగే డిజిటల్ రంగంలో సూపర్ పవర్‌గా ఎదగాలని బలంగా వాంఛిస్తున్న చైనాకు చెక్ పెట్టడానికి ఇది తోడ్పడుతుందని ఆ రంగంలోని నిపుణుల భావన. అలాగే వేరే దేశాలు సైతం ఇదే బాట పడితే తమ ప్రభుత్వ విధానాల వల్ల అంతర్జాతీయంగా ఒంటరి అవుతున్నామన్న అభిప్రాయం అక్కడి టెక్ కంపెనీల్లో, నిపుణుల్లో ఏర్పడుతుంది. ఇవన్నీ ఎల్ఏసీ వద్ద బుద్ధిగా మసులుకోవడానికి చైనాను ఎంతవరకూ పురిగొల్పుతాయో చెప్పలేం. మన దేశంలో సెల్‌ఫోన్‌లు, వాటిలో వినియోగించే డేటా చవగ్గా లభ్యం కావడం మొదలైన దగ్గరనుంచీ ఈ యాప్‌లపై అందరికీ మోజు పెరిగింది. కనుకనే నిషేధం విధిస్తారన్న కథనాలు వచ్చినప్పటినుంచి అందరూ కంగారుపడ్డారు. లోగడ నిషేధించిన యాప్‌లలో టిక్‌టాక్ వుండటమే చాలామందిని బాధించింది. ఎందుకంటే అది పల్లెలు, పట్టణాలన్న వ్యత్యాసం లేకుండా...అన్ని వయసులవారినీ ఆకట్టుకుంది. ఆడ మగ తేడా లేకుండా అందరికందరూ తమ తమ ప్రతిభాపాటవాలను ప్రదర్శించడానికి దాన్నొక వేదికగా ఎంచుకున్నారు. ఎవరి ఆసరా లేకుండా, డబ్బుతో పనిలేకుండా జనంలో పాపులర్ అయ్యారు. మారుమూల ప్రాంతాల్లో అక్షరాస్యత అంతంతమాత్రంగావున్న అతి సాధారణ పౌరులు సైతం లక్షలాదిమంది అభిమానుల్ని సంపాదించుకోగలిగారు. పర్యవసానంగా వారి ఆదాయం ఊహకందని స్థాయికి చేరుకుంది. తాజా జాబితాలోవున్న పబ్‌జీ యాప్ అలాంటిదే. దానికున్న జనాదరణ చాలా ఎక్కువ. ఆ యాప్‌కు ప్రపంచవ్యాప్తంగావున్న వీరాభిమానుల్లో 24 శాతంమంది మనవాళ్లేనని, పెద్ద మార్కెట్‌వున్న దేశం కూడా మనదేనని గణాంకాలు చెబుతున్నాయి. ఈ యాప్‌ను రూపొందించింది దక్షిణ కొరియాకు చెందినవారైనా...దీనికి సంబంధించిన మొబైల్ యాప్‌ను చైనా సంస్థ టెన్‌సెంట్ అభివృద్ధి చేసింది. వేర్వేరు ప్రాంతాల్లో వుండే వందమంది వరకూ ఒక గేమ్‌లో భాగస్వాములుగా మారి ఆడేందుకు పబ్‌జీ అవకాశమిస్తుంది. నిజానికి ఇది చైనాకు చెందిందా, మరో దేశానికి చెందిందా అన్న మీమాంసతో సంబంధం లేకుండా వేలాదిమంది ఈ యాప్‌ను నిషేధించాలని చాన్నాళ్లుగా ప్రభుత్వాలను కోరుతున్నారు. కొందరైతే న్యాయస్థానాలను ఆశ్రయించారు. ఎందుకంటే ఈ గేమ్‌లో పిల్లలు భాగస్వాములై సమయం వృథా చేసుకోవడమే కాదు...అందులో పూర్తిగా తలమునకలై ప్రాణాలు కోల్పోయారు. తెలిసీ తెలియక లక్షలాది రూపాయలు పోగొట్టుకున్నవారు అనేకమంది. నిరుడు ప్రధాని నరేంద్ర మోదీ 'పరీక్షా పే చర్చ' పేరిట విద్యార్థులతో, తల్లిదండ్రులతో సమావేశం నిర్వహించినప్పుడు ఒక బాలుడి తల్లి పబ్‌జీ యాప్‌వల్ల చదువులు నాశనమవుతున్నాయని ఫిర్యాదు కూడా చేశారు. ఇప్పుడు పబ్‌జీ నిషేధించి కేంద్రం మంచిపని చేసింది. అయితే పిల్లలపై మానసికంగా దుష్ప్రభావం చూపే, వారి విలువైన సమయాన్ని వృథా చేసే యాప్‌లు దేశీయమైనవి అయినా అనుమతించకూడదు. ఆ విషయంలో కేంద్రం జాగ్రత్తలు తీసుకోవాలి.

# అక్టోబర్ 7 తెలుగు భాషా శాస్త్రవేత్త జోగి సోమయాజి జననం

**1708 : సిక్కుల పదవ, చివరి గురువు, గురు గోవింద సింగ్ మరణం (జ.1666).**

**1737 : 40 అడుగుల ఎత్తున లేచిన సముద్ర కెరటాలు బెంగాలును ముంచెత్తగా, దాదాపు 3 లక్షల మంది మరణించారు.**

**1914 : గజల్ గాయని బేగం అక్తర్ జననం (మ.1974).**

**1900 : తెలుగు భాషా శాస్త్రవేత్త, కవి, కులపతి గంటి జోగి సోమయాజి జననం (మ.1987).**

**1919 : నవజీవన్ పత్రికను మహాత్మా గాంధీ ప్రారంభించాడు.**

**1940 : ప్రముఖ సంస్కృతాంధ్ర పండితుడు, కవి, రచయిత కూచి నరసింహం మరణం (జ.1866).**


**1950 : కలకత్తా లో మిషనరీస్ ఆఫ్ చారిటి, మదర్ తెరెసాచే ప్రారంభం.**

**1979 : భారతదేశంకు చెందిన మోడల్ మరియు నటి యుక్తా ముఖీ జననం.(చిత్రంలో**



గంటి జోగి సోమయాజి (అక్టోబర్ 11, 1900 - 1987) ప్రముఖ తెలుగు భాషా శాస్త్రవేత్త, కవి, కులపతి, కళాప్రపూర్ణ, ఈయన విశాఖపట్నం జిల్లా లోని అనకాపల్లిలో అక్టోబరు 7, 1900 సంవత్సరంలో జన్మించాడు. వీరి తల్లిదండ్రులు సూరమ్మ, అప్పల నరసింహంగార్లు. ఈయన ప్రాథమిక, ఉన్నత పాఠశాల విద్యను విజయనగరంలో పూర్తి చేసారు. ఇంటర్ కాకినాడ పిఠాపురం రాజా కళాశాలలో చదివారు. విజయనగరం మహారాజా కళాశాలలో రసాయన శాస్త్రంలో బీఎస్సీ డిగ్రీ (1917-19) పూర్తి చేసారు. తన 21వ సంవత్సరంలోనే ఆదోని ఉన్నత పాఠశాలలో రసాయన శాస్త్ర ఉపాధ్యాయునిగా ఉద్యోగాన్ని చేపట్టారు. ఆదోనిలో ఏడేళ్ళకు పైగా ఉద్యోగం చేసారు. ఈ సమయంలోనే తన పినతండ్రి గంటి సూర్యనారాయణ శాస్త్రి వద్ద సంస్కృతం అభ్యసించారు. సంస్కృతం, కన్నడ భాషలలో విద్వాన్ పట్టాను సాధించారు. ఇంతే కాక ఈయన ఆంగ్లం, తెలుగు, తమిళం, కన్నడం, మలయాళం, మొదలయిన భాషలలో నిష్ణాతులు. ఆంధ్ర విశ్వకళా పరిషత్ మాజీ వైస్ ఛాన్సలర్ ఎ.ఎల్.నారాయణ గారి శిష్యరికంలో ఎల్.టి. డిగ్రీని రాజమండ్రిలో సంపాదించారు. ఆదోనిలో ఉద్యోగానంతరం మద్రాస్ విశ్వవిద్యాలయం నుండి ఎం.ఎ సంస్కృతం (1928) పూర్తి చేసారు. తరువాత చెన్నైలోని పచ్చయప్ప కళాశాలలో సంస్కృతోపన్యాసకుడుగా మూడు సంవత్సరాలు పనిచేసాడు. ఈ సమయంలోనే రామస్వామి ముదలియారు, లక్ష్మణ ముదలియారు, సర్వేపల్లి రాధాకృష్ణయ్య మొదలగు వారితో పరిచయం ఏర్పడింది. రాధాకృష్ణయ్య అప్పట్లో ఆంధ్ర విశ్వకళాపరిషత్తుకు వైస్ ఛాన్సలర్ గా వ్యవహరిస్తూ ఉన్నారు. గంటి జోగి సోమయాజి ప్రతిభా పాటవాన్ని రాధాకృష్ణ గుర్తించి తెలుగు శాఖలో లెక్చరర్ గా 1933లో అవకాశం ఇచ్చారు. గంటి 1944లో రీడర్ అయ్యారు. 1950లో ప్రొఫెసర్ పదవీ బాధ్యతలు చేపట్టారు. 1963లో ఈయన పదవీ విరమణ చేసారు. ఆంధ్రవిశ్వకళాపరిషత్తులో ఎన్నో కొత్త విషయాలు నేర్చుకున్నారు. ద్రావిడ భాషలపై తులనాత్మక వివేచన చేసారు. ఈ సందర్భంలోనే తెలుగు శాఖలో బి.ఎ. ఆనర్స్ కోర్సును ప్రవేశపెట్టారు. అంతేకాక బి.ఏ డిగ్రీలో తెలుగును ఒక కోర్సుగా ప్రవేశపెట్టారు. తరువాత ఎం.ఏ. తెలుగు కోర్సును ప్రవేశపెట్టారు. ఈ కోర్సులలో గంటి తెలుగు, సంస్కృతం భాషా సాహిత్యాల్ని బోధించేవారు. తెలుగు శాఖలో ముప్పై సంవత్సరాలు పనిచేసి తెలుగు భాషకి ఎనలేని సేవను అందించారు. వీరు చేసిన సేవలకు గానూ, ఆంధ్రవిశ్వకళాఅరిషత్తు 1963లో వీరికి కళాప్రపూర్ణ బిరుదునిచ్చి సత్కరించింది. భాషా శాస్త్ర చతురానన అనే బిరుదు కూడా వీరికి ఉంది.

# విష్ణుశర్మ



అనగనగా ఓ రాజు. ఆ రాజు పేరు సుదర్శనుడు. అతనికి చెప్పుకోలేని కష్టం వచ్చి పడింది. అదే మిటంటే... నలుగురు కొడుకులున్నారతనికి. ఆ కొడుకులికి ఆటలంటే ఇష్టం. పాటలంటే ఇష్టం. చదువంటేనే ఇష్టం లేదు. బాగా చదువుకుని, శాస్త్రాలని ఒంటబట్టించుకుంటేనే కదా, గొప్పవారూ, రేపటి రాజులవుతారు. కాని చదువంటేనే ఇష్టం లేదు వాళ్ళకి. అలా అని శుద్ధ మొద్దులా అంటే కాదు, బుద్ధిమంతులే! రాజుగారు ఈ బాధలోనే కొలువు తీరారు. పండితులతోనూ, విద్వాంసులతోనూ రకరకాల చర్చలు చేశారు. ఆ సందర్భంలో ఓ పండితుడు ఇలా అన్నాడు."మనిషి డబ్బుతోనూ, అధికారం తోనూ, యవ్వనంతోనూ, అవివేకంతోనూ జాగ్రత్తగా ఉండాలి. లేని పక్షంలో ఈ నాలుగింట దేనితోనయినా చెడిపోయే ప్రమాదం ఉంది. కలగలిసి నాలుగూ ఉన్న వాడూ ఇట్టే చెడిపోతాడు. అందుకనే మనిషన్నవాడు బాగా చదువుకోవాలి. చదువుకుంటే తెలివితేటలూ. వివేకజ్ఞానం అలవడి, చెడిపోకుండా ఉంటాడు. మనిషికి విద్య కన్నులాంటిది. ఆ కన్ను లేకపోతే కష్టం. బతుకంతా చీకటే"పండితుని మాటలతో రాజు బాధ రెట్టింపయింది. కొలువు చాలిస్తున్నామని చెప్పి, చరచరా అంతఃపురానికి వెళ్ళిపోయాడు. రాజు, కొలువుని ఇలా మధ్యలో ముగించిన సందర్భాలు లేవు. ఉత్సాహంగా కొలువు తీరే రాజు, ఇటీవల నిరుత్సాహంగా కొలువు తీరడం, ఏదో బాధలో ఉన్నట్టుగా కనిపించడం పండితుల్నీ, విద్వాంసుల్నే కాదు, మంత్రి రాజదత్తుణ్ణి కూడా కలచి వేసింది.పిల్లల అరుపులూ కేకలూ వినవస్తోంటే అంతఃపురం కిటికీలో నుండి కిందకి చూశాడు రాజు. ఉద్యానవనంలో తన నలుగురు కొడుకులూ అల్లరిగా ఆడుకోవడం కనిపించింది. కన్నీళ్ళొచ్చాయతనికి. ఎంచక్కా చదువుకున్నవారు పిల్లలు కాని, వీళ్ళేం పిల్లలు? వీళ్ళ వల్ల తల్లిదండ్రుకు పేరు ప్రఖ్యాతులు రావు సరికదా, దుఃఖం ముంచు కొస్తుంది. తళుకు బెళుకు రాళ్ళు తట్టెడు ఉండడం కన్నా, ఒక్క రత్నం చాలంటారు. అలాగే కౌరవ సంతా నంలా వందమంది మూరు?లు కొడుకులుగా ఉండే కంటే ఒక్కడు... ఒక్కడంటే ఒక్కడు గుణవంతుడు, ధర్మరాజు లాంటి వాడు ఉంటే చాలనుకున్నాడు రాజు. దేనికయినా ప్రాప్తం ఉండాలి. గుణవంతులూ, విద్యావంతులూ అయిన పిల్లలుండాలంటే గతజన్మలో ఎంతో పుణ్యం చేసుకుని ఉండాలనుకున్నాడు. అంతలోనే కళ్ళు తుడుచుకుని, దీర్ఘంగా ఆలోచించసాగాడు.-కథలు ముగించాడు దమనకుడు. సమాధానం కోసం సంజీవకుణ్ణి చూశాడు. బాధపడి లాభం లేదు. పరిష్కారమార్గాన్ని కనుక్కోవాలను కున్నాడు. మంచి గురువుల దగ్గర చదివిస్తే పిల్లలెందుకు చదవరు? చదవనని వారనలేదే! చదివించడం లేదు కాబట్టే వారాడుతున్నారు. తప్పు తనదే! గారాబం చేసి, అప్పుడే పిల్లలకు చదువులెందుకనుకుంటూ నిర్లక్ష్యం చేసి, ఇప్పుడు బాధపడడంలో అర్థం లేదనుకున్నాడు. పిల్లలకు చదువు చెప్పించడం తల్లిదండ్రుల బాధ్యత. సరయిన గురువు దగ్గర వారిని చదివించాలి. చదివించకపోవడం నేరం కూడా అనుకున్నాడు. పుట్టుకతోనే ఎవరూ పండితులు కారు. విద్వాంసులు అంతకన్నా కారు. బాగా చదువుకుని పండితులవుతారు. తర్వాత్తర్వాత విద్వాంసులుగా కీర్తి ప్రతిష్ఠలు ఆర్జిస్తారు. ప్రయత్నించాలి. ప్రయత్నిస్తేనే ఏదయినా ఫలిస్తుందనుకున్నాడు. వూరికే దిగులుపడి ప్రయోజనం లేదు. అడవికి రాజయినా సింహం వేటాడే ఆకలి తీర్చుకుంటుంది. రాజునని నోరు తెరచి కూర్చుంటే పనిమాలా ఏ జంతువూ వచ్చి నోట్లో పడద నుకున్నాడు. పిల్లలకి త్వరలోనే మంచి గురువుని వెదకాలనుకున్నాడు. మర్నాడు కొలువు తీరాడు రాజు. ఉత్సాహంగా కనిపించాడు. అతనలా ఉత్సాహంగా కనిపించడంతో పండితులకీ, విద్వాంసులకీ సంతోషమనిపించింది. అందరికీ నమస్కరించాడు రాజు. ఇలా అడిగాడు."ఆటలలో మునిగి తేలుతూ చదువన్నదే పట్టించుకోని నా పిల్లలకి, రేపటితరం రాజులకి నీతిశాస్త్రాన్ని బోధించాలి. వారిని నన్ను మించేలా తీర్చిదిద్దాలి. అలా తీర్చిదిద్దే సమర్థత కలవారు మీలో ఉన్నారా?"ఉన్నారని చెప్పేందుకు ఎవరికీ ధైర్యం చాలలేదు. రాజు భయపడసాగాడు. అంతలో ఓ పండితుడు లేచి నిల్చున్నాడు. అతని పేరు విష్ణుశర్మ. "రాకుమారులకు నీతిశాస్త్రాన్ని నేను బోధిస్తాను మహారాజా" అన్నాడతను. ఆనందంగా చూశాడు రాజు."కొంగకు మాటలు నేర్పడం కష్టంకాని, చిలుకకు మాటలు నేర్పడం కష్టం కాదు మహారాజా! రాకుమారులు చిలుకలవంటివారు.

# చిత్రకూటానికి భరతుని పయనం

(నిన్నటి తరువాయి)



ఆమె కుతంత్రాన్ని ఆ నోటా ఈ నోటా విన్నాడు. శిక్షించేందుకు అవ కాశం ఎప్పుడు దొరుకుతుందా? అని చూస్తున్నాడు. దొరికిందిప్పుడు. కళ్ళెర్రజేశాడు శత్రుఘ్నుడు. ఒక్క ఉదుటున లేచి నిల్చున్నాడు. మంధర జుత్తు పట్టుకున్నాడు. పైకెత్తి గట్టిగా దాని డొక్కలో ఒక్క తన్ను తన్నాడు."అమ్మో" అంది మంధర. చావుకేక పెట్టింది. ఆ కేకకి కైకా, పరిచారికలూ పరిగెత్తుకుని అటుగా వచ్చారు. వారు చూస్తూండగానే మంధరను నేల మీద గోనెసంచిని లాక్కుపోతున్నట్టుగా లాక్కునిపోయి, బలంగా గోడకేసి విసిరాడు శత్రుఘ్నుడు. గోడకి కొట్టుకుని వెల్లకిలా కిందపడింది మంధర. వారించే సాహసం చేయలేకపోయారెవరూ. "అమ్మా కైకా! రక్షించే, లేకపోతే నన్ను ఈ శత్రుఘ్నుడు చంపేస్తాడే." కైక దగ్గరకు దొర్లుకుంటూ వెళ్ళింది మంధర. ఆమె కాళ్ళు పట్టుకుంది. మంధరను లేవదీయబోయింది కైక. ఆ అవకాశాన్ని ఆమెకు ఇవ్వలేదు శత్రుఘ్నుడు. మంధరను వెనక్కి గుంజుకున్నాడు. బరబరా ఈడ్చుకుంటూ పోసాగాడు. ఆ ఈడ్వడంలో మంధర ధరించిన నగలన్నీ చెల్లాచెదురయ్యాయి. దగ్గరగా వచ్చి పడిన మంధర నగలను ముట్టుకుంటే మహాపాపం అన్నట్టుగా వాటిని కాళ్ళతో దూరంగా నెట్టేశారు పరిచారికులు. కౌసల్యను శరణు వేడితే, ఈ గొడవ చల్లబడుతుందనుకున్నది కైక. ఆమె మందిరం వైపు పరుగుదీయబోయింది. ద్వారపాలకులు తలుపులు మూసేశారు. "తలుపులు తెరవండి, నేను కైకను చెబుతున్నాను, తలుపులు తెరవండి." గోల చేసింది కైక. తలుపులు గట్టిగా బాదింది. అయినా తలుపులు తెరుచుకోలేదు. భరతుడు జరుగుతున్నదంతా గమనిస్తున్నాడు. గమనిస్తూ గమనించనట్టుగా ఉన్నాడు. నేలన పడి ఉన్న మంధర చేతికర్ర అందుకున్నాడు శత్రుఘ్నుడు. దానితో మంధరను చావగొట్ట సాగాడు. "అమ్మో! నాయనో! రక్షించండోయ్! దండం పెడతాను, రక్షించండోయ్" అంటూ మంధర గొంతు చించుకుంటుంటే... సాహసించి, శత్రుఘ్నుని అడ్డుకోబోయింది కైక. ఆ కోపంలో పిన్ని అని కూడ చూడలేదు శత్రుఘ్నుడు. ఆమెను కొట్టేందుకు కూడా కర్రెత్తాడు. కాపాడుకునేందుకు పరుగుదీసింది కైక. భరతుని వెనుక దాగింది."చూశావా నాయనా! నీ తమ్ముడు నన్ను కూడా కొట్టడానికి వస్తున్నాడు." అంది కైక. అప్పుడు కల్పించుకున్నాడు భరతుడు. వెళ్ళి, శత్రుఘ్నుని చేతిలోని కర్రను లాక్కున్నాడు."దీన్ని...ఈ పాపాత్మురాలిని వదలకూడదన్నయ్యా, చంపితేనేగాని నా కసి తీరదు." అని మంధరని పిడిగుద్దులతో బాధిస్తున్న శత్రుఘ్నుణ్ణి వారించాడు భరతుడు."అన్ని ప్రాణుల్లోనూ స్త్రీలు చంపరానివారయ్యా, వదిలేయ్! ఈ మంధరనే కాదు, అటు నా తల్లి కైకన్నా నాకు కనికరం లేదు, కాకపోతే వీళ్ళను చంపితే అన్న రాముడు ఎక్కడనన్ను అసహ్యించుకుంటాడోనని ఆగుతున్నాను. నా మాట విను, వదిలేయ్."మంధరని చూసి "ఛీ" అన్నాడు శత్రుఘ్నుడు."మా అన్న భరతుడు చెప్పబట్టి బతికావు. లేదంటే నీ అంతు చూసేవాణ్ణి." అన్నాడు. కసిదీరా కాలితో తన్ని శాంతించాడు.రాత్రి అయింది. కైకను సమీపించింది మంధర. గాయాలకు లేపనాలూ, తైలాలూ రాసుకున్నట్టుగా ఉంది. భరించలేని వాసన వేస్తోందది. కైకగాక మరెవరైనా అయితే మంధరను దగ్గరకు రానిచ్చేవారు కాదు. దూరంగా తొలగి పొమ్మని కేకలేసేవారు. లేదంటే వారే మంధరకి దూరంగా తొలగిపోయేవారు."అమ్మా కైకా" బోరుమంది మంధర. ఆమె పాదాలను చుట్టేసింది."జరిగిన దాంట్లో నా స్వార్థం ఇసుమంతైనా ఉందా చెప్పు? లేదు కదా! అంతా మీ మేలుకోసమే చేశాను. దానికి ఇదా ప్రతిఫలం?" కైక ఒడిలో తలపెట్టుకుంది మంధర. కన్నీరు కార్చింది. 'ఊరుకోవే! ఊరుకో." ఓదార్చింది కైక. ఆమె కన్నీరుని తన చీరె కొంగుతో తుడిచింది."భరతుడు అడ్డుకోపోతే అంతే సంగతులు. శత్రుఘ్నుని చేతిలో ఈ పాటికి చచ్చిపోయేదాన్ని." అంది మంధర."కాబోయే రాజమాతనని కూడా చూడకుండా నన్ను కూడా కొట్టడానికి వచ్చాడు శత్రుఘ్నుడు. వాడి సంగతి ఇప్పుడు కాదు, ముందు భరతుడు రాజవనీ, తర్వాత చూద్దాం." అంది కైక."వాణ్ణి... ఆ శత్రుఘ్నుణ్ణి కత్తికి ఓ కండగా నరికితే గాని, నా మనసు శాంతించదు తల్లీ." అంది మంధర."కాలం కలసి రానీ! రేపు సభలో మంత్రి సామంతులూ, పురోహితులూ చెబితే భరతుడు కాదంటాడా? రాజుని కాను పొమ్మంటాడా? పొమ్మంటే వారు ఊరుకుంటారా? భరతుడు రాజవనీ... శత్రుఘ్నుని భరతం నేను పడతాను." అంది కైక."నా తల్లి నా అమ్మే! ఆ మాట మీద నిలబడు." అంది కైక. ప్రయాస మీద నిలబడి, కైక తలను ముద్దుపెట్టుకుంది.తెల్లారింది. ఆ నాటికి దశరథుడు మరణించి పద్నాలుగు రోజులైంది. రాజ్యకర్తలు భరతుణ్ణి సమీపించారు. అభిషేక సంభారాలన్నీ చూపించారతనికి. అభ్యర్థించారిలా. "రాకుమారా! లక్ష్మణుని సహా శ్రీరాముణ్ణి అడవులకు పంపి, నీ తండ్రి తనువు చాలించాడు. అదృష్టం బాగుంది. రాజ్యం ఆరాజకమైనా ఇంత వరకూ ఏ సమస్యలూ లేకుండా సజావుగా సాగింది. ఇక మీదట కూడా ఇలాగే సాగాలంటే నువ్వు తప్పనిసరిగా రాజువి కావాలి. దయచేసి, ఆలస్యం చెయ్యకు. అతిగా ఆలోచించకు. త్వరగా ఈ రాజ్యాన్ని స్వీకరించి, మమ్మల్ని పాలించు."ఆ మాటలకు సమాధా నంగా చేతులు జోడించి వారికి నమస్కరించాడు భరతుడు. తర్వాత అభిషేకసంభారాలకి ప్రదక్షిణ నమస్కారం చేసి ఇలా అన్నాడు. "పూజ్యులారా! మా వంశంలో జేష్ఠుడే రాజ్యాన్ని పాలిస్తాడు. ఈ సనాతనధర్మం మీకు తెలియనిది కాదు.

(మిగతా రేపటి సంచికలో)

# నిమ్మతో ఎన్నిలాభాలో..!

నిమ్మకాయ. సిట్రస్ జాతికి చెందిన ఈ నిమ్మకాయతో మానవాళికి ఎన్నో ప్రయోజనాలున్నాయి. ఆరోగ్యాన్ని కాపాడటంతోపాటు, అందాన్ని ఇనుమడింపజేసే లక్షణాలు కూడా నిమ్మలో ఉన్నాయి. సీజనల్ రోగాలు ధరిచేరకుండా శరీరంలో రోగనిరోధక శక్తిని పెంచుతుంది. ఎండకాలంలో ఒంట్లో వేడిని తగ్గించడానికి తోడ్పడుతుంది. ఇలా చెప్పుకుంటూ పోతే లెక్కలేనన్ని ప్రయోజనాలు నిమ్మతో ఉన్నాయి. మరి ఆ ప్రయోజనాలేంటో తెలుసుకుందామా..!

నిమ్మతో ప్రయోజనాలు

నిమ్మరసం యాంటీసెప్టిక్‌గా పనిచేస్తుంది.

నిమ్మలో కావాల్సినంత సి విటమిన్ లభిస్తుంది.

తరచూ నిమ్మరసం తీసుకునే వారిలో వయసు పెరుగుతున్నా చర్మం అంత త్వరగా ముడుతలు పడదు. దీంతో వృద్ధాప్య చాయలు త్వరగా దరిచేరవు.

ప్రతిరోజు ఉదయం, సాయంత్రం కొంచెం గోరువెచ్చని నీళ్లలో నిమ్మరసం కలుపుకుని తాగితే మానసిక ఒత్తిడి తగ్గి, నూతన ఉత్సాహం వస్తుంది.

పంటినొప్పిని తగ్గించడంలో నిమ్మరసం తోడ్పడుతుంది. చిగుళ్లలోంచి రక్తం వచ్చేవారు తరచూ



నిమ్మరసం తీసుకోవడం వల్ల ప్రయోజనం ఉంటుంది.

మన కాలేయంలో పేరుకున్న విష పదార్థాలను తొలగించి, శుద్ధి చేయడంలో నిమ్మకాయ నిమ్మరసం మంచి ఉపకారిగా పనిచేస్తుంది.

వేసవిలో నిమ్మరసం తాగితే అలసట నుంచి త్వరగా ఉపశమనం లభిస్తుంది. స్థూల కాయం ఉన్నవారు ప్రతిరోజు ఉదయం గోరువెచ్చని నీళ్లలో నిమ్మరసం కలుపుకుని తాగితే ప్రయోజనం ఉంటుంది.

నిమ్మలోని సిట్రిక్ యాసిడ్ కిడ్నీలో ఏర్పడే రాళ్లను కరిగించడంలో తోడ్పడుతుంది.

# పెద్దలు పదిలంగా

60 ఏళ్లు పైబడిన పెద్దలకు కరోనా ముప్పు ఎక్కువ. కాబట్టి మధుమేహం, అధిక రక్తపోటు లాంటి సమస్యలు కలిగి ఉండే పెద్దలు ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలి.

**చేతుల పరిశుభ్రత:** చేతులు పరిశుభ్రంగా ఉంచుకుంటే కరోనా సోకే అవకాశాలు తగ్గుతాయి. ఇందుకోసం ఆంగ్ల పదం 'సుమన్' (సీధా, ఉల్టా, మధ్యమ్, అంగూఠా, నాఖున్)ను పద్ధతిని పాటించాలంటున్నారు వైద్యులు. చేతులు శుభ్రం చేసుకునేటప్పుడు ఈ అక్షర క్రమాన్ని అనుసరించాలి. 'సుమన్'లో తొలి ఆంగ్ల అక్షరం 'ఎస్'తో మొదలయ్యే 'సీధా'కు అర్థం.. సక్రమంగా. 'యు' అక్షరంతో 'ఉల్టా'కు అర్థం... తిరగదిప్పి, తర్వాత 'ఎమ్' అక్షరంతో మధ్యమ్ అర్థం మధ్యలో, అంగూఠా అంటే బొటనవేలు, నాఖున్ అంటే గోళ్లు. ఇలా 'సుమన్'... అంటే, చేతిలోని అన్ని ప్రదేశాలనూ సక్రమంగా శుభ్రం చేసుకోవాలని అర్థం. ఉపరితలాల శుభ్రత: నోరు, కళ్లు, ముక్కు ద్వారా వైరస్ శరీరంలోకి చేరుతుంది. కాబట్టి గాలిలోకి దుమ్ము లేచేలా వస్తువులు, వాటి ఉపరితలాలను శుభ్రం చేయకూడదు. ఇందుకోసం తడిపి, పిండిన వస్త్రాన్ని ఉపయోగించాలి.



వ్యాయామం: ఇంట్లోనే యోగా, ధ్యానం, ప్రాణాయామం మొదలైన వ్యాయామాలు చేయాలి.

**మనసు ఉల్లాసంగా:** సామాజిక మాధ్యమాల్లో, టివిలో వచ్చే విషాద వార్తలకు దూరంగా, మనవళ్లు, మనవరాళ్లతో కబుర్లు చెప్పడం, ఆటల్లో పాలుపంచుకోవడం చేయాలి. ఇలాంటి ఉల్లాసవంతమైన వాతావరణం మనసును హుషారుగా ఉంచుతుంది.

**ఆ.వెలి .**
**శిల్పి యింటి పేరు సింహాద్రి యనగను,**
**అప్పన యన శిల్పి యసలు పేరు,**
**దేవదేవ నామ దివ్య విభవ కీర్తి,**
**శ్రీ వరాహనార సింహ సామి.**



– మల్లాది సోమేశ్వర శర్మ,
9603995769


ఈ ప్రపంచములో పవిత్రమైన వస్తువు ఒక్కటే..! అదే భగవంతుడు.

-రామకృష్ణ పరమహంస

మంచిమాట

మొదట పట్టించుకోరు. ఆ తర్వాత చూసి నవ్వుతారు. ఆపై యుద్ధానికి దిగుతారు. అంతిమంగా మీరే విజయం సాధిస్తారు

ఈ ప్రపంచం మనిషి అవసరాలని తీర్చగలదు కానీ, కోర్కెలను ఎప్పటికీ తీర్చలేదు.




– మహాత్మా గాంధీ

# సూటేసి ఘాటు పెంచిన తెలుగందం!



టాలీవుడ్ ఇండస్ట్రీలో తెలుగు అమ్మాయిలు హీరోయిన్లుగా కనిపించడమే అరుదు.. అందులోను కొందరు మాత్రమే హీరోయిన్లుగా నెట్టుకొస్తున్నారు. ఒకవేళ హీరోయిన్లుగా మెరిసినా కొంతకాలం మాత్రమే.. మిగతా రాష్ట్రాల నుండి వస్తున్న హీరోయిన్లు తెలుగు ఇండస్ట్రీని యేళ్ళ తరబడి టాప్ పోసిషన్ లో ఊపేస్తున్నారు. అదే విధంగా తెలుగులో టాప్ యాక్టర్ అవుతుంది అనుకున్న తెలుగమ్మాయిలలో ఒకరు తేజస్వి మడివాడ. ఇతర బాషా హీరోయిన్లంత కాకపోయినా తెలుగు ప్రేక్షకులకు కావాల్సినంత గ్లామర్ గుప్పించడానికి అమ్మడు సిద్ధంగానే ఉంది. సినీ యాక్టర్ గా కంటే బిగ్ బాస్ రియాలిటీ షోలో కాంట్రవర్సీ బ్యూటీగా ఎక్కువ పేరును సంపాదించుకుంది. ఇక టాలీవుడ్ తెరపై 'సీతమ్మ వాకిట్లో సిరిమల్లె చెట్టు' సినిమాతో అడుగు పెట్టిన ఈ హైదరాబాదీ ముద్దుగుమ్మ.. వివాదాల దర్శకుడు రామ్ గోపాల్ వర్మ తీసిన 'ఐస్ క్రీమ్' సినిమాతో హీరోయిన్ గా మారి మంచి నటన కనబరిచింది. ఇప్పటి వరకు చాలా సినిమాలు చేసింది కానీ హీరోయిన్గా మాత్రం వర్మ 'ఐస్ క్రీమ్' వరకే పరిమితం అయింది. ఇప్పటికి అదే ఆమె కెరీర్లో సోలో హీరోయిన్ గా పాపులర్ ఫిల్మ్. ఇక అమ్మడికి కాంట్రావర్సీలలో నిలవడం కూడా సరదానే అనిపిస్తుంది. బిగ్ బాస్ సీజన్ 2లో కంటెస్టెంట్ అవకాశం రాగానే టీవీ ప్రేక్షకుల అందరికి తేజస్వి బాగా దగ్గరైంది. బిగ్ బాస్ షోలో గొడవలతో పాటు వయ్యారాలు ఒలకబోసి ఫ్యాన్ ఫాలోయింగ్ పెంచుకుంది. ఇక బిగ్ బాస్ షో నుండి ఎప్పుడైతే బయటికి వచ్చిందో అప్పటి నుండి అమ్మడికి సినిమా ఆఫర్లు కరువయ్యాయి. అవకాశాలు వస్తాయో రావో కానీ సోషల్ మీడియాలో మాత్రం తెగ యాక్టీవ్ గా ఉంటోంది. వేడి పుట్టించే ఫోటోషూట్లతో తనలోని సోయగాలన్నీ బయటపెడుతూ.. ఇన్స్టాగ్రామ్ షేక్ చేస్తోంది. బ్రౌన్ కలర్ సూట్లో కూర్చున్న పోజు ఒకటి తాజాగా పోస్ట్ చేసింది. అంతే ఆ సూట్ లో కాస్త అమ్మడు లోదుస్తులు వేసుకోకుండా.. ఎద అందాలను ప్రదర్శనకు నిలిపింది. ఆ భంగిమలో తేజస్వి ఎద సంపద చూసి.. కుర్రకారు పిచ్చెక్కిపోతున్నారు. బాబోయ్ ఈమె హీరోయిన్ గా కంటే ఇన్స్టాగ్రామ్ బ్యూటీగానే సెగలు పుట్టిస్తుందని నెటిజన్లు కామెంట్స్ చేస్తున్నారు.

# నక్క తోక తొక్కిన నభా..



నభా నటేష్.. ప్రస్తుతం తెలుగులో సూపర్ క్రేజ్ ఉన్న హీరోయిన్లలో ఒకరు. 'నన్ను దోచుకుం దువటే' సినిమాతో తెలుగువారిని పలకరించిన నభా.. పూరి జగన్నాథ్, రామ్ కలయికలో వచ్చిన 'ఇస్మార్ట్ శంకర్'లో చాందిని పాత్రలో నటించి యూత్‌లో యమ క్రేజ్ తెచ్చుకుంది. ఆ సినిమాలో రామ్ స్పీడ్‌కు ఎక్కడా తగ్గకుండా అదిరిపోయే నటనతో పాటు అందచందాలను ఆరబోస్తూ.. తెలంగాణ యాసలో అదరగొట్టింది ఈ కన్నడ భామ. ఆ సినిమా బ్లాక్ బస్టర్ హిట్ అవ్వడంతో తెలుగులో అదిరిపోయే ఆఫర్స్ అందుకుంటూ ముందుకు సాగుతోంది. అందులో భాగంగా నభా నటేష్ రవితేజ హీరోగా వచ్చిన డిస్కోరాజాలో నటించింది. ఈ భామ ప్రస్తుతం బెల్లంకొండ శ్రీనివాస్ హీరోగా సంతోశ్ శ్రీనివాస్ దర్శకత్వంలో రూపొందుతోన్న 'అల్లుడు అదుర్స్' సినిమాలో నటిస్తోంది. సుమంత్ మూవీ ప్రొడక్షన్స్ పతాకంపై సుబ్రహ్మణ్యం గొర్రెల ఈ చిత్రాన్ని నిర్మిస్తున్నాడు. ఈ సినిమాతో పాటు నభా 'సోలో బ్రతుకే సో బెటరు' లో కూడా నటిస్తోంది. అది అలా ఉంటే నభాకు తాజాగా జూనియర్ ఎన్టీఆర్ తో నటించే అద్భుత అవకాశం వచ్చినట్లు తెలుస్తోంది. త్రివిక్రమ్ శ్రీనివాస్, ఎన్టీఆర్ కాంబినేషన్ 30పేరుతో ఓ కొత్త చిత్రం తెరకెక్కనున్న సంగతి తెలిసిందే. ఈ చిత్రంలో సెకండ్ హీరోయిన్ కోసం నభాను ఎంపిక చేసినట్టు సమాచారం. అంతేకాదు ఈ సినిమాలో నభా తెలంగాణ అమ్మాయి పాత్రలో కనిపించనుందట. ఇక ఈ చిత్రానికి 'అయినను పోయి రావలె హస్తినకు' అనే టైటిల్ ను ఖరారు చేసినట్టు తెలుస్తోంది. ఈ సినిమా పూర్తిగా రాజకీయ నేపథ్యంలో తెరకెక్కనుంది. ఎన్టీఆర్ ఆర్ట్స్, హారికా అండ్ హాసినీ బ్యానర్స్ సంయుక్తంగా నిర్మించనున్నాయి.

# గోపీచంద్ సరసన రకుల్?




గోపీచంద్ కథానాయకుడిగా తేజ దర్శకత్వంలో ఓ చిత్రం తెరకెక్కనున్న సంగతి తెలిసిందే. 'అలిమేలుమంగ వేంకటరమణ' అనే టైటిల్‌ను ఇప్పటికే ఫిక్స్ చేశారు. ఇందులో కథానాయికగా ఎవరు నటించనున్నారనేది ఆసక్తికరంగా మారింది. ఆ పాత్ర కోసం ఇప్పటికే కాజల్, అనుష్క పేర్లు వినిపించాయి. ఇప్పుడు మంగ పాత్రకు రకుల్‌ను కూడా అడిగినట్లు సమాచారం. దీనిపై చిత్ర బృందం అధికారికంగా స్పందించాల్సి ఉంది. గోపీచంద్‌తో కలిసి అనుష్క 'లక్ష్యం', 'శౌర్యం' చిత్రాల్లో నటించింది. రకుల్ 'లౌక్యం'తో ఆడిపాడింది. అయితే, కాజల్ మాత్రం ఒక్క సినిమాకు కూడా గోపీచంద్‌తో కలిసి పనిచేయలేదు. గోపీచంద్ ప్రస్తుతం సంపత్ నంది దర్శకత్వంలో 'సీటీమార్'లో నటిస్తున్నారు. ఇప్పటికే 50 శాతం షూటింగ్ పూర్తయింది. కుటుంబ అనుబంధాలతో కూడిన క్రీడా నేపథ్యంగా ఈ చిత్రం తెరకెక్కుతోంది. ఇందులో కబడ్డీ కోచ్‌గా గోపీచంద్ కనిపించనున్నాడు. తమన్నా జ్వాలారెడ్డి అనే పాత్రలో నటిస్తోంది.

# మరోసారి థ్రిల్లర్ కథాంశంతో..




తమిళంలో పాటు తెలుగులో మంచి మార్కెట్ ఉన్న విశాల్.. తాజాగా 'చక్ర' అనే సినిమాతో వస్తున్నాడు. ఎం.ఎస్.ఆనందన్ దర్శకత్వంలో తెరకెక్కుతోన్న ఈ సినిమాలో విశాల్ సరసన శ్రద్ధా శ్రీనాథ్ కథానాయికగా నటిస్తోంది. రెజీనా మరో ముఖ్యపాత్రలో నటిస్తోంది. తాజాగా ఈ సినిమాకు సంబంధించిన గ్లింప్స్ ఆఫ్ ట్రైలర్‌ను విడుదల చేసారు చిత్ర యూనిట్. ఈ గ్లింప్స్ కూడా ఆకట్టుకునే తరహాలో ఉంది. 'చక్ర' సినిమాను కూడా విశాల్ గతంలో నటించిన 'అభిమన్యుడు' సినిమా తరహాలో సైబర్ క్రైమ్ నేపథ్యంలో తెరకెక్కించాడు. బ్యాంక్ రాబరీ, సైబర్ క్రైమ్ నేపథ్యంలో తెరకెక్కించాడు. మొత్తంగా ఇప్పటి వరకు కథ, కథనాలతో ఈ చిత్రం తెరకెక్కింది. మరోసారి విశాల్.. ఈ సినిమాలో పవర్‌ఫుల్ పోలీస్ ఆఫీసర్ పాత్రలో నటిస్తున్నట్టు తెలుస్తోంది. మొత్తంగా ఈ సినిమాతోనైనా హీరోగా విశాల్.. మరో సక్సెస్ అందుకుంటాడా లేదా అనేది చూడాలి.

# ఇది రవితేజ అభిమానుల సినిమా..



హీరోల అభిమానులు హీరోలుగా మారడం కొత్తేమీకాదు. గతంలో చిరంజీవి అభిమానులు, పవన్ కళ్యాణ్ అభిమానులు హీరోలుగా సినిమాలు వచ్చాయి. ఇప్పుడు రవితేజ అభిమాని హీరోగా సినిమా వస్తోంది. మాస్ మహారాజా రవితేజ వీరాభిమానిగా చెప్పుకుంటోన్న ఎం.ఎస్.వి.సాగర్ స్వీయ దర్శకత్వంలో నటిస్తూ నిర్మిస్తోన్న చిత్రం 'కొంటె కుర్రాడు'. ఎస్ఎం4 బ్యానర్‌లో సాగర్ ఈ సినిమాను నిర్మిస్తున్నారు. 'ఓ లోఫర్ గాడి ప్రేమ కథ' అనేది ఉపశీర్షిక. విలేజ్ బ్యాక్ డ్రాప్‌లో పునర్జన్మ నేపథ్యంలో ట్రయాంగిల్ మాస్ లవ్ ఎంటర్‌టైనర్‌గా ఈ చిత్రం తెరకెక్కుతోంది. అయితే, ఎస్ఎం4 బ్యానర్ లోగో, 'కొంటె కుర్రాడు' టైటిల్ పోస్టర్ లోగోని హైదరాబాద్‌లోని సంస్థ కార్యాలయంలో విడుదల చేశారు.

# 'సూపర్ మచ్చి' షూటింగ్ మొదలెట్టారు!



రామానాయుడు స్టూడియోస్‌లో ప్రారంభమైన కల్యాణ్ దేవ్ 'సూపర్ మచ్చి' చివరి షెడ్యూల్ కల్యాణ్ దేవ్ హీరోగా నటిస్తోన్న చిత్రం 'సూపర్ మచ్చి'. పులి వాసు దర్శకత్వం వహిస్తోన్న ఈ చిత్రాన్ని రిజ్వాన్ ఎంటర్‌టైన్మెంట్ బ్యానర్ పై రిజ్వాన్, ఖుషి సంయుక్తంగా నిర్మిస్తున్నారు. కరోనా మహమ్మారి వ్యాప్తి నిరోధంలో భాగంగా విధించిన లాక్‌డౌన్‌ను ఎత్తివేశాక ఈ సినిమా షూటింగ్ రామానాయుడు స్టూడియోస్‌లో పునఃప్రారంభమైంది. హీరో హీరోయిన్లు కల్యాణ్‌దేవ్, రచితా రామ్‌తో పాటు ఒక కీలక పాత్ర చేస్తున్న అజయ్‌పై కొన్ని ప్రధాన సన్నివేశాలు చిత్రీకరిస్తున్నారు. ప్రభుత్వ నియమ నిబంధనలను అనుసరించి, అన్ని జాగ్రత్తలూ తీసుకుంటూ షూటింగ్ జరుపుతున్నారు. ఈ షెడ్యూల్‌తో సినిమా మొత్తం పూర్తవుతుంది. మరోవైపు పోస్ట్ ప్రొడక్షన్ పనులను కూడా నిర్వహిస్తున్నామని చిత్ర బృందం తెలిపింది. మ్యూజిక్ సెన్సేషన్ తమన్ స్వరాలు కూర్చిన ఐదు పాటలు 'సూపర్ మచ్చి' సినిమాకు ఎస్సెట్ కానున్నాయి. నిర్మాతలు మాట్లాడుతూ.. "తొలి సినిమా 'విజేత' తోనే నటనతో ఆకట్టుకున్న కల్యాణ్ దేవ్ 'సూపర్ మచ్చి'లో మరింత చక్కటి పర్ఫార్మెన్సుతో అలరిస్తారు. అటు మాస్ ఆడియెన్సుకీ, ఇటు ఫ్యామిలీ ఆడియెన్సుకీ ఆయన క్యారెక్టర్ కనెక్టవుతుంది. సినిమాకు కన్నడ హీరోయిన్ రచితా రామ్ ప్లస్సవుతుంది. తమన్ మ్యూజిక్ హైలైట్ అవుతుంది. ఇప్పటికి తీసిన పాటలు చాలా అందంగా వచ్చాయి. 'సూపర్ మచ్చి' టైటిల్ సాంగ్ బ్రహ్మాండంగా వచ్చింది. ఆడియో బ్లాక్ బస్టర్ అవుతుందనడంలో ఎలాంటి సందేహం లేదు. రిజ్వాన్ ఎంటర్టైన్మెంట్ బ్యానర్ కు ఈ సినిమాతో మంచి సక్సెస్ వస్తుంది. రాజేంద్రప్రసాద్, నరేష్ అందించే కామెడీ అమితంగా అలరిస్తుంది. హీరోకి సపోర్టింగ్ గా నరేష్ గారి క్యారెక్టర్ ఉంటుంది. వాళ్లిద్దరి మధ్య వచ్చే సన్నివేశాలు మంచి వినోదాన్ని అందిస్తాయి. అలాగే రాజేంద్రప్రసాద్, హీరో కాంబినేషన్ సీన్లు కూడా ఆకట్టుకుంటాయి. ఇది లవ్ స్టోరీ మిక్స్ చేసిన చక్కని ఫ్యామిలీ ఎంటర్‌టైనర్" అని చెప్పారు.

# క్రేజీ ఆఫర్ వద్దనుకున్న ముద్దుగుమ్మ



చెన్నై: 'పేట' సినిమాతో కోలీవుడ్‌కు పరిచయమైన బ్యూటీ మాళవికా మోహనన్. దీని తర్వాత ఆమె అగ్ర కథానాయకుడు విజయ్‌తో కలిసి 'మాస్టర్'లో నటించారు. ఈ భారీ ప్రాజెక్టుకు లోకేష్ కనగరాజ్ దర్శకత్వం వహించారు. లాక్‌డౌన్ కారణంగా సినిమా విడుదల తేదీ వాయిదా పడింది. ఇందులో నటించిన మాళవికకు యువతలో క్రేజ్ ఏర్పడింది. దీంతో కోలీవుడ్‌లోనే కాకుండా టాలీవుడ్ నుంచి కూడా అవకాశాలు వస్తున్నాయి. రవితేజ కథానాయకుడిగా నటిస్తున్న ఓ ప్రాజెక్టు కోసం నిర్మాతలు ఆమెను కలిసినట్లు సమాచారం. మంచి పారితోషికం ఇచ్చేందుకు కూడా నిర్మాతలు సిద్ధంగా ఉన్నట్లు తెలుస్తోంది. అయితే ఈ ఆఫర్‌ను మాళవిక వద్దనుకున్నట్లు టాక్. 'మాస్టర్' విడుదల తర్వాత కొత్త ప్రాజెక్టుల ఎంపికపై నిర్ణయం తీసుకోవాలని ఆమె భావిస్తున్నట్లు తెలిసింది. మాలీవుడ్ స్టార్ దుల్కర్ సల్మాన్ నటించిన 'పట్టం పోలె' సినిమాతో మళవిక కెరీర్ ఆరంభించారు. ఆపై పలు మలయాళ, కన్నడ చిత్రాలతో అలరించారు. బాలీవుడ్‌లో ఇషాన్ ఖత్తర్‌తో కలిసి 'బియాన్డ్ ది క్లౌడ్స్' కోసం పనిచేశారు. ఆమె నటించాల్సిన 'హీరో' సినిమా ఆగిపోయింది. విజయ్ దేవరకొండ ఇందులో కథానాయకుడిగా సంతకం చేశారు. కానీ కొన్ని కారణాల వల్ల ఈ చిత్రం ముందుకు సాగలేదు.

# పాయల్ రాజపుత్ రెడీగా ఉందంట..!



కరోనా లాక్‌డౌన్ ఆగిపోయిన షూటింగ్స్ ఒక్కొక్కటిగా మొదలవుతున్నాయి. అందుకే పాయల్ రాజపుత్ కూడా తన సినిమా షూటింగ్ కోసం మొన్నామధ్యన ఫుల్ సూట్‌లో ఎయిర్ పోర్ట్ లో దర్శనమిచ్చేసరికి పాయల్ కొత్త సినిమా షూటింగ్ కోసం ఫ్లైట్ ఎక్కేసింది అనుకుంటే.. కాదు.. నేనింకా షూటింగ్ లో జాయిన్ కాలేదు అంటుంది. తాజాగా సోషల్ మీడియా లైవ్ చాట్‌లోకొచ్చిన పాయల్ రాజపుత్... ఎంత త్వరగా వీలయితే అంత త్వరగా హైదరాబాద్‌కి ఎగిరిపోవాలని ఉందని చెబుతుంది. నటనంటే నాకు పిచ్చి అంటున్న పాయల్ రాజపుత్... నా జీవితంలో సినిమాల్లో నటించడం నా అదృష్టంగా భావిస్తా అని చెబుతుంది. మీ బెస్ట్ ఫ్రెండ్ ఎవరు అని ఓ అభిమాని అడగగానే.. అభిమానులే నా బెస్ట్ ఫ్రెండ్స్ అంటూ తెలివైన సమాధానం చెప్పిన పాయల్.. లేవగానే ఏ చేస్తుందో చెప్పుకొచ్చింది. నిద్ర నుండి లేవగానే లెమన్ వాటర్ తాగేస్తుందట. తర్వాత గార్లిక్ బట్టర్‌తో ఆలు పోరాట, పోహా లాగించేస్తా అని చెబుతుంది. కరోనా లాక్ డౌన్ టైం లో నా పేరెంట్స్ తో టైం స్పెండ్ చేశాను.. ఇది నా లైఫ్ లో మరువలేని సమయం అని చెబుతుంది పాయల్. ఈ లాక్ డౌన్ సమయంలో నన్ను నేను వెతుక్కున్నా.. అన్ని కలిసొస్తే వచ్చే నెలలోనే షూటింగ్స్ లో జాయిన్ అవుతా అని చెబుతుంది.

# రష్మికకు మరో బంపర్ ఆఫర్..!



ప్రస్తుతం టాలీవుడ్‌లో రష్మిక మందన్న టైం నడుస్తుంది. ఈ ఏడాది వరసగా రెండు పెద్ద హిట్స్ పడడంతో ఇప్పుడు హీరోలందరూ రష్మిక అయితే ఎలా ఉంటుంది అని ముచ్చటిస్తున్నారు. కానీ పాపకి హైట్ ప్రాబ్లెమ్. పవన్, ప్రభాస్ లాంటోళ్ళ పక్కన అమ్మడు అస్సలు సరిపోదు. అయితే అమ్మడుకి హైట్ లేకపోతేనేమి.. లక్ ఉంది. అందుకే వరస ఆఫర్స్ పడుతుంది. ప్రస్తుతం అల్లు అర్జున్ తో కలిసి ఏకంగా పాన్ ఇండియా మూవీ పుష్ప లో నటించబోతుంది. ఈ సినిమాలో కొత్తగా డి గ్లామర్ పాత్రలో నటిస్తుంది. దాని తర్వాత మాతృక కన్నడలో పొగరు సినిమాలో ధృవ సర్జతో కలిసి నటిస్తుంది. ఇక తాజాగా విజయ్ తో తమిళనాట కూడా అడుగుపెట్టబోతుందట. మాస్టర్ సినిమాలోనే స్టార్ హీరో విజయ్ సరసన నటించాల్సిన రష్మిక డేట్స్ కారణంగా ఆ సినిమా చెయ్యలేకపోయింది. కానీ విజయ్ తదుపరి చిత్రంలో రష్మికనే హీరోయిన్ అంటుంది కోలీవుడ్ మీడియా. మురుగదాస్ - విజయ్ కాంబోలో తెరకెక్కబో తున్న తుపాకీ సీక్వెల్ లో రష్మిక హీరోయిన్‌గా ఖాయమంటున్నారు. తుపాకీ సినిమాలో కాజల్ అగర్వాల్ హీరోయిన్ అయితే మళ్లీ సీక్వెల్ లోను కాజల్ నే కంటిన్యూ చేస్తున్నట్లుగా వార్తలొచ్చినా ఇప్పుడు కాజల్ ప్లేస్ లోకి కొత్తగా ఉంటుంది అని రష్మికాని ఎంపిక చేసినట్లుగా కోలీవుడ్ మీడియా కథనం.

# దేన్ని ఎలా డీల్ చేయాలో నేర్చుకుందట!



తెలుగు హీరోయిన్ అయినా... తెలుగులో అవకాశాలు లేక మలయాళం, తమిళ్ చిత్రాల్లో నటిస్తూ.. ఒక గుర్తింపు వచ్చాక మళ్లీ తెలుగులో బిజీ అయిన తెలుగందం రీతూ వర్మ.. ఇప్పుడు ఏకంగా తెలుగులో మూడు సినిమాలు చేస్తుంది. నాని, శర్వానంద్, నాగ శౌర్యలతో కలిసి నటిస్తుంది. పెళ్లి చూపులు సినిమాలో స్వీట్ క్యూట్ గా ఆకట్టుకున్న రీతూ వర్మ.. తర్వాత తెలుగులో బిజీ అవుతుంది అనుకుంటే.. ఇక్కడ సరైన కథలు దొరక్క పొరుగు భాషలకు పోయింది. తాజాగా స్టార్ హీరో దుల్కర్ సల్మాన్ తో కలిసి కనులు కనులను దోచాయంటే అంటూ.. ఓ భారీ హిట్ అందుకుంది. ఆ తర్వాత నాని టక్ జగదీశ్, శర్వానంద్ డ్యూయెల్ రోల్ చెయ్యబోయే సినిమాలోనూ, నాగ శౌర్య సినిమాలోనూ హీరోయిన్ గా అవకాశాలు అందిపుచ్చుకున్న రీతూ వర్మ కరోనా లాక్ డౌన్ ముందులో బాగానే అనిపించినా.. ఇప్పుడు మాత్రం షూటింగ్స్ ని మిస్ అవుతున్నా అంటుంది. నానితో టక్ జగదీశ్ చిత్రీకరణ సమయంలో కరోనా తో లాక్ డౌన్ వచ్చి షూటింగ్ కి బ్రేకులు పడ్డాయని చెబుతున్న రీతూ వర్మ.. షూటింగ్స్ కి అనుమతులు లభించినా.. తాను నటిస్తున్న నాలుగు సినిమాల నిర్మాణ సంస్థల నుండి షూటింగ్ లో పాల్గొనాలని కబురు రాలేదంటుంది. కరోనా తో టైం తీసుకుని షూటింగ్స్ ప్రారంభిస్తేనే బెటర్ అంటుంది రీతూ వర్మ. ఇక సినిమాల్లోకి వచ్చిన కొత్తల్లో ఏమి తెలిసేది కాదని, చిత్ర రంగానికి.. కుటుంబానికి ఎలాంటి సంబంధం లేదు కనక.. ఒంటరిగానే సినిమాల్లోకి వచ్చి సినిమా సినిమాకి ఎంతో నేర్చుకున్నా అని.. వచ్చిన కొత్తల్లో చాలా సున్నితంగా ఉండేదాన్ని అని.. ప్రతి విషయం హృదయం దాక వెళ్ళేది అని.. కానీ ఇప్పుడు ఏ విషయాన్ని ఎలా డీల్ చెయ్యాలో బాగా నేర్చుకున్నా అని చెబుతుంది. సినిమా పరిశ్రమ అనగానే దాన్ని ప్రత్యేకమైన కోణంలో చూస్తారు.

# తిరుపతి, నెల్లూరు, కర్నూలు, కడప




## 16నుంచి నవరాత్రి ఉత్సవాలు



**తిరుపతి, వార్తావళి, అక్టోబర్ 6:** శ్రీవారి కళ్యాణోత్సవ ఆన్‌లైన్ టికెట్ల కోటాపై టీటీడీ సీలింగ్ విధించింది. ఈ నెల 16వ తేదీ నుంచి నవరాత్రి ఉత్సవాలు కావడంతో కళ్యాణోత్సవ సేవను 10 రోజుల పాటు రద్దు చేసింది. తిరిగి 26వ తేదీ నుంచి కళ్యాణోత్సవ సేవా టిక్కెట్లు అందుబాటులోకి రానున్నాయి. కాగా, శ్రీవారి దర్శనం కోసం భక్తులు గత కొద్ది రోజులుగా నిత్యం వేల సంఖ్యలతో టిక్కెట్లు కొనుగోలు చేస్తున్నారు. అక్టోబర్ 3వ తేదీన రికార్డ్ స్థాయిలో 4,300 టిక్కెట్లను కొనుగోలు చేశారు. గత శని, ఆదివారాలలో కళ్యాణోత్సవ సేవా టిక్కెట్లపై 16వేల మంది భక్తులు శ్రీవారిని దర్శించుకున్నారు. దర్శనానికి వస్తున్న భక్తుల సంఖ్య పెరగడంతో ప్రస్తుతం రోజుకు 1000 కళ్యాణోత్సవ టిక్కెట్లను మాత్రమే టీటీడీ జారీ చేస్తోంది. అయితే ఈనెల 15వ తేదీ వరకు టిక్కెట్ల విక్రయాలు ఇప్పటికే పూర్తి అయ్యాయి.

## 17నుంచి దేవీ శరన్నవరాత్రి ఉత్సవాలు



**భద్రాచలం, వార్తావళి, అక్టోబర్ 6:** భద్రాచల శ్రీ సీతారామ చంద్రస్వామి వారి దేవస్థానంలో ఈనెల 17నుంచి దేవీ శరన్నవరాత్రి ఉత్సవాలను నిర్వహించనున్నారు. 17న అమ్మవారు ఆదిలక్ష్మి అలంకారంలో, 18న సంతాన లక్ష్మిగా, 19న గజలక్ష్మి అలంకారంలో, 20న ధనలక్ష్మిగా, 21న ధాన్యలక్ష్మిగా, 22న విజయలక్ష్మిగా, 23న ఐశ్వర్య లక్ష్మిగా, 24న వీరలక్ష్మిగా, 25న మహాలక్ష్మిగా, 26న నిజరూపాలంకారంలో దర్శనమివ్వనున్నారు. రాష్ట్రంలోని అన్ని ఆలయాల్లో అర్జిత సేవలు ప్రారంభమయ్యాయి. కరోనా ఆంక్షలకు అనుగూణంగా భక్తులుకు అనుమతి ఇస్తున్నారు. సామాజిక దూరం పాటించడంతోపాటు, మాస్కులు ధరించినవారికి దర్శనం కల్పిస్తున్నారు.

## అర్హత ఉన్న ప్రతి వ్యక్తికి జగన్ అన్న తోడు పధకాన్నీ ఇవ్వాలి: ఏపియం రమేష్



**మర్రిపూడి, వార్తావళి, అక్టోబర్ 6:** రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన "జగన్ అన్న "తోడు పథకాన్ని అర్హత కలిగిన ప్రతి ఒక్కరకు ఇవ్వాలిసిందేనని మండల మహిళా సమాఖ్య అసిస్టెంట్ ప్రాజెక్ట్ మేనేజర్ బెజ్జం రమేష్ అన్నారు. అదేవిధంగా ప్రతి సచివాలయంనకు "3"వైయస్ఆర్ చేయూత పథకం క్రింద కిరాణా దుకాణాలు పెట్టించాలని సిసిలు,, విఓఏలు కు పిలుపు నిచ్చారు, మండలంలోని చిరు వ్యాపారులకు వడ్డీ లేనిరుణం కావున 10,000 రుపాయలు లోపు చేసే ఏ వ్యాపారం అయినా బ్యాంకు నుండి పొందవచ్చు అని రమేష్ తెలిపారు. వైఎస్సార్ ఆసరా నిధులు విత్ డ్రాలు చేయుటకు ఏవరు సంతకం అవసరం లేదని... సంబంధిత గ్రూపు సభ్యులు తీర్మానం చేసుకోని బ్యాంకులో ఇస్తే ఆసరా నిధులు ఇస్తారని ఏపియం తెలియజేశారు.. పొదుపు చేస్తున్న ప్రతి మహిళకు బయోమెట్రిక్ చాలా అత్యంత అవసరం అని 5వతేది లోపు పూర్తి స్థాయిలో చేయాలని విఓఏలకు సిసిలకు తెలియజేశారు. బయోమెట్రిక్ ఒక వేళ చేయకపోతే కేంద్ర,, రాష్ట్ర ప్రభుత్వాలు ప్రవేశపెట్టిన ఏ సంక్షేమ పథకాలు అనర్హలు అవుతారు అని తప్పకుండా అందరూ చేయించుకోవాలని మహిళా సభ్యులుకు పిలుపు నిచ్చారు. గతంలో చేయబడిన పెళ్లిలకు వివరాలు అన్నీ ఇచ్చి ఉన్నట్లయితే దానికి సంబంధించిన నిధులు ప్రభుత్వం నుండి త్వరలో మంజూరు చేయడం జరుగుతుంది అని తెలిపారు.

## మండల పంచాయతీ నూతన కమిటీ అధ్యక్షుడిగా పి.శంకర్

**మర్రిపూడి, వార్తావళి, అక్టోబర్ 6:** మండల పరిషత్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన మండల పరిషత్ పరిపాలనా అధికారి అధ్యక్షత న నూతన కార్యవర్గాన్ని ఎన్నుకోవడం జరిగినది అని ఆయన తెలిపారు.



1. అధ్యక్షులు పి. శంకర్
2. ఉపాధ్యక్షులు బి వి. నాయుడు
3. ఉపాధ్యక్షులు వి. బాలకృష్ణ
4. ఉపాధ్యక్షులు జి. రజిని
5. ప్రధాన కార్యదర్శి ఏ. చెన్నయ్య
6. సహాయ కార్యదర్శి బి.శ్రీహరి
7. సహాయ కార్యదర్శి పి. సుబ్బులు
8. సహాయ కార్యదర్శి బి. సుబ్బాయమ్మ
9. కోశాధికారి ఎస్ కె.ఏ. అరిఫ్
10. సహాయ కోశాధికారి డి. హరికృష్ణ,

మిగిలివున్న కార్యదర్శిలు కార్యవర్గ సభ్యులు గా కొనసాగుతారని గౌరవాధ్యక్షులుగా మండల పరిపాలనా అధికారి కె యన్ ఎస్.రాంబాబు ఎన్నుకోవడం జరిగినది అని ఒక ప్రకటనలో తెలిపారు.

## నాలుగు రోజుల పాటు భారీ వర్షాలు



**అమరావతి, వార్తావళి, అక్టోబర్ 6:** ఆంధ్రప్రదేశ్‌లో రానున్న నాలుగు రోజుల పాటు భారీ వర్షాలు కురుస్తాయని అమరావతి వాతావరణ కేంద్రం హెచ్చరించింది. వాయువ్య బంగాళాఖాతం, ఒడిశా తీరంలో నెలకొన్న అల్పపీడనం స్థిరంగా ఉందని, దీనికి అనుబంధంగా దక్షిణ ఛత్తీస్ గఢ్ నుంచి ఉత్తర మహారాష్ట్ర వరకూ ఉపరితల ఆవర్తనం ఏర్పడి వుందని, దీని ప్రభావంతో ఇప్పటికే పలు ప్రాంతాల్లో వర్షాలు కురుస్తున్నాయని అధికారులు తెలిపారు. 9వ తేదీన మరో అల్పపీడనం ఏర్పడనుండటంతో, వచ్చే నాలుగు రోజులూ, ఉత్తరాంధ్ర, రాయలసీమ ప్రాంతాలతో పాటు తెలంగాణలోనూ వర్షాలు కురుస్తాయని వెల్లడించారు.



తాండవ చక్కెర కర్మాగారం పరిశీలించిన మంత్రి వర్గ ఉప సంఘం, కర్మాగారం పరిశీలించి అనంతరం కార్మికులు, రైతు లతో సమావేశం నిర్వహించి వారి నుండి కర్మాగారం నడిపించుటకు సూచనలు, సలహాలు స్వీకరించారు.
– వార్తావళి, తాండవ

## చిన్ననాటి మిత్రుని ఇబ్బందులు తెలుసుకొని సహాయం చేసిన మిత్రులు



**కోమరోలు, వార్తావళి, అక్టోబర్ 6:** మండలంలోని ప్రభుత్వ పాఠశాలలో 1989-90 సంవత్సరం 10వ తరగతి చదువుకొన్న విద్యార్థులు తమతోటి చదివిన మిత్రుడు కనిగిరి వెంకటేశ్వలు తాటిరెడ్డిపల్లి గ్రామంలో ప్రస్తుత కరోన లాక్ డౌన్ వల్ల మరియు తల్లి వయోభారం అనారోగ్యం వల్ల మంచానికే పరిమితం కావడంతో ఆర్థికంగా ఇబ్బందులు ఎదుర్కొంటున్న మిత్రుడిని, మిత్రుల ద్వారా తెలుసుకుని గుర్రం సుదీర్ బాబు చొరవతో 1990 10 క్లాస్ మిత్రులతో సామాజిక మాధ్యమంలొ ఒకరినొకరు తెలుసుకొని తమ మిత్రుడికి తమవంతు సహాయం చేయాలని వారికి రెండు కిలోల బియ్యం, నిత్యావసర వస్తువులు, పండ్లు మరియు ఏడు వేల ఆర్థిక సహాయన్ని దగ్గరలోని మిత్రులు కలసి ఇంటికి వెళ్లి మిత్రుడికి అందిచడం జరిగింది. ఈ సందర్భంగా చిన్ననాటి మిత్రులు మాట్లాడుతూ మిత్రుడు ఇబ్బందులలో ఉన్నాడని తెలుసుకొని సహాయం చేయడం జరిగిందని 1989-90 టెన్త్ క్లాస్ మిత్రులు అందరం రాబోవు కాలంలో కూడా సహాయ సహకారాలు అందిస్తామని తెలియజేసారు. ఈ కార్యక్రమంలో చిన్ననాటి మిత్రులు కామురి శ్రీనివాస రెడ్డి, బాగవన్నారాయణ, చంటి, రమణ, సుబ్రమణ్యం, కృష్ణ, మరియు గుర్రం సుదీర్ బాబు పాల్గున్నారు.

## మోదుకూరులో 4.9 కిలోల వెండి వస్తువులు చోరీ



**ఆలమూరు, వార్తావళి, అక్టోబర్ 6:** తూర్పు గోదావరి జిల్లా కొత్తపేట నియోజకవర్గం ఆలమూరు మండలం మోదుకూరులో 4.9కిలోల వెండి వస్తువులు చోరీ గురైనట్లు ఆలమూరు ఎస్సై ఎస్ శివప్రసాద్ తెలిపారు. ఆయన తెలిపిన వివరాలు ప్రకారం మోదుకూరు గ్రామానికి చెందిన యడ్లపల్లి రవీంద్రనాథ్ టాగూర్ రాజమహేంద్రవరంలోని ఓ నిర్మాణ సంస్థలో (కాంట్రాక్టర్) విధులు నిర్వహిస్తున్నాడని, 45 రోజుల క్రితం నుండి తన కుటుంబ సభ్యులతో రాజమహేంద్రవరంలో నివాసం ఉంటు న్నామని, ఆదివారం ఉదయం తన సోదరుడు ఇంటి తలుపులు తెరిచి ఉండటాన్ని గుర్తించి సమాచారాన్ని తనకు అందించారని రాజ మహేంద్రవరం నుండి హుటాహుటిన వచ్చి ఇంటిలోని బీరువా తెరిచి ఉండడాన్ని పరి శీలించగా బీరువాలో గల సుమారు 4.9 కిలోల వెండి వస్తువులు చోరీకి గురైనట్లు గుర్తించిన రవీంద్రనాథ్ టాగూర్ ఫిర్యాదు చేయటంతో అతను ఇచ్చిన ఫిర్యాదు మేరకు మోదుకూరులో గల సంఘటనా స్థలాన్ని పరిశీలించి కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై శివప్రసాద్ తెలిపారు.

## ఘనంగా అంతర్జాతీయ ఉపద్యాదినోత్సవం




**మండపేట, వార్తావళి, అక్టోబర్ 6:** మండపేట వాసవిక్లబ్, వనితక్లబ్ ఆధ్వర్యంలో సోమవారం అంతర్జాతీయ ఉపద్యాది నోత్సవం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఇంటర్నేషనల్ వైశ్యా ఫెడ పశురేషన్ అధ్యక్షులు కాళ్ళకూరి శ్రీ రామ నాగేశ్వరరావు(కేకే నాగబాబు) ముఖ్యఅతిధిగా పాల్గొన్నారు. మండపేట సంఘం కాలని ప్రాధమిక పాఠశాల లో జరిగిన కార్యక్రమంలో ఉపాధ్యాయులు చిట్టూరి వెంకట శ్రీధర్, బోణం సునీత, చింతపల్లి ప్రసాద్ లను ఘనంగా సత్కరించారు. మహాత్మాగాంధి మెమెంటో లను క్లబ్ సభ్యులు అందజేశారు. ఈ సందర్భంగా అధ్యక్షులు కాళ్ళకూరి నాగబాబు మాట్లాడుతూ డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణ భారతదేశ రాష్ట్రపతిగా ఉన్నప్పటికిని ఉపాధ్యాయ వృత్తి పట్ల అత్యున్నత గౌరవాన్ని ఇచ్చేవారన్నారు. సెప్టెంబర్ 5 భారతదేశ ఉపాధ్యాయ దినోత్సవం కాగా అక్టోబర్ 5వతేదీ ప్రపంచ ఉపాధ్యాయ దినోత్సవంగా జరుపుకుంటారని నాగబాబు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో అధ్యక్షులు నార్కెడిమిల్లి వెంకట సుబ్బారావు, బోనగిరి ఉమ, కాళ్ళకూరి విశాలాక్షి , పెరుమాళ్ళ మహాలక్ష్మి, చక్కా వెంకటేశ్వరరావు (షరాబు), బోడా వీర్రాజు తదితరులు పాల్గొన్నారు.

## ఎస్‌పి బాలసుబ్రహ్మణ్యంకు కేంద్ర ప్రభుత్వం భారత అత్యున్నత పురస్కారం



**మండపేట, వార్తావళి, అక్టోబర్ 6:** ప్రపంచంలో ఏ గాయకుడు సృష్టించలేని అరుదైన రికార్డులతో భారతదేశ ప్రతిష్ఠతను అంతర్జాతీయ స్థాయిలో ఇనుమడింపజేసిన దివంగత ఎస్ పి బాలసుబ్రహ్మణ్యంకు కేంద్ర ప్రభుత్వం భారత అత్యున్నత పురస్కారం భారత రత్న ఇవ్వాలని మండపేట బ్రాహ్మణ సంఘం ముఖ్య నాయకులు,సీనియర్ కాంగ్రెస్ నాయకులు శివకోటి శేష సుబ్రహ్మణ్యం పేర్కొన్నారు.గాన గంధర్వునికి తుది వీడ్కోలు కార్యక్రమం లో భాగంగా మండపేట బ్రాహ్మణ సేవాసంఘం ఆధ్వర్యంలో సోమవారం శ్రీ పండితారాధ్యుల బాల సుబ్రహ్మణ్యం సంస్మరణ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా పట్టణ బ్రాహ్మణ సేవా సంఘం ఆధ్వర్యంలో స్థానిక ధర్మగుండం చెరువు వద్ద గల మయూరి వృద్ధాశ్రమంలో అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా శివకోటి మాట్లాడుతూ దేశం లోని అన్ని భాషలలో తన గానంతో ప్రజల హృదయాల్లో ఆయన చిరస్థాయిగా నిలుస్తున్నారు. తమకు బాలు తో ఉన్న అనుబంధం ను గుర్తు చేశారు. ఓ అద్భుతమైన సంగీత రత్నాన్ని జాతి కోల్పోయిందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో బ్రాహ్మణ ప్రముఖులు కడియాల వెంకట్రామ్ ప్రసాద్, కేశరి విద్యాసాగర్, పి. బ్రహ్మీజీ, రాజేష్ తదితర్లు పాల్గొన్నారు. అనంతరం నిర్వహించిన సమావేశంలో సంగీత ప్రపంచానికి తలమానికమైన బాల సుబ్రహ్మణ్యం కు దేశ అత్యున్నత పురస్కరం భారత తర్న ఇవ్వాలని కేంద్ర ప్రభుత్వానికి విజ్ఞప్తి చేస్తూ సంఘం తీర్మానించింది.

## ప్రభుత్వ భూమి ఎవరి చేతుల్లో ఉన్నా స్వాధీన పంచుకుంటాం

**ఆలమూరు, వార్తావళి, అక్టోబర్ 6:** తూర్పు గోదావరి జిల్లా కొత్తపేట నియోజకవర్గం ఆలమూరు మండలం ప్రభుత్వ రెవెన్యూ భూములు, గ్రామ కంఠంలో గల ప్రభుత్వ భూములను ఎవరి చేతుల్లో ఉన్నా స్వాధీన పరుచుకుంటామని ఆలమూరు ఎగ్జిక్యూటివ్ మెజిస్ట్రేట్, తహసీల్దార్ లక్ష్మీపతి, ఎంపిడివో జెఎ జాన్సీ, ఆర్ఐ జానకి రాఘవ, హెచ్చరించారు. రాజమహేంద్రవరం సబ్ కలెక్టర్ అనుపమ అంజలి ఆదేశాల మేరకు మండలంలో గల పద్దెనిమిది గ్రామాల్లో ప్రభుత్వ భూములను గుర్తించి సర్వే చేసే కార్యక్రమాన్ని ఆదివారం నుండి యుద్ధ ప్రతిపత్తిపై చేపట్టారు.

## గొల్లపాలెం పంచాయితీలో గ్రామ సభ

### మనం మన పరిశుభ్రత కార్యక్రమం




**కాజులూరు, వార్తావళి, అక్టోబర్ 6:** కాజులూరు మండలం గొల్లపాలెం గ్రామంలో మనం మన పరిశుభ్రత కార్యక్రమం చేపట్టారు.ఈ కార్యక్రమంలో ముఖ్య అతిదులుగా సీనియర్ నాయకులు గుబ్బల ఏసురాజు,మార్కెటింగ్ వైస్ చైర్మన్ కాకతీయ రాజు పాల్గొన్నారు.ఈ కార్యక్రమంలో గుబ్బల ఏసురాజు మాట్లాడుతూ వాలంటీర్స్ ఉద్యోగులను,సచివాలయ ఉద్యోగును మన రాష్ట్రం లో ప్రవేశ పెట్టడం వలన పక్క రాష్ట్రాలు మన ఆంధ్రప్రదేశ్ ను చూసి తమ రాష్ట్రాలలో కూడా వాలంటీర్స్ ను పెట్టాలనే ఆలోచన కరారైందన విషయం తెలిసిందే అని,వాలంటీర్స్, పారిశుధ్య కార్మికులు,నర్సులు,ఆశ వర్కర్లు,ఈ కరోన మహమ్మారి నుండి రక్షించడానికి ప్రజలకు చేరువలో ఉండి ఎంతో సహాయపడుతున్నారని, మన ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డి ప్రవేశ పెట్టిన సంక్షేమ పథకాలు అమలు చేయడంలో మన మంత్రి వర్యులు చెల్లుబోయిన వేణుగోపాల కృష్ణ పర్యవేక్షణ లో అర్హులైన ప్రతి లబ్ధిదారులకు అందుతున్నాయో లేదో అని తనే స్వయంగా అడిగి తెలుసుసుకుంటున్నారని చెప్పారు. ఈ కార్యక్రమంలో పంచాయితీ సెక్రటరీ శంకరనారాయన, మహ్మద్ జహింగిర్, విఆర్వో ఈశ్వరరావు, మాజీ ఎంపిటిసి రమణమ్మ, ఎక్స్ సర్పంచ్ బాబురావు, వీరేశ్వరరావు, వీరభద్రరావు, సచివాలయ సిబ్బంది, వాలంటీర్లు, నర్సులు, ఆశ వర్కర్లు, పారిశుధ్య కార్మికులు, గ్రామ ప్రజలు, వైఎస్సార్ సిపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## కరోనా పరీక్షలు నిర్వహించడానికి బస్సు



**ఆలమూరు, వార్తావళి, అక్టోబర్ 6:** తూర్పు గోదావరి జిల్లా కొత్తపేట నియోజకవర్గం ఆలమూరు మండలం పెదపళ్ల ప్రాథమిక ఆరోగ్య వైద్య కేంద్రం (పి హెచ్ సి)వద్దకు మంగళవారం (06-10-2020 తేదీన) బస్సు వస్తుందని, ఉదయం 10-30 గం.నుండి కోవిడ్ టెస్ట్ లు చేయనున్నట్లు ఆలమూరు ఎంపీడీవో జెఎ జాన్సీ వెల్లడించారు. కోవిడ్ లక్షణాలు ఉన్న అనుమానితులు ఉదయం 9 గంటల నుండి తమ ఆధార్ కార్డుతో ముందుగా తమ పేర్లు నమోదు చేసుకొని ఈ అవకాశం సద్వినియోగం చేసుకోవలన్నారు.

## రహదారి నిర్మించి ప్రజలకు సౌకర్యం కలిగించాలి



**ఏలూరు, వార్తావళి, అక్టోబర్ 6:** కొమడవోలు గ్రామపంచాయతీ ఏరియాలో ఇల్లు లేని పేద వారికి 1985 సం.లో ఆనాటి ఎమ్మెల్యే మరడాని రంగారావు ఇండ్ల స్థలములు ఇవ్వగా, అది ప్రస్తుతము సాయినగర్ గా పిలవబడుతున్నది. అయితే ఆ ప్రాంతానికి వెళ్ళుటకు సరియైన రోడ్డుగాని, దారిగాని లేకపోవడంతో ఈనాటి వరకు ఆ ప్రాంతములో నివసించే వారికి చాలా ఇబ్బంది కరంగా ఉన్నదన్న విషయం ఆ ప్రాంతవాసులు ఏలూరు జనసేన పార్టీ అసెంబ్లీ నియోజకవర్గ ఇన్చార్జి రెడ్డి అప్పలనాయుడు దృష్టికి తేవడంతో అక్కడి ప్రజలతో కలిసి ప్రభుత్వానికి తన నిరసనను తెలియజేశారు. 35 సంవత్సరాలుగా ఎటువంటి సౌకర్యాలు లేని ఆ ప్రాంతంలో కొందరు మాత్రం అతి ప్రయత్నం మీద అక్కడ ఇండ్లు కట్టుకుని నివసిస్తున్నారు కానీ ఆ ప్రాంతానికి సరైన రోడ్డు సదుపాయము లేక చాలా ఇబ్బందులకు గురి అవుతున్నారనీ, ఏలూరు నగర కార్పొరేషన్ పాత 3 వ డివిజన్ బావిశెట్టివారి పేట నుండి ఉన్న కాలువ గట్టు రోడ్డు ఈ కాలనీకు వెళుతుంది కానీ దానిని ఏ విధముగాను అభివృద్ధి చేయుటలేదు. అది ఏలూరు తూర్పు లాకుల వరకు ఉండే ఇరిగేషన్ గట్టు కింద ఉండడంతో అటు ఇరిగేషన్ డిపార్టుమెంటు వారుగానీ, డ్రైనేజీ డిపార్టుమెంటు వారుగాని, ఇటు పంచాయతీ వారు గాని ఆ ప్రాంతాన్ని అభివృద్ధి పరచుట లేదు. ఎన్ని ప్రభుత్వాలు మారినా, వారి జీవితాలు మారలేదని ఆ కాలనీ వాసులు వాపోతున్నారు. 2009 సంవత్సరంలో అప్పటి ఎమ్మెల్యే ఆళ్ల నాని ఆనాటి అధికారులకు ఇచ్చిన ఆదేశాల ప్రకారం వారు వచ్చి ఆ గట్టుకు రివిట్మెంట్ చేయుటకు ఎస్టిమేషన్ వేసినా, అది ఆచరణయోగ్యం కాలేదు. తదుపరి 2014లో అప్పటి ఎమ్మెల్యే బడేటి కోట రామారావు మంత్రి దేవినేని ఉమా మహేశ్వరరావు ఆదేశాల మేరకు ఈ పనిని చేపట్టమని అధికారులకు చెప్పగా వారు కూడా దానికి సంబంధించిన ఎస్టిమేషన్లను తయారు చేసిననూ అది కూడా ఆచరణయోగ్యం కాలేదు. ప్రజాప్రతినిధులు ఆదేశాలు ఇచ్చినా అధికారుల అలసత్వం వల్ల ఈ ఎస్టిమేషన్లు కేవలం కాగితాలకు మాత్రమే పరిమితమై పోవడంతో, సదరు ప్రాంత కాలనీవాసుల అభ్యర్ధన మేరకు వారి తరఫున జనసేనపార్టీ ఏలూరు అసెంబ్లీ నియోజకవర్గ ఇంచార్జి రెడ్డి అప్పలనాయుడు పశ్చిమ గోదావరిజిల్లా కలెక్టరు వారికి వినతి పత్రం అందించి ఈ సమస్యను వెంటనే పరిష్కరించి, ప్రాంతవాసులు కోరుతున్నారు.

## రోడ్డు ప్రమాదంలో స్టార్ క్రికెటర్ కన్నుమూత !




అఫ్ఘనిస్థాన్ ఓపెనింగ్ బ్యాట్స్మన్ నజీబ్ రోడ్డు ప్రమాదంలోతుదిశ్వాస విడిచాడు. 29 ఏళ్ల నజీబుల్లా తరకాయ్ గత శుక్రవారం మార్కెట్ కు వెళ్లాడు. ఆ మార్కెట్ లో సరుకులు కొనుక్కుని రోడ్డు దాటుతున్న సమయంలో ఓ ప్యాసింజర్ కారు రయ్యిమంటూ దూసుకొచ్చి నజీబ్ ను ఢీకొంది. ఈ ప్రమాదంలో నజీబ్ తీవ్రంగా గాయపడ్డాడు. వెంటనే అతడిని ఆసుపత్రికి తరలించారు. ఆసుపత్రిలో చికిత్స పొందుతూ ఇవాళ ప్రాణాలు విడిచాడు నజీబ్. నజీబ్ మరణించాడన్న వార్తను అఫ్గన్ క్రికెట్ బోర్డు జీర్ణించులేకపోతున్నది. డ్యాషింగ్ ఓపెనర్తో పాటు ఓ మంచి మనిషిని కోల్పోయామని బాధను వ్యక్తం చేస్తూ అఫ్గన్ క్రికెట్ బోర్డు మరణ వార్తను ధ్రువీకరించింది. 2014లో జింబాబ్వేపై తొలి ఫస్ట్ క్లాస్ మ్యాచ్ ఆడిన నజీబ్ ఆ తర్వాత అఫ్గన్ టీమ్ లో కీలక ఆటగాడిగా మారాడు. తన క్రికెట్ కెరియర్ లో మొత్తం 24 మ్యాచుల లో 47.20 సగటుతో 2030 పరుగులు చేశాడు.. అయిదు సెంచరీలతో పాటు ఓ డబుల్ సెంచరీ కూడా చేశాడు.. ఐర్లాండ్ తో జరిగిన ఓ వన్డే ఇంటర్నేషనల్ మ్యాచ్ ఆడిన నజీబ్ అందు లో అయిదు పరుగులు చేశాడు. ఇక 12 టీ-20 మ్యాచుల్లో 258 పరుగులు చేశాడు. ఐర్లాండ్ తోనే జరిగిన ఓ టీ -20 మ్యాచ్ లో మెరుపు వేగంతో 90 పరుగులు చేసి అందరి దృష్టిని ఆకర్షించాడు.




## విద్యాకానుక కోసం విద్యార్థుల ప్రాణాలతో చెలగాటం వద్దు

### జనసేన నర్సీపట్నం నియోజకవర్గ సమన్వయకర్త సూర్యచంద్ర

**నర్సీపట్నం, వార్తావళి, అక్టోబర్ 6:** విద్యాకానుక కోసం విద్యార్థుల ప్రాణాలతో చెలగాటం వద్దని జనసేన పార్టీ నర్సీపట్నం నియోజకవర్గ సమన్వయకర్త రాజాన వీరసూర్యచంద్ర అన్నారు. మంగళవారం ఆయన స్థానిక విలేకరులతో మాట్లాడుతూ ఈ నెల 8వ తేదీ నుండి పంపిణీకి సిద్ధం అవుతున్న విద్యాకానుకలను విద్యార్థులకు కాకుండా వారి తల్లిదండ్రులను పాఠశాలకు పిలిపించి వారికి అందించాలని డిమాండ్ చేశారు. ఎందుకంటే ఈ మధ్యనే సందేహ నివృత్తి కోసం తొమ్మిదో తరగతి ఆపై విద్యార్థులకు పాఠశాలను ప్రారంభించారని, కానీ మన రాష్ట్రంలో గుంటూరు, విజయనగరం జిల్లాలో పాఠశాలలకు వెళ్లిన పిల్లలు వైరస్ బారిన పడటం ఆందోళన కలిగిస్తుందన్నారు. ఈ విపత్కర సమయంలో విద్యాకానుక కోసం పిల్లలు స్కూల్‌కి సామూహికంగా వస్తే వైరస్ బారిన పడే ప్రమాదం ఉందని, కావున ప్రభుత్వం పునరాలోచించి వెంటనే స్కూల్‌లో పనిచేసే ఉపాధ్యాయుల ద్వారా స్కూళ్లకు విద్యార్థుల యొక్క తల్లిదండ్రులు పిలిపించి విద్యా కానుక అందించాలని జనసేన తరపున డిమాండ్ చేస్తున్నామన్నారు. పాఠశాలలకు వచ్చే తల్లిదండ్రులను కూడా తప్పనిసరిగా మాస్కులు ధరించి భౌతిక దూరం పాటించేలా చర్యలు తీసుకొని అందరిని ఒకేరోజు పిలిపించకుండా దఫదఫాలుగా పంపిణీ చేసినట్లయితే అందరికీ ఆమోదయోగ్యంగా ఉంటుందన్నారు. గ్రామాల్లో కొంత మంది ఉపాధ్యాయులు ట్యూషన్‌లు చెబుతున్నారని, గ్రామాల్లో తల్లిదండ్రుల అవగాహన లేకుండా ఇంటి దగ్గర పిల్లలు ఖాళీగా ఉండిపోతున్నారని పంపిస్తున్నారన్నారు. కానీ పిల్లలకు అవగాహన లేక మాస్కులు ధరించకుండా మామూలు రోజుల్లో ఉండే విధంగా ప్రవర్తిస్తున్నారన్నారు. ఈ పరిస్థితులలో ఇలాంటి చర్యలు పిల్లలు అవలంబించడం వల్ల వైరస్ మరింత విస్తరించే ప్రమాదం ఉందన్నారు. కావున ఎక్కడ ప్రైవేట్ చెప్పకుండా విద్యాశాఖ ఉన్నతాధికారులు ఆదేశాలు జారీ చేయాలన్నారు. సామూహికంగా కాకుండా కేంద్ర ప్రభుత్వ నియమనిబంధనల ప్రకారం ఈ నెల 15వ తేదీ నుండి రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాలతో ఉన్న షరతులు అన్ని ప్రైవేటు, ప్రభుత్వ పాఠశాలను అనుసరించే విధంగా చర్యలు తీసుకోవాలని, విద్యార్థుల ప్రాణాలతో చెలగాటం ఆడవద్దని చెప్పారు. ఈ కార్యక్రమంలో నర్సీపట్నం రూరల్ అధ్యక్షుడు వూడి చక్రవర్తి, మహిళా నాయకురాలు మారుతి వెంకట భవాని, పి.పోతురాజు పాల్గొన్నారు.

## వార్డు వాలంటీర్లు సేవలు అభినందనీయం

**అనకాపల్లి, వార్తావళి, అక్టోబర్ 6:** వార్డు వాలంటీర్లు ప్రజలకు అం దిస్తున్న సేవలు అభినందనీయమని వైసీపీ పట్టణ ప్రధాన కార్యదర్శి బొడ్డేడ శివ పేర్కొన్నారు. పట్టణంలోని గవరపాలెం 28వవార్డు 13వ సచివాలయం నందు ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి అత్యంత ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన గ్రామ, వార్డు, సచివాలయ వ్యవస్థ ప్రారంభించి ఏడాది పూర్తయిన సందర్భాన్ని పురస్కరించుకుని మంగళవారం వాలంటీర్లతో సమావేశయమ్యారు. వారి సేవలను ప్రశంసించారు. చప్పట్లు కొట్టి సత్కరించారు.

ఈ సందర్భంగా బొడ్డేడ శివ మాట్లాడుతూ ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా వాలంటీర్లు పనిచేయాలని సూచించారు. అంకిత భావంతో విధులు నిర్వర్తించాలని చెప్పారు. ప్రభుత్వానికి మంచిపేరు తీసుకు రావాలని ఉద్భోద చేసారు. అనంతరం వైసీపీ సీనియర్ నేత కొణతాల మురళీకృష్ణ మాట్లాడుతూ ప్రతికూల పరిస్థితుల్లో కూడా వాలంటీర్లు చక్కటి పనితీరు ప్రదర్శిస్తున్నారని తెలిపారు.

కరోనా విపత్తులో ఇంటింటికీ తిరుగుతూ ప్రజలకు వైద్య సేవలందించటంలో క్రియాశీలక పాత్ర పోషించారని వారి సేవలను అభినందించారు. అనంతరం వాలంటీర్లు అంతా తాము విధి నిర్వహణలో అంకిత భావంతో పనిచేస్తామని, ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి, స్థానిక ఎమ్మెల్యే గుడివాడ అమర్‌నాథ్ తమపై పెట్టుకున్న నమ్మకాన్ని నిలబెట్టుకుంటామని ప్రతిజ్ఞ చేసారు. ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి చిత్రపటానికి పాలాభిషేకం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మాజీ మున్సిపల్ కౌన్సిలర్ పెతకంశెట్టి జగన్మోహన్, కార్యదర్శులు సంతోష్, అప్పారావు, ఇందు, వాలంటీర్లు ప్రభాకర్, చంద్రకళ, మహలక్ష్మినాయుడు తదితరులు పాల్గొన్నారు.

## సి.జె.ఎం కార్మికుల పి.ఎఫ్ సొమ్ము బ్యాంక్ ఖాతాలో జమ

**తగరపువలస, వార్తావళి, అక్టోబర్ 6:** చిట్టివలస జ్యూట్ మిల్ కార్మికులకు అందవలసిన పి.ఎఫ్ సొమ్ము రూ.1,65,77,462 బ్యాంక్ ఖాతాలలో జమ అయిందనీ పి.ఎఫ్ బోర్డు మెంబర్లు దల్లి అప్పలరెడ్డి,పూసర్ల నర్సింగరావు లు తెలిపారు. స్థానిక విలేకరులతో వారు మాట్లాడుతూ చిట్టివలస జ్యూట్ మిల్ లో పి.ఎఫ్ కు 378మంది అర్హులు కాగా వారిలో 277మంది మాత్రమే అప్లికేషన్లు పెట్టారనీ చెప్పారు. ఆ 277 మందికి బ్యాంక్ ఖాతాలలో రూ. 1,65,77,462 వేయడం జరిగిందనీ, కార్మికులకు ఈ విషయం పత్రికల ద్వారా తెలియపరుస్తున్నట్లు పి .ఎఫ్ బోర్డు మెంబర్లు దల్లి అప్పలరెడ్డి, పూసర్ల నర్సింగరావులు చెప్పారు.

## వైయస్సార్ ఆసరా మహిళలకు ఆర్థిక బలం



**అనకాపల్లి, వార్తావళి, అక్టోబర్ 6:** వైయస్సార్ ఆసరా పథకం మహిళలకు మహిళలు ఆర్థిక బలం అని వైయస్సార్ సీపీ పట్టణ అధ్యక్షులు మందపాటి జానకిరామరాజు జానీ అన్నారు. గాంధీనగరంలో సచివాలయం 15లో. సోమ వారం జరిగిన సమావేశంలో అయన మాట్లాడుతూ వైయస్ జగన్మోహన్ రెడ్డి మహిళల సంక్షేమానికి ప్రాధాన్యత ఇస్తున్నారు దేశంలో ఏ రాష్ట్ర ప్రభుత్వం కూడా ఇటువంటి సంక్షేమా పథకాలు అమలు చేయలేదు అన్నారు ఇళ్ల వద్దకే ప్రభుత్వ పథకాలు వాలంటరీ వ్యవస్థ ద్వారా నేరుగా లబ్ధిదారులకు అందిస్తున్నారు. ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి, ఎంఎల్ఏ అమర్నాథ్‌ల సహకారంతో నియోజక వర్గం అభివృద్ధి చెందుతుంది అన్నారు. ఈ కార్యక్రమంలో జోనల్ కమిష్నర్ టి. పి. ఆర్.ఒ రమేశ్ బాబు పట్టణ విభాగ అధ్యక్షులు జాజుల రమేశ్, ఏ. వి రత్న కుమారి, ఎం.కొండల రావు, ఆకుల సంతోష్, బుద్ధ భాస్కర్‌రావు, సముద్రాలు, డ్వాక్రా మహిళలు పాల్గొన్నారు.

## ఘనంగా ఇంద్రవందిత్ జన్మదిన వేడుకలు

**మల్కాపురం, వార్తావళి, అక్టోబర్ 6:** వైఎస్సార్ సీపీ రాష్ట్ర యువజన విభా గం అధ్యక్షులు కాపు కార్పొరేషన్ చైర్మన్, రాజనగరం నియోజకవర్గం శాసనసభ్యులు, నియోజకవర్గ అభివృద్ధిలో అలుపెరగని ధీరుడు, జక్కంపూడి రాజా ఇంద్రవందిత్ జన్మదిన వేడుకలు పశ్చిమ నియో జకవర్గం 60 వార్డులో ఘనంగా సోమవారం రాత్రి నిర్వహించారు. ఈ యొక్క కార్యక్రమానికి డాక్టర్ పివి సురేష్ (60 వ వార్డు కార్పొరేటర్ అభ్యర్థి) ముఖ్య అతిథిగా పాల్గొన్నారు ఈ యొక్క కార్యక్రమంలో వైయస్ఆర్సిపి సీనియర్ నాయకులు పొట్టి మూర్తి ట్రేడ్ యూనియన్ నాయకులు అనిల్, సంగ సేవకుడు సంతోష్,శేషు అనంత్ నాగూర్ యోగి సుధీర్ వాసు బాబి నాని గిరి రెడ్డి అధిక సంఖ్యలో యూత్ సభ్యులు పాల్గొన్నారు.

## జి అడ్వాన్స్‌డ్- 2020 ఫలితాలలో విశాఖ శశి కాలేజ్ ప్రభంజనం

**తగరపువలస, వార్తావళి, అక్టోబర్ 6:** సోమవారం వెలువడిన జి అడ్వాన్స్‌డ్ – 2020 ఫలితాలలో విశాఖపట్నం, సంగివలస లో ఉన్న శశి క్యాంపస్ విద్యార్థులు ప్రభంజనాన్ని సృష్టించారనీ శశి విద్యార్థులు చైర్మన్ బూరుగుపల్లి వేణుగోపాల్ కృష్ణ, వైస్ చైర్మన్ మేకా నరేంద్ర కృష్ణ తెలిపారు. వివిధ కేటగిరీలకు సంబంధించి ఆలిండియా లో వి.విష్ణు వర్ధన్ 351ర్యాంకు ,ఎ.నిఖిల్ సాయి 430 ర్యాంకు, జె.గణేష్ 644, ఎన్.అవినాష్ 888, ఎ.అభ్యుదయ్ 993 ర్యాంకు సాధించారనీ చెప్పారు. అంతేకాకుండా 500లోపు 2,1000లోపు 5,5000లోపు 9 సాధించినట్లు చెప్పారు. ఈ ఘనత సాధించిన విద్యార్థినీ, విద్యార్థులకు, అధ్యాపక బృందానికి, శశి విద్యా సంస్థ ల సెక్రటరీ & కరస్పాండెంట్ క్రాంతి సుధ అభినందనలు తెలియజేశారు.

## ప్రారంభమైన నృసింహా స్వామి ఘాట్ రోడ్డు పనులు

**భీమునిపట్నం, వార్తావళి, అక్టోబర్ 6:** లక్ష్మీ నరసింహస్వామి కొండకు ఘాట్ రోడ్డు పనులు మంగళవారం నుంచి ప్రారంభమయ్యాయి. రాష్ట్ర పర్యాటక శాఖ మంత్రి ముత్తం శెట్టి.శ్రీనివాస రావు లక్ష్మీ నృ సింహ స్వామి కొండకు ఘాటు రోడ్డుకు సెప్టెంబర్ 26న శంఖుస్థా పన చేశారు. అతి పురాతన దేవాలయం అయిన లక్ష్మీ నృసింహా స్వామి కొండకు ఘాట్ రోడ్డు నిర్మాణానికి ప్రభుత్వం రూ.75 లక్షలు నిధులు మంజూరు అయ్యాయి. కాలినడకన వెళ్ళలేక బాధపడు తున్న భక్తులకు ఈ రోడ్డు ఎంతగానో ఉపయోగపడుతుంది. రోడ్డు ప్రారంభం కావడంతో భక్తులు ఆనందం వ్యక్తం చేస్తున్నారు.

## ఆక్రమణలు తొలగింపులో రెవెన్యూశాఖ జాప్యం

**తగరపువలస, వార్తావళి, అక్టోబర్ 6:** మండలంలోని టి.నగరపాలెం పం చాయతీ నోటీసులు అంటించి 13 నెలలు గడుస్తున్నా కూడా ఆక్రమ ణలు తొలగింపులో రెవెన్యూశాఖ అధికారులు జాప్యం చేయడంతో స్థానికులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. తగరపువలస గ్రామ సర్వే నంబర్ 15 లో 3.67 ఎకరాల పోరంబోకు ప్రభుత్వ భూమి లో 0.30 సెంట్ల భూమిని ఆక్రమించి ప్రహరీ గోడ కట్టిన మాలకొండయ్యకు సదరు స్థలం నుండి వైదొలగాలని లేని పక్షంలో స్థలం స్వాధీనం చేసుకుంటామని స్థానిక తహశీల్దార్ గత ఏడాది ఆగస్టు లో నోటీసు లు జారీ చేశారు. అయితే 13 మాసాలు గడిచినను రెవెన్యూశాఖ సదరు భూమి వంక చూడకపోవడం పలువురు ఆశ్చర్యానికి గురవుతున్నారు. ఇందులో ఏదో లాబీయింగ్ జరిగి ఉంటుందని అభిప్రాయపడుతున్నారు. ప్రభుత్వ స్థలంలో పేదవారు నిర్మించుకున్న ఇంటికి రాత్రికి నోటీసు ఇచ్చి ఉదయాన్నే కూల్చివేసే అధికారులు ఈ విషయంలో ఎందుకు జాప్యం చేస్తున్నారో చెప్పాలని వారు ప్రశ్నిస్తున్నారు. అవినీతికి తావులేదని చెప్తున్న మంత్రి అవంతి శ్రీనివాసరావు దీనిపై దృష్టి సారించి అధికారులపై చర్యలు చేపట్టాలని గ్రామస్తులు కోరుచున్నారు.

## ప్రభుత్వ భవన నిర్మాణాలు త్వరితగతిన పూర్తి చేయాలి

### ఐటిడిఏ ప్రాజెక్ట్ అధికారి కూర్మనాథ్

**గుమ్మలక్ష్మీపురం / కురుపాం అక్టోబర్ 6:** ప్రజలకు మౌలిక సదుపాయాల కల్పన పై ప్రభుత్వం అధిక ప్రాధాన్యత నిస్తోంది అని ఐ.టి.డి.ఎ ప్రాజెక్ట్ అధికారి ఆర్.కూర్మనాథ్ పేర్కొన్నారు. ప్రాజెక్ట్ అధికారి మంగళవారం తన పర్యటనలో భాగంగా గుమ్మలక్ష్మీపురం,కురుపాం మండలాలు పర్యటించారు. ముందుగా గుమ్మలక్ష్మీపురం మండలం, గుమ్మలక్ష్మీపురం, ఇరిడి గ్రామాల్లో రైతుభరోసా కేంద్రం, గ్రామ సచివాలయ భవనాలు నిర్మాణ పనులు, ఎస్. కె.పాడు గ్రామంలో ప్లాంటేషన్ పనులు పరిశీలించారు. అనంతరం కురుపాం మండలం గుమ్మ గ్రామంలో రైతు భరోసా కేంద్రం, గ్రామ సచివాలయం భవనాలు నిర్మాణ పనులు పరిశీలించారు. భవనాలు నిర్మాణాల పనులు వేగవంతం చేయాలన్నారు, ఎమైనా సమస్యలు వుంటే తెలియజేస్తే సత్వరం పరిష్కారానికి చర్యలు తీసుకుంటామని తెలిపారు. పనులు త్వరితగతిన పూర్తి చేయడానికి ఒక ప్రణాళిక తయారు చేసుకోవాలని అన్నారు. సంబంధిత అధికారులకు పనుల నిర్వహణ నిమిత్తం సూచనలు అందించారు. అనంతరం గుమ్మలక్ష్మీపురం తహశీల్దార్ కార్యాలయం సందర్శించి ఆర్. ఓ ఎఫ్.ఆర్, డి. కె.టి పట్టాల పనులకు సంబంధించిన వివరాలపై సమీక్ష నిర్వహించారు పనులపై ప్రత్యేక దృష్టి సారించాలని త్వరిత గతిన పనులు పూర్తి చేయాలని సంబంధిత అధికారులకు, సిబ్బందికి ఆదేశించారు. ఈ పర్యటనలో పంచాయతీ రాజ్ డి. ఇ ఆర్.శివప్రసాద్ వెలుగు ఎ పి.డి సావిత్రమ్మ, గుమ్మలక్ష్మీపురం తహశీల్దార్ రాములమ్మ, కురుపాం తహశీల్దార్ ఉమామహేశ్వర్ రావు, ఉప తహశీల్దార్ ఆర్.ఐ, వి.ఆర్. ఓ లు తదితరులు పాల్గొన్నారు.

## పూర్తి స్థాయిలో తాండవ రిజర్వాయర్ నీటిమట్టం

**నాతవరం, వార్తావళి, అక్టోబర్ 6:** తాండవ రిజర్వాయర్ నీటిమట్టం పూర్తిస్థాయికి చేరుకుంది. తాండవ రిజర్వాయర్ పూర్తి స్థాయి నీటిమట్టం 380 అడుగులు కాగా, సోమవారం సాయంత్రానికి 379.5 అడుగులకు చేరుకుంది. ప్రాజెక్టు డిఈ రాజేంద్రకుమార్, జేఈ శ్యామ్‌కుమార్ నీటిమట్టాన్ని పరిశీలించారు. ఈ సందర్భంగా డిఈ మాట్లాడుతూ వర్షాలు అధికంగా కురుస్తుండటంతో గెడ్డలు పొంగి ఎగువ ప్రాంతం నంచి ప్రాజెక్టులోకి నీరు అధికంగా వచ్చి చేరుతోందని చెప్పారు. ఆగస్టు 5వ తేదీ నుంచి ఆయకట్టు భూములకు పంట కాలువ ద్వారా రోజూ 650 క్యూసెక్కుల చొప్పున నీరు విడుదల చేస్తున్నట్లు చెప్పారు. ఎగువ ప్రాంతాల నుంచి అధికంగా నీరు రావడంతో ప్రాజెక్టులో నీటిమట్టం తగ్గడం లేదు. నీరు తగ్గే వరకు స్పిల్‌వే గేట్లు ద్వారా విడుదల చేస్తామన్నారు. ఈ ఏడాది ఖరీఫ్ సీజన్‌లో శివారు ఆయకట్టకు సైతం పుష్కలంగా అందిస్తున్నామన్నారు. ఇదే పరిస్థితి కొనసాగితే వచ్చే ఏడాది కూడా ఖరీఫ్ సీజన్‌కు తాండవ ప్రాజెక్టులో నీరు నిల్వ ఉంటుందన్నారు.

## మరిడిమాంబ ఆలయ నిర్మాణానికి నగదు అందజేత

**నర్సీపట్నం, వార్తావళి, అక్టోబర్ 6:**

పెదబడ్డేపల్లిలో నూతనంగా నిర్మిస్తున్న మరిడిమాంబ ఆలయం నిర్మాణానికి తనవంతు సాయంగా వైసిపి నాయకులు గుడివాడ లక్ష్మీరామ్(బ్రదర్స్) లక్ష నూటపదహార్లు రూపాయలను నర్సీపట్నం ఎమ్మెల్యే పెట్ల ఉమాశంకర్‌గణేష్ చేతుల మీదుగా మరిడిమాంబ ఆలయ కమిటీ సభ్యులకు అందించడం జరిగింది. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ మరిడిమాంబ దేవాలయంకు అన్ని విధాల సహాయ సహకారాలు అందజేస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో వైసిపి నాయకులు గుడివాడ చిన్ననాయుడు, భేతిరెడ్డి విజయ్‌కుమార్, దేవాదాయ కమిటీ సభ్యులు కాళ్ల ఈశ్వరరావు, వాసు, రమణ పాల్గొన్నారు.

## వార్డు సచివాలయం వైసిపి కార్యాలయాలుగా మారుస్తున్న జోనల్ కమిషనర్ శ్రీరామమూర్తి

### తెలుగుదేశం పార్టీ పట్టణశాఖ కార్యదర్శి దూలం ప్రసాద్



**అనకాపల్లి, వార్తావళి, అక్టోబర్ 6:** జోనల్ కమిషనర్ శ్రీరామ్మూర్తి గారు వైసిపి ప్రతినిధిగా ప్రభుత్వ కార్యాలయం నందు వైసిపి పట్టణ అధ్యక్షులతో సమావేశాలు ఏర్పాటు చేసి ప్రభుత్వ నిబంధనలను తుంగలో తొక్కారని తెలుగుదేశం పార్టీ పట్టణ శాఖ కార్యదర్శి దూలం ప్రసాద్ విమర్శించారు జోనల్ కమిషనర్ గారికి రాజకీయాలపై ఆసక్తి ఉంటే ఉద్యోగానికి రాజీనామా చేసి వైసీపీ కండువా వేసుకొని రాజకీయ సమావేశాలు ప్రైవేటు స్థలాల్లో ఏర్పాటు చేసుకుని కలిసి పనిచేయాలని దూలం ప్రసాథ్ సలహా ఇచ్చారు ఒక ప్రభుత్వ ఉద్యోగి బాధ్యతాయుతమైన పదవిలో ఉండి ప్రభుత్వ నిబంధనలను పాటించవలసిన లక్ష జనాభా కలిగిన కార్యాలయానికి అధికారిగా అన్ని రాజకీయ పార్టీలను సమాన దృష్టితో చూడవలసిన బాధ్యత జోనల్ కమిషనర్ పై ఉందని అటువంటిది వార్డు సచివాలయం రాజకీయ పార్టీ కార్యాలయాలు గా మార్చడం దురదృష్టకరం అని ప్రసాద్ అన్నారు ప్రజాస్వామ్య విలువలు కాపాడవలసిన జోనల్ కమిషనర్ బాధ్యతారహితంగా వ్యవహరిస్తూ ఇటువంటి పనులకు పాల్పడుతున్నారని శాఖాపరంగా విచారణ చేసి చర్యలు తీసుకోవాల్సిందిగా జీవీఎంసీ ప్రధాన కమిషనర్ సృజనగారికి జిల్లా కలెక్టర్ కు మున్సిపల్ శాఖ మాత్యులు కు మున్సిపల్ పరిపాలన కమిషనర్ గారికి ఫిర్యాదులు చేస్తున్నామని ప్రసాద్ తెలిపారు.

## కొడకు నాగవంశం కార్పొరేషన్ చైర్మన్ పదవి ఇవ్వాలి

**భీమునిపట్నం, వార్తావళి, అక్టోబర్ 6:** బొడ్డు అప్పలనాయుడు భార్య కొండకు నాగవంశం కార్పొరేషన్ అభ్యర్థిగా ప్రకటిస్తే బాగుంటుం దనీ ఎ.వి.ఎన్ కళాశాల మాజీ లెక్చరర్ రాంభక్త కన్నారావు అన్నారు. స్థానిక విలేకరులతో ఆయన మాట్లాడుతూ బొట్టు అప్పలనాయుడు నాగవంశీయులకు ప్రత్యేక కార్పొరేషన్ రావడానికి చాలాకృషి చేసా రనీ అన్నారు. అంతేకాకుండా వైఎస్సార్ పార్టీ నాయకులు తో అను బంధం కూడా ఉందని తెలిపారు. ఇలాంటి వారికి పదవి ఇచ్చినట్ల యిన వైకాపా పార్టీ అభివృద్ధికోసం పాటుపడతారనీ అన్నారు. అంతే కాకుండా మంచివ్యక్తనీ,అందరిలో తలలో నాలుకగా ఉంటారనీ చెప్పారు. ఇలాంటి వ్యక్తి పార్టీకి ఎంతైనా అ వసరమేననీ అన్నారు. నాగవంశం కార్యదర్శి బొట్టు అప్పలనాయుడు మాట్లాడుతూ పద్మ నాభం మండలం లోని మద్ది గ్రామంలో పుట్టి,విజయవాడ వ్యాపార పరంగావెళ్ళినట్లు తెలిపారు. అయినా నాగవంశీయుల గురించి ఎంతో కృషి చేసిన ట్లు చెప్పారు. సి.ఎం జగన్మోహన్ రెడ్డి నన్ను నాగవంశం కార్పొరేషన్ చైర్మన్ పదవి నాభార్యకు ఇప్పిస్తే వైఎస్సార్ పార్టీ కోసం నిరంతరం కృషి చేస్తానని చెప్పారు.

## ద్రోణంరాజు శ్రీనివాస్‌కు కాంగ్రెస్ నేతల నివాళి

**నర్సీపట్నం, వార్తావళి, అక్టోబర్ 6:** నర్సీపట్నం పట్టణ కాంగ్రెస్ పార్టీ నాయకుల ఆధ్వర్యంలో ద్రోణంరాజు శ్రీనివాస్‌కి ఘనంగా నివాళ్లు అర్పించారు. ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి శ్రద్ధాంజలి ఘటించారు. ఈ సందర్భంగా పిసిసి మాజీ కార్యదర్శి మీసాల సుబ్బ న్న మాట్లాడుతూ నీతినిజాయితీ, అంకిత భావం గల రాజకీయ నా యకుడిని విశాఖ జిల్లా ప్రజలు కోల్పోయారన్నారు. శాసనసభ్యునిగా, ప్రభుత్వ విప్‌గా, విఎంఆర్‌డిఎ చైర్మన్‌గా ఆయన సేవలు మరువలేనివన్నారు. జిల్లా అంతటా విశేషమైన అనుచరగణం గల రాజకీయ నాయకుడుని కొనియాడారు. రాజకీయంగా భవిష్యత్తులో మరింత ఉన్నత స్థానంలో ఉంటారని ఎంతగానో ఆశించామని, ఆయన మరణ వార్త జీర్ణించుకోలేకపోతున్నామన్నారు. గత నలభై సంవత్సరాలుగా వారి కుటుంబంతో సన్నిహితంగా మెలిగిన నాకు వ్యక్తిగతంగా తీరని లోటన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు సిద్దా, నంగిన వెంకటరమణ పాల్గొన్నారు.

## వృద్ధాప్య పింఛన్లు, వైయస్సార్ చేయూత అందించాలని వినతి

**మాకవరపాలెం, వార్తావళి, అక్టోబర్ 6:** మాకవరపాలెం మండలం వజ్ర గడ శివారు తమ్మయ్యపాలెం గ్రామానికి చెందిన ఐదుగురు వఅ ద్ధుల వృద్దులకు వృద్ధాప్య పింఛన్లు, ఇద్దరు మహిళలకు వైయస్సార్ చేయూత పథకం అర్హులైనప్పటికీ పొందలేకపోయారు. ఈ విషయాన్ని భారతీయ జనతా పార్టీ మహిళా మోర్చా అధ్యక్షురాలు మిరప పద్మా ద్వారా సమస్యను పార్టీ దృష్టికి తీసుకువచ్చారు. ఈ సమస్యపై మాకవరపాలెం మండల పరిషత్ కార్యాలయ అధికారు లకు దరఖాస్తులు అందజేయడం జరిగింది. అర్హత కలిగిన వారికి తక్షణమే వృద్దులకు పింఛన్లు, వైయస్సార్ చేయూత పథకం ద్వారా మహిళలకు లబ్ధి చేకూర్చాలని కోరారు. దీనిపై అధికారులు స్పం దించి తక్షణమే వజ్రగడ సచివాలయ ఉద్యోగులకి ఈ సమస్య పరి ష్కారం కోసం పంపిస్తామని చెప్పడం జరిగింది. ఈ కార్యక్రమంలో బిజెపి మండల పార్టీ అధ్యక్షులు గవిరెడ్డి రఘు చక్రవర్తి, మండల మహిళా మోర్చా అధ్యక్షురాలు మీరపల పద్మ, యువ మోర్చా రాష్ట్ర కార్యదర్శి నగిశెట్టి గంగబాబు పాల్గొన్నారు.


## హరిప్రసాద్ సతీమణి సరోజమ్మను పరామర్శించిన కడప ఇంఛార్జి అమీర్ బాబు




**కడప, వార్తావళి, అక్టోబర్ 6:** రాజకీయ కక్ష పురిక అక్రమ కేసులో ఆదివారం అరెస్ట్ అయి కడప సబ్ జైలులో ఉన్న టీడీపీ జిల్లా ప్రధాన కార్యదర్శి బాలిశెట్టి హరిప్రసాద్ సతీమణి శ్రీమతి బాలిశెట్టి సరోజమ్మను మంగళవారం నాడు నగరంలోని హరిప్రసాద్ స్వగృహంలో టీడీపీ కడప ఇంఛార్జి అమీర్ బాబు, రాష్ట్ర కార్య నిర్వాహక కార్యదర్శి పోలుదాసు క్రిష్ణ మూర్తి తో కలసి పరామర్శించి ధైర్యం చెప్పారు... అమీర్ బాబు సరోజమ్మతో మాట్లాడుతూ మీ కుటుంబం వెంట జిల్లా తెదేపా ఉందని, తెదేపా జాతీయ అధ్యక్షుడు నారా చంద్రబాబునాయుడు మీకు సంగిభావంగా ఉన్నారని... ఈ రోజు ఉదయం చంద్రబాబు నాయుడు సార్ తో జరిగిన అన్నీ నియోజకవర్గాల టెలి కాన్ఫరెన్స్ లో కడప పార్లమెంట్ అధ్యక్షుడు లింగా రెడ్డి అన్న, నేను (అమీర్ బాబు) సార్ తో హరిప్రసాద్ గారికి జరిగిన అన్యాయం పై చంద్రబాబు సార్ గారికి వివరించామని... చంద్రబాబు సార్ మాట్లాడుతూ హరిప్రసాద్ గారి కుటుంబానికి ధైర్యం చెప్పండి, పార్టీ వారికి అండగా ఉంతుందని, నేను కూడా హరిప్రసాద్ కుటుంబ సభ్యుల తో మాట్లాడతానని చెప్పారన్నారు...మీరు అధైర్య పడదని ధైర్యం చెప్పారు... మీ భర్త హరిప్రసాద్ పార్టీ కోసం కృషి చేస్తున్నందునే... వైసీపీ నేతలు జైలుకు పంపారని, హరిప్రసాద్ ఎలాంటి తప్పు చేయలేదని ఆయన పేర్కొన్నారు... హై కోర్టు లో కేసు ఉన్నప్పటికీ... విచారణ చేయకుండా, 17 సంవత్సరాల క్రితం కేసులో అరెస్టు చేయడం అంటే... చట్టాన్ని ఉల్లంఘించడమే అని ఆయన పేర్కొన్నారు... దీనిని బట్టి ఆ కేసు ఎంత చట్ట విరుద్ధమయిందో అర్థం అవుతోందని... తప్పకుండా ఈ కేసులో హరిప్రసాద్ నిర్దోషిగా బయటికి వస్తారని అమీర్ బాబు, క్రిష్ణ మూర్తి లు హరిప్రసాద్ సతీమణి సరోజమ్మకు ధైర్యం చెప్పారు...పరామర్శించిన వారిలో మాజీ జీపీ గురప్ప, మత్స్య శాఖ మాజీ డైరెక్టర్ యాటగిరి రాంప్రసాద్, ఎస్సీ సెల్ రాష్ట్ర నాయకులు కొమ్మలపాటి సుబ్బారాయుడు, మైనార్టీ నాయకుడు నాసర్ అలీలు ఉన్నారు.

## రాష్ట్ర రిసోర్స్ పర్సన్‌గా అరుణకుమారి

**నాతవరం, వార్తావళి, అక్టోబర్ 6:** జాతీయ స్థాయిలో ఉపాధ్యాయులకు నిర్వహించిన శిక్షణలో ప్రతిభ కనబరిచిన గుంటల అరుణకుమారిని రాష్ట్ర రిసోర్స్ పర్సన్‌గా ప్రభుత్వం ఎంపిక చేసిందని ఎంఇఒ టి.అ మృతకుమార్ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన స్థానిక విలేకరు లతో మాట్లాడుతూ మార్పులకు అనుగుణంగా విద్యను అందిం చడం కోసం ఎన్‌సిఈఆర్‌టి ఆధ్వర్యంలో జూన్ 17 నుంచి జులై 15 వరకు ఉపాధ్యాయులకు జాతీయ స్థాయిలో ఆన్‌లైన్‌లో ప్రత్యేక శిక్షణ ఇచ్చారు. అనంతరం ఉపాధ్యాయులకు జాతీయ స్థాయిలో నిర్వహించిన పలు పరీక్షల్లో మండలంలోని మర్రిపాలెం పాఠశాల హిందీ ఉపాధ్యాయురాలు అరుణకుమారి ప్రతిభ చూపించాడు. దీంతో రాష్ట్ర ప్రభుత్వం ఆమెను సత్కరించి ప్రశంసాపత్రం అందజే సింది. ముఖ్యమంత్రి వైయస్. జగన్‌మోహన్‌రెడ్డి ఆదేశాల మేరకు మన రాష్ట్రంలో ఉపాధ్యాయులకు ఆన్‌లైన్ ద్వారా విద్యకు సంబం ధించి పలు అంశాలపై శిక్షణ ఇచ్చేందుకు ఏర్పాట్లు చేశారు. దీనికి సం బంధించి రాష్ట్ర రిసోర్స్ పర్సన్‌గా అరుణకుమారిని ఎంపిక చేశారు. ఆమె ఆధ్వర్యంలో ఈ నెల 6 నుంచి వచ్చే ఏడాది జనవరి 3 వరకు 90 రోజుల పాటు పలు మండలాల్లో ఉపాధ్యాయులకు శిక్షణ ఇస్తారు.





# విశాఖపట్నం వార్తలు

## జిల్లాలో మంత్రుల బృందం పర్యటన




**విశాఖపట్నం, దక్షిణం, వార్తావళి, అక్టోబర్ 6:** రాష్ట్రంలోని సహకార చక్కెర కార్మగారాల పరిస్థితిని అధ్యయనం చేసేందుకు ప్రభుత్వం ఏర్పటు చేసిన కేబినేట్ కమిటీ మంగళవారం విశాఖ జిల్లాలోని తాండవ సహకార చక్కెర ప్యాక్టరీతోపాటు ఏటికొప్పాక సహకార చక్కెర ప్యాక్టరీలను సందర్శంచనుంది. మంత్రుల బృందంలో రాష్ట్ర పరిశ్రమలు, ఐటి శాఖ మంత్రి మేకపాటి గౌతమరెడ్డి తోపాటు మున్సిపల్ పట్నాబివృద్ధిశాఖ మంత్రి బొత్సాసత్యనారాయణ, వ్యవసాయశాఖ మంత్రి కురసాల కన్నబాబులు పాల్గొంటున్నట్లు స్థానిక శాసనసభ్యుడు గొల్లబాబురావు ఒక ప్రకటనలో పేర్కోన్నారు. మంగళవారం ఉదయం తాండవ షుగర్స్ ను, మధ్యహ్నం ఏటికొప్పాక ప్యాక్టరీలను సందర్శంచనుంది. కాగా.. వీటితో పాటు విజయనగరం జిల్లా భీమసింగ్ లో విజయరామగజపతి షుగర్స్, గోవాడలోని చోడవరం షుగర్సులను ఈ బృందం పరిశీలించనుంది.

## రూ.6,540 కోట్ల ఏఐఎఫ్ నిధులతో మౌలిక సదుపాయాలు ప్రణాళికలు సిద్ధం చేయాలి : జెసి కిశోర్‌కుమార్

**విజయనగరం, వార్తావళి, అక్టోబర్ 6:** వ్యవసాయ రంగంలో మౌలిక సదుపాయాలను కల్పించి, తద్వారా ప్రజలకు నాణ్యమైన ఉత్పత్తులను అందించడం, రైతులు తమ కష్టానికి తగిన గిట్టుబాటు ధరను కల్పించడమే లక్ష్యంగా వేలకోట్ల రూపాయల నిధులతో ఏఐఎఫ్ పథకం అమలు కానుంది. కేంద్రప్రభుత్వ ఆర్థిక సహాయంతో, బ్యాంకుల సహకారంతో అమలయ్యే ఈ అగ్రికల్చర్ ఇన్‌ఫ్రాస్టక్చర్ ఫండ్ (ఏఐఎఫ్) పథకం క్రింద రాష్ట్రంలో సుమారుగా రూ.6,540 కోట్ల రూపాయలతో మౌలిక సదుపాయాలు కల్పించబడతాయి. పంట కోత అనంతరం, వాటిని నిల్వచేయడానికి, ప్రాసెసింగ్ చేయడానికి, గ్రేడింగ్, మార్కెటింగ్‌కు అవసరమైన వసతులను కల్పించడం, ఆధునిక సాంకేతిక పద్దతులను అవలంబించడం తదితర కార్యక్రమాలకు మాత్రమే ఈ నిధులను విడుదల చేయనున్నారు. వ్యవసాయ రంగంతోపాటుగా, ఉద్యాన పంటలు, మత్స్య, పాడి పరిశ్రమ, పట్టు తదితర పంటలు, ఉత్పత్తులకు కూడా ఈ పథకం వర్తించనుంది. రైతులు, రైతు సంఘాలు, ప్రాథమిక వ్యవసాయ పరపతి సంఘాలు, సహకార సంఘాలకు ఈ నిధులను శతశాతం రుణం రూపంలో బ్యాంకులు మంజూరు చేస్తాయి. రూ.2కోట్లు వరకూ అతితక్కువగా, కేవలం 3శాతం వడ్డీపైనే రుణాలు మంజూరు చేయడం ఈ పథకం గొప్పదనం. ఏఐఎఫ్ పథకం క్రింద జిల్లాలో రైతాంగానికి భారీ ఎత్తున మౌలిక వసతులు కల్పించేందుకు తగిన సమగ్ర ప్రణాళికలను తయారు చేయాలని జాయింట్ కలెక్టర్ (రెవెన్యూ, రైతు భరోసా) డాక్టర్ జి.సి.కిశోర్ కుమార్ అధికారులను ఆదేశించారు. వివిధ వ్యవసాయ, అనుబంధ శాఖలు, బ్యాంకు అధికారులతో తన ఛాంబర్‌లో మంగళవారం ఏఐఎఫ్ పథకంపై మొట్టమొదటి సమీక్షా సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా జెసి మాట్లాడుతూ పథకం అమల్లో బ్యాంకులదే కీలక పాత్ర అని స్పష్టం చేశారు. కోత అనంతరం, సరైన సమయంలో విక్రయించేందుకు అనువుగా పంటను నిల్వచేసుకోవడానికి, నాణ్యమైన ఉత్పత్తులను తయారు చేయడానికి, మార్కెటింగ్, ప్రాసెసింగ్ తదితర సదుపాయాలను కల్పించడానికి కేంద్రప్రభుత్వం ఈ పథకాన్ని రూపొందించిందని చెప్పారు.

## రూ.10 కోట్లతో శిల్పారామం అభివృద్ధి



**విశాఖపట్నం, వార్తావళి, అక్టోబర్ 6:** తిరుపతిలోని శిల్పారామాన్ని రూ.10 కోట్లతో అభివృద్ధి చేయడంతోపాటు శ్రీకాకుళంలో కొత్తగా శిల్పారామం ఏర్పాటుకు తొలిదశలో రూ.3 కోట్లు కేటాయించినట్టు పర్యాటకశాఖ మంత్రి ముత్తంశెట్టి శ్రీనివాసరావు తెలిపారు. ఇక రాష్ట్రంలోని శిల్పారామాల్లోకి మంగళవారం నుంచి సందర్శకులను అనుమతిస్తున్నట్టు వెల్లడించారు. కానీ, ఫిల్మ్ ప్రదర్శనలు, వినోద క్రీడలకు అనుమతి లేదని ఆయన సోమవారం ఓ ప్రకటనలో తెలిపారు. తిరుపతి శిల్పారామం మాస్టర్‌ప్లాన్‌లో భాగంగా పార్కును రూ.10 కోట్లతో అభివృద్ధి చేస్తామన్నారు. విశాఖపట్నంలో శిల్పారామం అభివృద్ధికి రూ.10.92 కోట్లతో ప్రతిపాదనలు రూపొందించామని ఆయన తెలిపారు. వాటికి నిధులు కేటాయిస్తూ ఆర్థిక శాఖ త్వరలో ఉత్తర్వులు జారీ చేస్తుందన్నారు.

## నగర సమగ్ర అభివృద్ధిపై రాజకీయ పార్టీలతో చర్చించాలి : సిపిఎం డిమాండ్




**కడప, వార్తావళి, అక్టోబర్ 6:** కడప నగర పాలక సంస్థ ఆధ్వర్యంలో జరిగే అభివృద్ధి కార్యక్రమాలపై అన్ని రాజకీయ పార్టీలు, ప్రజా సంఘాలు, మేధావులు, ప్రముఖులతో చర్చించాలని సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు రామ్మోహన్ తెలియజేశారు. మంగళవారం నాడు స్థానిక సిపిఎం కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన పాల్గొన్నారు. కడప నగరంలో డ్రైనేజీ వ్యవస్థ అస్తవ్యస్తంగా ఉందని దీన్ని సక్రమంగా పూర్తి చేసేందుకు అధికార యంత్రాంగం కృషి చేయాలని ఆయన అన్నారు. శివారు ప్రాంతాల్లో ఉన్న కాలనీల్లో మురుగు నీరు నిల్వ లేకుండా చూడాల్సిన బాధ్యత ప్రభుత్వంపై ఉందని ఆయన అన్నారు. నగరంలో ఉన్న కల్వర్టులు, రోడ్లన్నీ బాగా దెబ్బతిని ఉన్నాయని, వీటిని అభివృద్ధి చేసేందుకు ఒక ప్రణాళికబద్ధంగా ప్రయత్నం చేయాలని డిమాండ్ చేశారు. ప్రస్తుతం నగరపాలక సంస్థకు పాలకవర్గం లేనందున జిల్లా కలెక్టర్ జోక్యం చేసుకుని నగర సమగ్ర అభివృద్ధిపై రాజకీయ పార్టీలు, ప్రజా సంఘాలు, మేధావులతో చర్చలు జరిపేందుకు ఒక రౌండ్ టేబుల్ సమావేశాన్ని నిర్వహించాలని ఆయన డిమాండ్ చేశారు. నగరపాలక సంస్థ ఏర్పడినప్పటి నుంచి ఇప్పటివరకు అభివృద్ధి పెద్దగా జరగలేదని ఆయన అన్నారు. మూడు సంవత్సరాల క్రితం ఏర్పాటు చేసిన దుర్గమ్మ కాలనీ బాగా అభివృద్ధి చెందిందని, ముప్పై, నలభై సంవత్సరాలుగా ఉన్న పేదల కాలనీల్లో ఇప్పటివరకు ఏమాత్రం అభివృద్ధి చెందకపోవడం సరైంది కాదన్నారు. బుగ్గవంక ఆధునీకరణ, భూగర్భ డ్రైనేజీ, వెనుకబడిన ప్రాంతాల అభివృద్ధి, చిన్నపాటి వర్షానికి కూడా నీట మునుగుతున్న కాలనీలు అభివృద్ధి నేటికీ జరగడం లేదన్నారు. నగర ప్రజల ఆహ్లాదం కోసం పార్కులను వివిధ ప్రాంతాల్లో ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. నగరం లో ఒక ప్రముఖ గ్రంథాలయాన్ని ఏర్పాటు చేయాలని ఆయన విజ్ఞప్తి చేశారు. కార్పొరేషన్లో అమలు చేస్తున్న అభివృద్ధి సమగ్రంగా జరగేందుకు మేధావుల అభిప్రాయం కూడా పరిగణలోకి తీసుకోవాల్సిన అవసరం ఉందని ఆయన అన్నారు. నిధులను అస్తవ్యస్తంగా ఖర్చు చేయకుండా ఒక సమగ్ర విధానం ప్రకారం ఖర్చు పెట్టేందుకు అధికార యంత్రాంగం కృషి చేయాలని వారు డిమాండ్ చేశారు. విలేకరుల సమావేశంలో సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు దస్తగిరి రెడ్డి, పాపిరెడ్డి, నాయకులు చంద్రారెడ్డి, ఫారూఖ్ హుస్సేన్ మహబూబ్ తార తదితరులు పాల్గొన్నారు.

## వేగవంతంగా డిజిటలైజేషన్ చెల్లింపులు

**విశాఖపట్నం, పశ్చిమం, వార్తావళి, అక్టోబర్ 6:** దేశంలో డిజిటలైజ్ చెల్లింపులు వేగవంతం అవుతున్నాయని ఫిన్ టెక్ అధినేత రంజిత్ పేర్కొన్నారు. మరింతగా ఇవి పెరిగేందుకు వృద్ధి చెందిన సంస్థలు సమిష్టిగా తో డ్పడటం అవసరమని, ఈ మేరకు దిగ్గజ ఈ కామర్స్ ఫ్లిప్‌కార్ట్ పేటఎమ్‌తో భాగస్వామ్యం చేసుకుందన్నారు. బిగ్ బిలియన్ డేస్ సమ యంలో ఫ్లిప్‌కార్ట్ పై ప్రజలు తమ పేటీఎం వాలెట్, యూపీఐ ద్వా రా చెల్లింపులు చేయవచ్చన్నారు. పేటీఎం పై తక్షణ క్యాష్బ్యాక్ స దుపాయం కూడా ఉందన్నారు. సంస్థ ప్రతినిధి మాధుర్ మాటా ్లడుతూ ఫ్లిప్‌కార్ట్, పేటీఎం లాంటి రెండు సాంకేతిక సంస్థలు భాగ స్వామ్యం ఎంతో మేలు జరుగుతుందన్నారు. రానున్న పండుగ బిగ్ బిలియన్ డేస్‌కు ఇవి లాభిస్తాయన్నారు.

## జలకళ పథకం ద్వారా బోరు మంజూరుకు వినతి

**గొలుగొండ, వార్తావళి, అక్టోబర్ 6:** గొలుగొండ మండలం పప్పుశెట్టిపాలెం సచివాలయ పరిధిలో స్పందన కార్యక్రమంలో రైతులు జలకళ పథకం ద్వారా బోరు మంజూరు చేయాలని గ్రామ రెవెన్యూ అధికారి పడాల్‌ను కలిసి సచివాలయంలో దరఖాస్తు చేసుకున్నారు. ఈ సందర్భంగా రెవెన్యూ కార్యదర్శి పడాల్ మాట్లాడుతూ అర్హత కలిగిన రైతులందరూ జలకళ పథకానికి దరఖాస్తు చేసుకోవాలన్నారు.

## నాతవరం పిహెచ్‌సిలో కరోనా కిట్లు

**నాతవరం, వార్తావళి, అక్టోబర్ 6:** కరోనా వైద్య పరీక్షలు నిర్వహించేందుకు కరోనా కిట్లు అందుబాటులో ఉన్నాయని నాతవరం ప్రాథమిక ఆరో గ్య కేంద్రం వైద్యాధికారి ఎస్.ప్రసన్న తెలిపారు. సోమవారం ఆమె స్థానిక విలేకరులతో మాట్లాడుతూ కరోనా వైరస్ అనుమానిత లక్షణా లు ఉన్న వారు ఆధార్ కార్డుతో తమ పిహెచ్‌సికి రావాలని కోరారు. తమ సిబ్బందితో ప్రజలకు తెలియజేస్తున్నామని ఆమె తెలిపారు.

## 20 కేజీల గంజాయి పట్టివేత

**రోలుగుంట, వార్తావళి, అక్టోబర్ 6:** చింతపల్లి మండలం భీమసింగి గ్రా మం నుండి బ్యాగుల్లో తరలిస్తున్న 20 కేజీల గంజాయిని రోలుగుం ట పోలీసులు స్వాదీనం చేసుకున్నారు. రోలుగుంట ఎస్సై ఉమామ హేశ్వరరావు అందించిన వివరాల మేరకు ముందస్తు సమాచారం మేరకు తన సిబ్బందితో రోలుగుంట మండలం పెద్దపేట జంక్షన్ వద్ద నిఘా పెట్టగా ద్విచక్ర వాహనంపై తుర్రె వెంకటరమణ, పోటి కురి త్రిమూర్తులను గంజాయితో వస్తున్నారన్నారు. వారిని అరెస్టు చేసి వారి వద్ద నుండి 20 కేజీల గంజాయిని స్వాదీనం చేసుకున్నా మన్నారు. వారి వద్ద ఒక ద్విచక్ర వాహనం, సెల్‌ఫోన్ స్వాదీనం చేసుకోవడం జరిగిందన్నారు. ఈ దాడుల్లో సిబ్బంది పాల్గొన్నారు.

## కేడిపేటలో పారిశుద్ధ్య లోపం

**కేడిపేట, వార్తావళి, అక్టోబర్ 6:** కేడిపేటలో పారిశుద్ధ్య లోపంతో ప్రజ లు ఇబ్బందులకు గురవుతున్నారు. పంచాయతీ సెక్రెటరీ ఎటువంటి తెలియచేసిన పట్టించుకోవడం లేదని వాపోతున్నారు. ఏ వీధి చూసినా పారిశుద్యం అధ్వాన్నంగా తయారవుతుంది. పారిశుద్యంతో పాటు పందులు కూడా స్వైర్యవివాహం చేస్తున్నాయి. దీనికి తోడు చెత్తాచెదారంలో పందులు విచ్చలవిడిగా తిరుగుతూ అధ్వా న్నంగా తయారవుతున్నాయి. అలాగే వీధిలైట్లు లేక గ్రామస్థులు ఇ బ్బందులు పడుతున్నారు. ఇప్పటికైనా సమస్యలను పరిష్కరించా లని కోరుతున్నారు.

## విద్యుదాఘాతానికి గురై వ్యక్తి మృతి

**శృంగవరపుకోట, వార్తావళి, అక్టోబర్ 6:** పంకా బాగు చేస్తుండగా విద్యుదాఘాతానికి గురై ఓ వ్యక్తి మృతిచెందిన ఘటన ఎస్‌కోట మండలం కృష్ణాపురంలో చోటు చేసుకుంది. ఎస్సై నీలకంఠం తెలిపిన వివరాల ప్రకారం.... జలశుద్ధి కర్మాగారంలో ఎలక్ట్రికల్ సహాయకుడిగా పనిచేస్తున్న కర్రి శ్రీనివాసరావు(37) సోమవారం విధులు ముగించుకుని ఇంటికి చేరారు. ఈ క్రమంలో పంకా బాగు చేస్తుండగా విద్యుదాఘాతానికి గురయ్యారు. ఎస్.కోట సీహెచ్‌సీకి ఆయన్ని తరలించగా అప్పటికే మృతి చెందినట్లు వైద్యులు నిర్ధారించారు. కేసు నమోదు చేసి, దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై తెలిపారు.

## కొండచరియలు విరిగిపడి మృతి చెందిన బాలిక కుటుంబానికి ఆర్థిక సాయం



**విశాఖపట్నం, ఉత్తరం, వార్తావళి, అక్టోబర్ 6:** గత కొది రోజులుగా పడుతున్న వర్షానికి విశాఖ ఉత్తర నియోజకవర్గం 50వార్డు సాయిరామ్ నగలో కొండ చరియలు విరిగి మీద పడడంతో 3సంవత్సరాలు బాలిక (గంగోత్రి) మృతి చెందింది ఈ విషయం తేలిసిన విశాఖ ఉత్తర నియోజకవర్గ సమన్వయకర్త శ్రీ కె.కె రాజు గారు సంఘటన స్థలానికి వెళ్లి బాధిత కుటుంబానికి 20వేలు రూపాయలు చెక్కును అందజేశారు. ఈ కార్యక్రమంలో 50వార్డు అభ్యర్థి వి.ప్రసాద్, అనిల్ కుమార్ రాజు, అల్లు శంకరావు, నీలి రవి, స్థానిక నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## వర్చువల్ లోక్‌అదాలత్‌ను వినియోగించుకొండి



**టెక్కలి, వార్తావళి, అక్టోబర్ 6:** రాష్ట్ర న్యాయ సేవాదికార సంస్థ ఆదేశాల మేరకు స్థానిక సబ్ కోర్టు వద్ద ఈనెల 17 న నిర్వహించనున్న వర్చువల్ లోక్ అదాలత్ ను వినియోగించుకోవాలని సీనియర్ సివిల్ జడ్జి టి.హరిత మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఉదయం గం.10:30 ల నుండి సాయంత్రం గం. 5 ల వరకు లోక్ అదాలత్ ను వీడియో కాన్ఫరెన్స్ ద్వారా నిర్వహించబడునని తెలిపారు. రాజీ పడ దగ్గ సివిల్, క్రిమినల్ కేసులను రాజీ మార్గం ద్వారా పరిష్కరించుకోవాలని సూచించారు. ఈ సదవకాశాన్ని న్యాయవాదులు, కక్షిదారులు, పోలీసులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. కేసుల పరిష్కారానికి సహకరించాలని, పెండింగ్ లో ఉన్న కేసులు రాజీ మార్గాన పరిష్కారానికి సహకరించాలని సీనియర్ సివిల్ జడ్జి టి.హరిత కోరారు. మంగళవారం స్థానిక సబ్ కోర్టు లో న్యాయవాదులు, పోలీసు అధికారులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఈ నెల 17న నిర్వహించనున్న వర్చువల్ లోక్ అదాలత్ ద్వారా పెండింగ్ లో ఉన్న కేసులు, ప్రీ లిటిగేషన్ కేసులు గుర్తించి రాజీ మార్గంలో పరిష్కారానికి సహకరించాలని అన్నారు. ఈ అవకాశాన్ని కక్షిదారులు సద్వినియోగం చేసుకునేలా చూడాలని అన్నారు. ఈ సమావేశంలో బార్ అసోసియేషన్ అధ్యక్షులు దివ్వల వివేకానంద, న్యాయవాదులు ఖజానా వెంకటరావు, సాయిరాజ్, పొట్నూరు ఆనంద్, యం. దేవేందర్ రావు, ఎల్.బాలకృష్ణ, తదితరులు పాల్గొన్నారు.

## కరోనా ప్రభావంతో బాలల హక్కులకు విఘాతం

### రాష్ట్ర సీఆర్పీఎఫ్ జూమ్ సదస్సులో ప్రధాన వక్తలు

**విశాఖపట్నం, తూర్పు, వార్తావళి, అక్టోబర్ 6:** కరోనా ప్రభావంతో రాష్ట్రంలోని అందరు బాలలు హక్కులను కోల్పోతున్నారని శాసన మండలి సభ్యులు వి.బాలసుబ్రహ్మణ్యం, ఎం.వి.ఫౌండేషన్ జాతీయ కన్వీ నర్ ఆర్.వెంక టరెడ్డిలు అన్నారు. జాతీయ విద్యావిధానం 2020, రాష్ట్రంలో విద్యా వ్యవస్థ తీరు, తెన్నులపై ఆంధ్ర ప్రదేశ్ చైల్డ్ రైట్స్ ప్రొటెక్షన్ ఫోరం రాష్ట్ర అధ్యక్షుడు డాక్టర్ గొందు సీతా రాం ఆధ్వర్యంలో 13 జిల్లాల ఫోరం ప్రతినిధులు, సహచర ఎన్ జి ఓ మిత్రు లు, అధికారులతో వెబినార్ జూమ్ సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి సంధాన కర్తగా ఆర్,వెంకటరెడ్డి వ్యవహరించారు, ము ఖ్య అతిథిగా పాల్గొన్న శాసన మండలి సభ్యుడు వి.బాలసు బ్రమ ణ్యం మాట్లాడుతూ కరోనా ప్రభావంతో అన్ని వర్గాలు. రంగాల కన్నా బాలల విద్యా వ్యవస్థ, హక్కుల వ్యవస్థ, అర్ధాకలితో ఎంతొ మంది బాలలు ఆర్తనాదాలు మిన్నంటాయన్నారు, చిన్న పిల్లల సమస్యలను చిన్నగా చూడకూడదని, పెద్దలు తో సమానంగా పర్యవేక్షించిన నాడే బాలలకు న్యాయం జరుగుతుందని అన్నారు, జాతీయ విద్యా విధా నంపై పెద్ద స్థాయిలో చర్చలు, సమావేశాలు, అవగాహన కార్యక్రమా లతో ప్రభుత్వాలు ప్రజల్లోకి వెళ్లాలని అపుడే ఈ విధానంపై లోటు పాట్లు అర్థం చేసుకునే అవకాశం ఉంటుందని అన్నారు. వి ఫౌండేషన్ జాతీయ కన్వీనర్ ఆర్.వెంకటరెడ్డి మాట్లాడుతూ ప్రస్తుతం కరోనా వల్ల విద్య పిల్లల చేతుల్లో నిలవగలగాలంటే ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డి ప్రభుత్వం, ప్రజలకు మెరుగైన సేవలందిస్తున్న, గ్రామ,వార్డ్ , సచివాలయ వ్యవస్థ, వాలెంటరీ సిబ్బందితో నేరుగా నోట్సు పుస్తకాలు, పాఠ్యపుస్తకాలు, ఇతర విద్యా సంభందిత మెటీరి యల్స్ ని విద్యా ర్థులకు నూటికి నూరుపాళ్లు అందించి వారిని జాగృత పరచాలని అన్నారు, నూ తన జాతీయ విద్యా విధానం 20 20 మీద ఉభయ చట్ట సభల్లో చర్చలు ఎంత లోతుగా జరిగితే అంత చక్కని ఫలితాలు విద్యార్థులకు అందే అవకాశముందని గుర్తు చేశారు. ఈ విధానం అమ లు చేసే ముందు ప్రణాళికలు కూడా అంతే అత్యవసరం అని అన్నారు. చైల్డ్ రైట్స్ ప్రొటెక్షన్ ఫోరం రాష్ట్ర అధ్యక్షుడు డాక్టర్ గొందు సీతారాం మాట్లాడుతూ ఈ వెబినార్ సదస్సు ద్వారా 13 జిల్లాల ఫోరం సభ్యులు వెలిబుచ్చిన, బాల్య వివాహాలు, బాల కార్మిక వ్యవస్థ, ది వ్యాంగ బాలల సమస్యలు తో పాటు, ఇతర సమస్యలను ఆయా జిల్లాల ఫోరంల నాయకుల ఆధ్వర్యంలో ఉన్నతాధికారులతో పాటు, రాష్ట్ర ముఖ్యమంత్రి, విద్యాశాఖ, సాంఘిక సంక్షేమ శాఖ, ఆరోగ్య, స్త్రీ, శిశు సంక్షేమ శాఖల తో పాటు మిగతా శాఖల మంత్రులు దృష్టికి తీసుకెళ్ళి పరిష్కారానికి కృషి చేస్తామని అన్నారు. ఫోరం, జాతీయ కార్యదర్శి, డి.ప్రకాష్, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బి.శ కుంతల మాట్లాడుతూ తమ ఫోరం సభ్యులతో పాటు ఈ వెబైనార్ సదస్సులో పాల్గొన్న ఇతర బా లల హక్కులు, సంక్షేమం కోసం పనిచేస్తున్న ఇతర ఎన్ జి ఓ ప్రతి నిధులు చర్చించిన ప్రతీ అం శాన్ని ప్రభుత్వం ముందు ఉంచుతా మని అన్నారు. ఈ సదస్సులో రాష్ట్రం లోని 13 జిల్లాల అధ్యక్షులు, ప్రధాన కార్యదర్శులు, ఇతర ప్రధాన ప్రతినిధులు పాల్గొన్నారు.

## పనిచేసే చోట అవార్డు పొందితే గుర్తింపు పొందినట్లే




**చీడికాడ, వార్తావళి, అక్టోబర్ 6:** ఉపాధ్యాయులు తాము పనిచేసే చోట ప్రజలు గుర్తింపు పొందితే అవార్డు పొందినట్లేనని ఎపిటిఎఫ్ రాష్ట్రకార్యదర్శ వెంకటపతిరాజు అన్నారు. చీడికాడ మండలంలో ఉపాధ్యాయునిగా పనిచేస్తూ, పదవీ విరమణ చేసిన తమరాని జగ్గారావు కు చీడికాడ మండల ఎపిటిఎఫ్ శాఖ స్థానిక ఎంఆర్సీ భవనంలో సోమవారం ఏర్పాటు చేసిన అభినందన సభ కు వెంకట పతిరాజు ముఖ్య అతిథిగా పాల్గన్నారు. యువ ఉపాధ్యాయులు జగ్గారావును అదర్శంగా తీసుకోవాలని సూచించారు. ఈ సందర్భంగా జగ్గారావు దంపతులను శాలువాలుతో సత్కరించి, జ్ఞాపికలను అందచేసారు. ఈకార్యక్రమంలో జిపిఎ నాయుడు, పి విమూర్తి, వేణుగోపాల్, పరదేశీ, శ్రీనివాసరావు పాల్గోన్నారు.

## కోవిడ్ వ్యాక్సిన్ ట్రయల్స్ షురూ

**విశాఖపట్నం, వార్తావళి, అక్టోబర్ 6:** విశాఖ కేజీహెచ్‌లో కోవిడ్-19 వ్యాక్సిన్.. కోవీషీల్డ్ ట్రయల్స్ సోమవారం ప్రారంభమయ్యాయి. ఆక్స్‌ఫర్డ్ యూనివర్సిటీ ఈ వ్యాక్సిన్‌ను తయారుచేసిన సంగతి తెలిసిందే. సీరమ్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ ఇండియా ప్రైవేట్ లిమిటెడ్, ఇండియన్ కౌన్సిల్ ఆఫ్ మెడికల్ రీసెర్చ్ (ఐసీఎంఆర్) సంయుక్తంగా కేజీహెచ్‌లో వ్యాక్సిన్ ట్రయల్స్‌కు శ్రీకారం చుట్టాయి. తొలి రోజు ఆంధ్రా మెడికల్ కాలేజ్ ప్రిన్సిపాల్ డాక్టర్ పి.వి.సుధాకర్ పర్యవేక్షణలో కేజీహెచ్‌లో ముగ్గురు (ఇద్దరు పురుషులు, ఒక మహిళ) ఆరోగ్యవంతులకు వ్యాక్సిన్ ఇచ్చారు. వారి ఆరోగ్య పరిస్థితిని వైద్యులు ఎప్పటికప్పుడు గమనిస్తున్నారు. వ్యాక్సిన్ ఇచ్చిన 57, 90, 180వ రోజుల్లో వారి నుంచి రక్త నమూనాలు సేకరించి.. వారి పరిస్థితి ఎలా ఉందో పరిశీలిస్తారు.

## గంటలో 44 రేషన్ కార్డులు మంజూరు

**తిరుపతి, వార్తావళి, అక్టోబర్ 6:** ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ప్రవేశపెట్టిన సచివాలయ వ్యవస్థ ప్రజలకు వేగవంతమైన, మెరుగైన సేవలు అందిస్తూ రికార్డు సృష్టిస్తోంది. రేషన్ కార్డుల నెలల కోసం తరబడి అందరి చుట్టూ తిరిగే పరిస్థితిని మార్చేసింది. దరఖాస్తుదారులకు అర్హత ఉంటే నిమిషాల్లోనే కార్డు మంజూరవుతోంది. చిత్తూరు జిల్లా తిరుపతి రూరల్ మండల తహసీల్దార్ కిరణ్‌కుమార్ ఆధ్వర్యంలో అధికారులు, సిబ్బంది సోమవారం గంట వ్యవధిలో 44 రేషన్ కార్డులు మంజూరు చేసి చరిత్ర సృష్టించారు. మండలంలో ఉదయం 11 గంటల నుంచి మధ్యాహ్నం 12 గంటలలోపు మొత్తం 51 మంది రేషన్ కార్డుల కోసం దరఖాస్తు చేసుకున్నారు. వలంటీర్లు, సచివాలయ సిబ్బంది, వీఆర్వో, ఆర్ఐ, డీటీ, తహసీల్దార్ స్థాయిల్లో మొత్తం ఆరు దశల్లో వీటిని పరిశీలించి 44 దరఖాస్తులు అర్హమైనవిగా గుర్తించారు. దీంతో కార్డులు మంజూరు చేశారు. దుర్గసముద్రం పంచాయతీలో దరఖాస్తు చేసుకున్న సంధ్యకు 20 నిమిషాల్లో, తుమ్మలగుంటలో అపర్ణకు 21 నిమిషాల్లో.. ఇలా 20 నిమిషాల నుంచి గంటలోపు మొత్తం 44 రేషన్ కార్డులు మంజూరు చేసినట్లు రూరల్ తహసీల్దార్ కిరణ్‌కుమార్ తెలిపారు.

Printed, Published and Owned by B.V.Subrahmanyam, RK Printers, 49-23-27-1 Lalitha Nagar, Flot No: 101, Sai Tirumala Enclave, Visakhapatnam - 530016 Andhra Pradesh.
Editor B.V.Subrahmanyam, RK Printers, 49-23-27-1 Lalitha Nagar, Flot No: 101, Sai Tirumala Enclave, Visakhapatnam - 530016 Andhra Pradesh. Email : bulusu009@gmail.com, Cell : 8500159006